ఆంధ్రజ్యోతి
అమరావతి విజయవాడ
★★★★★ 20 బుధవారం 16 ఆగస్టు 2017



ప్రసంగిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి యనమల రామకృష్ణుడు



ఉజ్వల భవిత



మచిలీపట్నంలో పతాకావిష్కరణ చేస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి యనమల రామకృష్ణుడు



పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో పతాకావిష్కరణ చేస్తున్న సీపీ గౌతమ్ సవాంగ్

- జిల్లాలో వ్యవసాయానికి మరింత ప్రాధాన్యం
- పోర్టుతో పారిశ్రామికాభివృద్ధి
- ఉపాధి అవకాశాలు పెంపు
- సమష్టి కృషితో ప్రగతి
- మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం
- స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి యనమల

జిల్లాకు ఉజ్వల భవిష్యత్ ఉందని ఇన్‌చార్జ్ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. మచిలీపట్నం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన జాతీయ పతాకావిష్కరణ చేసి, సందేశమిచ్చారు.

17లో



సిద్ధార్థ విద్యార్థిని నృత్య విన్యాసం



కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ శ్రీధర్, కమిషనర్ నివాస్

అంకిత భావంతో కృషి

- రైల్వే మినీ స్టేడియంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- అలరించిన రైల్వే విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

జెండా వందనం చేస్తున్న డీఆర్‌ఎం ధనుంజయ్



19

సమష్టి కృషితో అభివృద్ధి

- కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకల్లో మేయర్, నగర కమిషనర్

14

బోరుబావిలో చిన్నారి



బోరు బావి వద్ద బాలుడి తల్లిదండ్రులు

- వినుకొండ మండలం ఉమ్మడివరంలో ఘటన
- 13 అడుగుల లోతులో ఉన్నట్లు గుర్తింపు
- వెలికితీతకు అధికారుల విశ్వప్రయత్నాలు
- రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు
- ఘటనా స్థలానికి మంత్రి ప్రత్తిపాటి, కలెక్టర్, ఎస్పీ
- ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్న సీఎం చంద్రబాబు

3


సిరుల పంట

- రైతు అభ్యున్నతే సీఎం చంద్రబాబు ధ్యేయం
- సేంద్రియ, నర్సరీ ఎక్స్‌పో ప్రారంభంలో మంత్రి యనమల



సేంద్రియ నర్సరీ ఎక్స్‌పోను తిలకిస్తున్నసందర్శకులు ప్రారంభిస్తున్న మంత్రి యనమల తదితరులు

6లో



తిరుపతిలో త్రివర్ణ శోభ







స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతుతో ఎస్వీయూనివర్సిటీ స్టేడియం కొత్త శోభను సంతరించుకుంది. సంప్రదాయ నృత్యాలు, వాహన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.









సహాయక చర్యలు

బోరుబావిలో చిన్నారి

వినుకొండ రూరల్: వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామంలో మంగళవారం సాయంత్రం పొలంలో ఆడుకుంటూ బోరు బావిలో చిన్నారి పడిపోయిన ఘటన దిగ్భ్రాంతికి గురి చేసింది. బోరుబావి ఘటన సమాచారం తెలియగానే సాయంత్రం వరకు స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఉత్సాహంగా గడిపిన జిల్లా అధికార యంత్రాంగం, ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సేకరించిన వివరాల ప్రకారం.. ఉమ్మడివరానికి చెందిన అనుములమూడి అనూష తన రెండేళ్ల కుమారుడు చంద్రశేఖర్‌ను తీసుకుని ఊరికి సమీపంలో ఉన్న తమ కొష్టం వద్దకు పశువులకు గడ్డి తెచ్చేందుకు వెళ్లింది. ఈ క్రమంలో పశువులకు మేత కోసేందుకు పక్కనే ఉన్న పొలంలోకి వెళ్లగా బాలుడు కొష్టం సమీపంలో ఆడుకుంటూ పక్కనే ఉన్న బోరుబావిలో పడి ఒక్కసారిగా కేకలు వేశాడు. ఇది గమనించిన తల్లి అనూష దిగ్భ్రాంతికి లోనయింది. వెంటనే భర్త మల్లికార్జునరావుకు, గ్రామస్థులకు తెలుపగా వారు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం చేరవేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీస్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని యుద్ధప్రాతిపదికన బోరుబావిని పరిశీలించగా 13 అడుగుల లోతులో బాలుడు ఉన్నట్లు గమనించారు. దీంతో పొక్లయిన్ల సాయంతో బోరుబావికి సమాంతరంగా 20 అడుగుల మేర గుంతను తవ్వి బాలుడిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ కోన శశిధర్, రూరల్ ఎస్పీ ఎస్.వెంకటఅప్పలనాయుడు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, ఇతర శాఖల ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. సమాచారం తెలిసిన పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు పర్యవేక్షించారు. ఎంపీ రాయపాటి సాంబశివరావు ఫోన్‌లో అధికారులతో మాట్లాడి బాలుడిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు పూర్తిస్థాయిలో సహాయకచర్యలు చేపట్టాలని జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు అక్కడే మకాం వేసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు, డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాలుడిని సురక్షితంగా బయటకు తీసుకురావాలంటూ అధికారులను కోరారు. బాలుడు బోరు బావిలో నుంచి సురక్షితంగా బయటకు రావాలని నియోజకవర్గ ప్రజలు ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.

ఘటనాస్థలంలో మకాం వేసిన ఎమ్మెల్యే జీవీ

వినుకొండ: వినుకొండ ఎమ్మెల్యే జి.వి ఆంజనేయులు బుధవారం ఉదయం 8.30 గంటలకు గుంటూరులో తన కుమారుడి వివాహం జరగనున్న విషయం విదితమే. అయితే ఊహించని రీతిలో ఉమ్మడివరంలో బోరుబావిలో చిన్నారి పడిపోయిన విషయం తెలుసుకొని హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడే మకాం వేసి జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం చేరవేసి వారిని ఘటనా స్థలానికి తీసుకువచ్చి వారి సహకారంతో బాలుడిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవైపు కుమారుడి వివాహాన్ని లెక్కచేయకుండా సొంత నియోజకవర్గంలో ఆపద ఉందని సంఘటనా స్థలంలోనే మకాం వేసి జిల్లా అధికార యంత్రాంగంతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించుకుంటూ బోరుబావిలో పడిన బాలుడిని సురక్షితంగా కాపాడే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.



తల్లికి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతున్న ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు

రెండేళ్ల బాలుడు చంద్రశేఖర్ ఆడుకుంటూ పొలం వద్ద తీసిన బోరుబావిలో సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో పడిపోయాడు. బాలుడి కేకలు విని తల్లి అనూష నిర్ఘాంతపోయింది. అంతలోనే తేరుకుని సమీపంలో ఉన్న భర్త, గ్రామస్థులకు విషయాన్ని తెలియజేసింది. వారు వెంటనే పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో యంత్రాంగం అప్రమత్తమైంది. సీఎం ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటూ సహాయక చర్యలపై ఆరా తీస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. చిన్నారిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు సర్వశక్తులా ప్రయత్నాలు చేస్తున్నారు. మధ్యలో వర్షం మొదలైనా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

త్వరితగతిన స్పందించిన జిల్లా యంత్రాంగం

ఉమ్మడివరంలో బోరుబావిలో బాలుడు పడిపోయిన విషయం తెలుసుకున్న జిల్లా యంత్రాంగం త్వరితగతిన సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను చేపట్టింది. జిల్లా కలెక్టర్ కోన శశిధర్, రూరల్ జిల్లా ఎస్పీ వెంకటఅప్పలనాయుడు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సంఘటనా స్థలంలో సహాయక చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ బాలుడిని బయటకు తీసేందుకు తీవ్ర కృషి చేస్తున్నారు.

పురుగుల మందు తాగి ఆటోడ్రైవర్ ఆత్మహత్య

తాడిగడప (పెనమలూరు): ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆటోడ్రైవర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన తాడిగడపలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం రామానగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ అబ్దుల్ వహీం (60) కుమారులకు వివాహం కాగా ఎవరి కుటుంబ సభ్యులతో వారు దూరంగా జీవిస్తున్నారు. వహీంకి ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోవడంతో మనస్తాపం చెంది ఇంట్లో పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని ఆసుపత్రికి తరలించే ప్రయత్నంలో అప్పటికే మృతి చెందాడు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసు పత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దళిత సంఘాలు, సీపీఎం నేతలు

దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

గుడివాడ టౌన్: దళితులపై దాడిచేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.రఘు డిమాండ్ చేశారు. దొండపాడు దళితులపై జరిగిన దాడులను ఖండిస్తూ సంఘీభావ పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేపల చెరువుల పేరుతో రొయ్యలు సాగుచేయడం వలన కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. దొండపాడు దళితులు ఆక్వా సాగు వల్ల ఉపాధి కోల్పోతున్నామని గగ్గోలు పెట్టినప్పటికీ అధికారులు పట్టించుకోలేదన్నారు. తవ్వుతున్న చెరువులను అడ్డుకున్న దళితులపై దాడులు చేసి 25 మందిని గాయపరిచారన్నారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటి కేసులు పెట్టి దోషులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నరసింహారావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.రాయప్ప, ఆర్.సి.పి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగల తయారీ కార్మికుడు అనుమానాస్పద మృతి

గవర్నర్‌పేట (వన్‌టౌన్): బంగారు నగల తయారీ కార్మికుడు మంగళవారం అనుమానాస్పదంగా మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం పశ్చిమ బెంగాల్‌కు చెందిన తరుణ్ మండల్ దున్నా వారి వీధిలోని మహేంద్ర కాంప్లెక్స్‌లో బంగారు నగల తయారీ వర్క్ షాపు నిర్వహిస్తున్నాడు. ఇతని వద్ద సమీప బంధువు సందీప్ మండల్ (36) నాలుగేళ్ల నుంచి పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం ఆరోగ్యం బాగోలేదని తరుణ్ మండల్‌కు సమాచారం అందించాలని సూచించాడు. ఈ విషయం తెలుసుకున్న తరుణ్ మండల్ వర్క్‌షాపు వద్దకు రాగా అప్పటికే సందీప్ మండల్ మృతి చెందాడు. గవర్నర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

తాడేపల్లి టౌన్: తాడేపల్లి పట్టణంలో రైల్వే గేటు వద్ద మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని వయస్సు సుమారు 40 సంవత్సరాలు ఉంటాయి. మృతుడు చొక్కా, లుంగీ ధరించి ఉన్నాడు. వివరాలు తెలియరాలేదు. 7.30 గంటల సమయంలో జరిగిన ఈ ఘటనపై గేట్‌మెన్ జీఆర్‌పీ పోలీసులకు సమాచారం అందించారు.

బోదెలోకి దూసుకుపోయిన ఆటో



కైకలూరు: అతివేగంగా వెళుతున్న ఆటో అదుపుతప్పి బోదెలోకి దూసుకుపోయింది. కైకలూరు ఆటపాక వైపు వెళుతున్న ఆటో హోలీక్రాస్ స్కూల్ వద్ద కారును అధిగమించేందుకు ప్రయత్నించగా ఈ సంఘటన జరిగింది. ఆటోలో డ్రైవర్‌తో పాటు, ఆరుగురు ప్రయాణికులు ఉన్నారు. ఎవరికీ గాయాలు కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఆటో డ్రైవర్‌పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేసి కైకలూరు టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మహిళపై దాడి

గుడివాడ టౌన్: అప్పు తీర్చలేదని మహిళను దూషించి దాడి చేసిన సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్సై సోమేశ్వరరావు మంగళవారం కేసు నమోదు చేశారు. ఆర్‌సీఎం స్కూల్ వెనుక నివశిస్తున్న పామర్తి సువర్చల అదే ప్రాంత వాసి ఊరబాబు దగ్గర రూ.70 వేలు అప్పు తీసుకుంది. రూ.60 వేలు చెల్లించగా రూ.10 వేలు ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో అప్పు తీర్చమని ఊరబాబు తన జుట్టు పట్టుకొని దాడిచేసి గాయపరచడమే కాక దుర్భాషలాడాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

ఉద్యోగ అవకాశాలు

ప్రముఖ దినపత్రిక ఆంధ్రజ్యోతిలో
ఉద్యోగ అవకాశాలు పత్రికా రంగంలో అనుభవం
ఉన్న యువకులకు ప్రాధాన్యత కలదు.
సమర్థులైన కొత్తవారికి అవకాశం కలదు.

వయస్సు : 18 నుండి 30 సం.ల లోపు
విద్యార్హత : 10th, INTER ఆ పైన
జీతభత్యములు : రూ. 13,000/-

ఇంటర్వ్యూ తేది : 17-08-2017
సమయం : ఉ.10 నుండి మ.1 వరకు

ఆంధ్రజ్యోతి కార్యాలయాలు :
1st ఫ్లోర్, సితార టవర్స్, బెంజ్ సర్కిల్, విజయవాడ-520010.
సెల్ : 9985411627, 9703618725
ఉయ్యూరు : C/o గౌతు లచ్చన్న సేవా సమితి కార్యాలయం,
అప్సర హోటల్ బిల్డింగ్ మొదటి అంతస్తు, సెల్ : 9985413213

ఆంధ్రజ్యోతి

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లలో ఏ నెంబరుకైనా ఫోన్ చేసి చెపితే చాలు. మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.
అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు.

అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
ఏజీఎం : 9885821929, సీవో : 99854 11627,
బీఎం : 99854 11234

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

రెడ్డిగూడెం: 2016-17 విద్యాసంవత్సరం పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంగళవారం ఎంపీపీ తోటకూర నారాయణరావు ప్రతిభ అవార్డులు కింద ట్యాబ్‌లను అందజేశారు. గీతాంజలి హైస్కూల్‌కు చెందిన బెజవాడ లోకేష్, ఆశా, లిఖిత, గాయత్రీ, నల్లమోతు స్పందన, రంగాపురం గురుకుల పాఠశాలకు చెందిన మాలావతు సంధ్యారాణిలకు ట్యాబ్‌లను పంపిణీ చేసినట్లు విద్యాశాఖాధికారి రఘురామ్ తెలిపారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర: లై
నారాయణ : నేనే రాజు నేనే మంత్రి

హెచ్.ముత్యాలంపాడుకు గోదావరి జలాలు

- మోటార్లు అందజేసిన మంత్రి ఉమా
- బుడమేరు నుంచి గోదావరి జలాల మళ్లింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

జి.కొండూరు: హెచ్.ముత్యాలంపాడు గ్రామానికి సైతం గోదావరి జలాలు రప్పించుకోగలిగారు స్థానిక టీడీపీ నేతలు. ప్రతి ఏటా తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా బుడమేరుకు వరద రావడం లేదు. ఫలితంగా ఊరచెరువుకు బుడమేరు నుంచి ఉన్న సప్లై చానల్ ద్వారా సాగునీరు చేరడం లేదు. దీంతో చెరువు కింద ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ప్రతి ఏటా నానా కష్టాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలు పోలవరం కుడి కాలువ నుంచి బుడమేరులోని చెక్ డ్యాం వరకు వస్తున్న గోదావరి జలాలను చెక్ డ్యాం వద్ద గాలి ట్యూబులు వేసి ఇవతలి వైపునకు మళ్లించారు. అక్కడి నుంచి సుమారు కిలోమీటరు మేర నీటిని గ్రావిటీపై బుడమేరు ద్వారా హెచ్.ముత్యాలంపాడు వంతెన వద్దకు మళ్లించారు. అక్కడ నుంచి మోటార్ల సాయంతో కేజీవై రోడ్డు పక్కన కాలువ తవ్వి ఊర చెరువుకు సాగునీరును మళ్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఈ విషయాన్ని మంత్రి దేవినేని ఉమా దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి మూడు మోటార్లను అందించారు. దీంతో నాలుగు రోజులుగా మోటార్లను బుడమేరు కాలువ కట్టపై ఉంచి వంతెన వద్దకు వస్తున్న గోదావరి జలాలను చెరువుకు, అక్కడి నుంచి కాలువలకు మళ్లించారు. దీంతో చెరువు కింద వరి నాట్లు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. అంతకు ముందు వేసిన వరి నాట్లకు సాగునీరు అందుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గోదావరి జలాలు రావడంతో ధైర్యంగా నాట్లు వేసుకున్నామని రైతులు చెబుతున్నారు.


బుడమేరు కట్టపై అమర్చిన మోటార్లు


చెరువు కింద వరి నాట్లు

మంత్రి ఉమా వల్లే సాధ్యమైంది



రైతుల సాగునీటి సమస్యలు తెలిసిన మంత్రి ఉమా వల్లే నేడు గోదావరి జలాలను చెరువుకు మళ్లించుకోగలిగాం. అడగ్గానే మోటార్లు ఇచ్చి రైతుల పంటల్ని కాపాడాలని సూచించారు. సుమారు 200 ఎకరాలకు సాగు నీరు అందించే వీలు కల్గింది. ఆయనకు ఎంతో రుణపడి ఉన్నాం.
- చల్లా రాజు, టీడీపీ నేత

అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు విజయబాబు

రెడ్డిగూడెం: గ్రామాల్లోని అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చేందుకు కృషి చేస్తానని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.విజయబాబు పేర్కొన్నారు. మండలంలోని నాగులూరు బీసీ కాలనీలో సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ ఈజీఎస్, పంచాయతీ నిధులు రూ.7 లక్షల వ్యయంతో 160 మీటర సీసీ రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎం.దయాకర్, పంచాయతీ రాజ్ ఏఈ మాధవీలత, కార్యదర్శి జానకీరామయ్య, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం


విరాళం అందజేస్తున్న ఉపాధ్యాయులు

రెడ్డిగూడెం: మండలంలోని రాఘవాపురం జీజీ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎస్ఎంసీ ఛైర్మన్‌కు రూ.30 వేలు విరాళంగా అందజేశారు. రిటైర్డ్ హెచ్ఎం బీవీఆర్‌కె ప్రసాద్ రూ.10 వేలు, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు షబ్రీనాబేగం రూ.20 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంగిరేకుల సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంప్యూటర్ పుస్తకాలు అందజేత


కంప్యూటర్ పుస్తకాలు అందిస్తున్న సర్పంచ్ వెంకటేశ్వరరావు

జి.కొండూరు: మండలంలోని కవులూరులో ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పూర్వ విద్యార్థి కొండా రామకృష్ణారావు విద్యార్థులకు తన సొంత నిధులతో కంప్యూటర్ పుస్తకాలన మంగళవారం అందజేశారు. సర్పంచ్ చిన్ని వెంకటేశ్వరరావు విద్యార్థులకు పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ పాఠశాలలో కంప్యూటర్ ఉన్నందున ప్రతి విద్యార్థి కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకునేలా తాను తయారు చేసిన పుస్తకాలను ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో హెచ్.ఎం భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న క్రేన్ల ప్రదర్శన


క్రేన్లకు జెండాలు కట్టి ప్రదర్శన చేస్తున్న డ్రైవర్లు, ఓనర్లు

జి.కొండూరు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొండపల్లి ఐడీఏలో పలువురు క్రేన్ ఓనర్లు, డ్రైవర్లు క్రేన్లకు జాతీయ జెండాలు కట్టి జాతీయభావం ఉట్టిపడేలా ప్రదర్శన చేశారు. సుమారు ఆరు క్రేన్లకు పెద్ద పెద్ద జాతీయ జెండాను కట్టి వారు చేసిన ప్రదర్శన వీక్షకుల్ని ఆకట్టుకుంది. కార్యక్రమంలో తిరుపతి శివ, నాగరాజు, జీఎన్ఆర్, టీఎన్ఆర్, బీఎన్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల వితరణ

మైలవరం టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో వాసవీ మహిళా మండలి సభ్యులు స్థానిక 13వ అంగన్‌వాడీ సెంటర్‌కు 26 కుర్చీలను మంగళవారం ఉచితంగా అందజేశారు. గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు కేతేపల్లి సూరిబాబు, కె.మహేష్, ఎచ్చ ద్రాక్షాయణి, అనుమోలు రాజు, కేతేపల్లి శారద పాల్గొన్నారు.



కుర్చీలు అందజేస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధులు

విద్యార్థులకు ఆట వస్తువులు, పుస్తకాల పంపిణీ


క్రీడాకారులకు ఆట వస్తువులు, పిల్లలకు ప్లేట్లు, పుస్తకాలు అందిస్తున్న సర్పంచ్ రమేష్

జి.కొండూరు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కందులపాడులోని అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు సర్పంచ్ మందా రమేష్ క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించి క్రీడా వస్తువులు, బహుమతులను అందించారు. రెండు పాఠశాలల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు, అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు ప్లేట్లు అందించారు. కార్యక్రమంలో కొసనం బాబు, డి.వెంకటేశ్వరరావు, మందా నారాయణ, కాటయ్య, రాహేలు, దానమ్మ, అలగ్జాండర్, ప్రకాష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు
✆ 99854 85777

ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
✆ 9985423587

మీ ప్రాంత సమస్యలను మా దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా
✆ 99854 00421

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు 18న

మైలవరం: 2016-17, 2017-18లకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌ల సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 18న ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో హరిహరనాథ్ తెలిపారు. రుణాల కోసం ఆన్‌లైన్‌లో అర్జీలు పెట్టుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

అంబరాన్నంటిన సంబరాలు


ఇబ్రహీంపట్నంలో జాతీయ జెండా ప్రదర్శన

మైలవరం టౌన్: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, వాణిజ్య కార్యాలయాల్లో మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరించారు. పలు చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీపీ బాణోతు లక్ష్మి, తహసీల్దార్ కె.వి శివయ్య, సీఐ రామచంద్రరావు, కఠారి ఉమామహేశ్వరరావు, వైసీపీ మండల అధ్యక్షుడు పామర్తి శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రేగళ్ల రఘునాథరెడ్డి, ఎస్ఎస్‌కే స్కూల్ డైరెక్టర్ గొల్లపూడి మోహనరావు, గౌతమ్ డైరెక్టర్ గొల్లపూడి సురేష్, ఎంపీడీవో హరిహరనాథ్, సర్పంచి రాజా, ఏఎంసీ డైరెక్టర్ రామిరెడ్డి, నీటిసంఘం అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీవో హరిహరనాథ్, ఎంఈవో రత్నశ్యాంబాబు, జడ్పీటీసీ సభ్యుడు రాము పాల్గొన్నారు. మైక్ అండ్ లైటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 250 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు.

ఇబ్రహీంపట్నంలో.. వాడవాడలా..

ఇబ్రహీంపట్నం: వాడవాడలా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి భరతమాతకు వందనం పలికారు. కార్యక్రమాల్లో ఎమ్మార్వో ఇంతియాజ్ పాషా, సీఈ ఎం.పద్మ సుజాత, సీఈ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ చెరుకూరి వెంకటకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు చెన్నుబోయిన రాధ, వైస్ ఎంపీపీ చెరుకూరి వెంకటకృష్ణ, సర్పంచ్‌లు బర్రె శ్రీనివాసరావు, వెనిగళ్ల అమ్మాజీ, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ అధ్యక్షుడు బొర్రా కిరణ్, ఉపాధ్యక్షుడు చిట్టేలు అప్పారావు, మాజీ ఉపాధ్యక్షుడు పాండురంగదేవ్, టీడీపీ కొండపల్లి అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఐలా చైర్మెన్ రామలింగేశ్వరరావు, కార్యదర్శి ఎం.ఎస్.రామచంద్రరావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు టి.ఎం.మాలకొండయ్య, కేఐఏ అధ్యక్షుడు ఎన్.రామకృష్ణ, బి.రామసుబ్బారావు, ఈవో కె.వి.వి.సత్యనారాయణ, ఎండీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎ.అల్తాప్, రమా శంకర్, రెహమత్ అలీ, సభ్యులు భార్గవ్, అప్మెల్ మేనేజింగ్ డైరెక్టర్ అర్జున్, ప్రొడక్షన్ కోర్డినేటర్ వి.వెంకటేశ్వర్లు, పరిపాలనా అధికారి టి.గౌరీ ప్రసాద్, ఫైనాన్స్ అధికారి ఆనందకుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు పోతురాజు ఏసుదాసు, మండల అధ్యక్షుడు అక్కల నాగేంద్రప్రసాద్, ఎం.ఎ.కె. జిలాని, అద్దేపల్లి ఆంజనేయులు, యుగంధర్, నరేష్, టీడీపీ యూత్ నాయకుడు దేవినేని అవినాష్, జంపాల సీతారామయ్య, క్యాపో సొసైటీ అధ్యక్షుడు దయా సాగర్, కాచవరం సర్పంచ్ ముద్దంగుల కన్నమ్మ, లయన్స్ ప్రతినిధులు వెంకటేశ్వరరావు, ఆర్.తులసీధరన్, బీసీ జన సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారావు, వీరంకి కుమార్, కత్తురోజురామకృష్ణ, మధు పాల్గొన్నారు.

గొల్లపూడిలో... ఘనంగా...

గొల్లపూడి: గ్రామంలో పలు చోట్ల స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ, ఎంపీపీ వడ్లమూడి జగన్మోహన్ రావు, ఉపసర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ సభ్యుడు బొర్రా తిరపతిరావు, కార్యదర్శి శ్రీనివాసరావు, నందకిషోర్ లోయా, దుర్గగుడి పాలకమండలి సభ్యుడు గూడపాటి పద్మశేఖర్, వార్డు సభ్యులు ధనేకుల లక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

రాష్ట్ర భూపరిపాలన శాఖ కార్యాలయంలో సీసీఎల్ఏ సెక్రటరీ బి.రామారావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆర్థిక గణాంకశాఖ డైరెక్టర్ ఎం.నాగేశ్వరశాస్త్రి, ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సీసీఎల్ఏ అసిస్టెంట్ సెక్కటరీ పి.వి.విజయకుమార్ పాల్గొన్నారు.

జి.కొండూరులో మండలంలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో కవులూరు సర్పంచ్ చిన్ని వెంకటేశ్వరరావు, కార్యదర్శి సీహెచ్ ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు భాస్కరరావు, జి.కొండూరు సర్పంచ్ పజ్జూరు అంజన, టీడీపీ నేతలు వి.నరసింహారావు, కె.నాగేశ్వరరావు, పి.నరసింహారావులు, ఎస్సై డి.రాజేష్, ఆక్స్‌ఫర్డ్ చైర్మన్ కొల్లి నాగేశ్వరరావు, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ శివకుమార్, వెల్లటూరు సర్పంచ్ వి.సుజానమ్మ, కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు జి.ఎం.ఎన్.కృష్ణ ప్రసాద్, కట్టుబడిపాలెం సర్పంచ్ దాసరి కమల, ఎంపీటీసీ సభ్యులు వాసవి, బసవబోయిన నాగేశ్వరరావు, హెచ్.ఎం.ఉషారాణిలు, గంగినేనిపాలెం, పినపాక, దుగ్గిరాలపాడు సర్పంచ్ ఎం.వెంకటేశ్వరరావు, జి.స్వామిదాసు, ఎస్.వెంకటకృష్ణారావులు, వెలగలేరు సర్పంచ్ భూపతమ్మ, ఎంపీటీసీ సభ్యులు వెంకటలక్ష్మి, కాంగ్రెస్ నేత డి.నాగేశ్వరరావ పాల్గొన్నారు.

ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం

రెడ్డిగూడెం: ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం అని ఎంపీపీ తోటకూర నారాయణరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, వాసవీక్లబ్ అధ్యక్షుడు కంభంపాడు సత్యనారాయణ, తహసీల్దార్ శివకుమార్, ఎస్సై సతీష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు గురిజా ప్రభాకరరెడ్డి, వైస్ ఎంపీపీ గోదా వరలక్ష్మి రెడ్డిగూడెం సర్పంచ్ అంజిరెడ్డి పాల్గొన్నారు.


మైలవరంలో 250 అడుగుల జెండా..


గొల్లపూడి పంచాయతీ కార్యాలయంలో..


కవులూరులో..


రెడ్డిగూడెంలో..

వృద్ధులను గౌరవించాలి

● 300 మంది వృద్ధులకు చీరల పంపిణీ


వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ బొమ్మసాని సుబ్బారావు

గొల్లపూడి: వృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని గొల్లపూడి మాజీ సర్పంచ్ బొమ్మసాని సుబ్బారావు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం వృద్ధులకు చీరలు, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేద, మధ్య తరగతి వృద్ధులకు తన వంతు సాయంగా చీరలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సుమారు 300 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు నర్రా వాసు, వార్డు సభ్యులు నూతులపాటి వెంకటేశ్వరరావు, నేతలు చిగురుపాటి శంకర్, ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

గొల్లపూడి: ప్రతి ఒక్కరూ సుమారు పది మొక్కలు నాటి, వాటిని పెంచాలని సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ పేర్కొన్నారు. స్థానిక మౌలానగర్‌లో వనం-మనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు వనం-మనం కార్యక్రమాన్ని చేపట్టి ఇప్పటికే రాష్ట్రంలో లక్షల సంఖ్యలో మొక్కలు నాటించారన్నారు. ముందు తరాల వారికి కాలుష్య రహిత సమాజాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు ఖరిముల్లా, సాధనాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


గొల్లపూడిలో మొక్క నాటుతున్న సర్పంచ్ వెంకటేశ్వరమ్మ

కాచవరానికి కృష్ణా జలాలు


వాటర్ ట్యాంకును ప్రారంభిస్తున్న సర్పంచ్ కన్నమ్మ

కాచవరం(ఇబ్రహీంపట్నం): కృష్ణా జలాల రాకతో ఎట్టకేలకు కాచవరం ప్రజల తాగునీటి కష్టాలు తొలగిపోయాయి. పదిహేనేళ్లుగా నదీ తీర గ్రామాల ప్రజలకు కృష్ణా జలాలు కలగానే మిగిలిపోయాయి. అయితే మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దేవినేని ఉమా కొన్ని రోజులుకే మూలపాడు వద్ద రక్షిత తాగునీటి పథకానికి రూ.4 కోట్లు నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టారు. దీనిలో భాగంగా కాచవరంనకు రూ.5 లక్షల వ్యయంతో పైప్ లైన్ నిర్మాణం చేపట్టి గ్రామంలో పదివేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు నిర్మాణం చేపట్టారు. ఈ మేరకు మంగళవారం కృష్ణా జలాల సరఫరాకు సర్పంచ్ ముద్దంగుల కన్నమ్మ కుళాయిలను తిప్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి ఉమా హామీ మేరకు గ్రామానికి కృష్ణా జలాలు అందాయని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి జి.నాగలక్ష్మి, గ్రామ కార్యదర్శి పెరుమాళ్ల తదితరులు పాల్గొన్నారు.




నర్సరీ ఎక్స్‌పోను తిలకిస్తున్న సందర్శకులు, తిలకిస్తున్న మంత్రి యనమల తదితరులు

నవ్యాంధ్రలో సిరుల పంట

- రైతు అభ్యున్నతే సీఎం చంద్రబాబు ధ్యేయం
- మంత్రి యనమల రామకృష్ణుడు
- ఘనంగా రాష్ట్రస్థాయి సేంద్రియ, నర్సరీ ఎక్స్‌పో ప్రారంభం

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్: రైతుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయరంగానికి బడ్జెట్ కేటాయింపులు ఏటా పెంచుతున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో రాష్ట్ర స్థాయి సేంద్రియ వ్యవసాయం, నర్సరీ ఎక్స్‌పోను మంగళవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఉద్యాన శాఖకు రూ.1463.3 కోట్లు బడ్జెట్ కేటాయించామని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్, మైక్రో ఇరిగేషన్ పథకాలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామన్నారు. ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవిచౌదరి మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో ప్రాంతీయ కోకో పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సి.పి.సి.ఆర్.ఐ స్థల పరిశీలన చేస్తోందని వెల్లడించారు. కడియం వద్ద ఫ్లోరీకల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి యనమల రైతు నేస్తం యాప్‌ను ఆవిష్కరించారు. సీఐఐ ఏపీ హెడ్, డైరెక్టర్ ఎస్.జ్యోతికుమార్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు జాతీయస్థాయిలో బ్రాండింగ్ కల్పించడం ఎక్స్‌పో లక్ష్యమన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వలన రైతులకు అధిక ఆదాయంతో పాటు ప్రజారోగ్యం మెరుగవుతుందని ఆకాంక్షించారు. మేయరు కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ ఉద్యానవన శాఖ అనుబంధ రంగాలతో కలిసి సదస్సులు, కార్యశాల నిర్వహించడం ముదావహమని అన్నారు. ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ ఫార్మింగ్ (ఐసిసిఓఏ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్‌కుమార్‌మీనన్, ఎక్స్‌పో కన్వీనర్ సీఐఐ విజయవాడ రీజియన్ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. ప్రారంభ సమావేశంలో విజయవాడ డిప్యూటీమేయరు గోగుల రమణ రావు, సిఐఐ విజయవాడ శాఖ ప్రతినిధి , ఎఫ్ ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ, మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డవలప్‌మెంట్ ఆఫ్ హార్టీకల్చర్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పావులూరి విజయలక్ష్మి, హార్టీకల్చర్ శాఖ డిప్యూటి డైరెక్టర్ పి.హనుమంతరావు, విజయవాడ ఏడీహెచ్ వి.సుజాత, ఏపీ మైక్రోఇరిగేషన్ ప్రాజెక్ట్ జిల్లా పి.డి రవికుమార్, ఏపీ రైతు సాధికారిత మిషన్, ఉద్యాన వన శాఖ అధికారులు, పలువురు ఆదర్శ ఉద్యాన రైతులు, ఫ్లోరీకల్చరిస్ట్‌లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్టాల్స్

ఎక్స్‌పోలో భాగంగా మొత్తం 120 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఆర్గానిక్ ఫార్మింగ్‌లో 42 స్టాల్స్ ఏర్పాటు చేయగా వాటిలో వ్యవసాయ ఉపకరణాలకు సంబంధించినవి అధికంగా ఉన్నాయి. నర్సరీ విభాగంలో 16, మైక్రో ఇరిగేషన్ విభాగంలో 9 స్టాల్స్ ఏర్పాటయ్యాయి. ఆదర్శరైతుల అనుభవాలు ఎక్స్‌పోలో ప్రదర్శితమై అందరిలోనూ స్ఫూర్తిని నింపాయి. పుష్పాలు, ఇతర అలంకరణ మొక్కల స్టాల్స్ ఆకట్టుకున్నాయి.



నర్సరీ ఎక్స్‌పోను తిలకిస్తున్న సందర్శకులు





కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన

నేడే ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్ ప్రారంభం

ప్రారంభానికి సిద్ధమైన పోలీస్ హెడ్ క్వార్టర్స్



- ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- యుద్ధ ప్రాతిపదికన పూర్తయిన పనులు
- అధునాతన హంగులతో ముస్తాబైన నూతన భవనం

మంగళగిరి టౌన్: మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ పటాలంలో అధునాతన హంగులతో రూపుదిద్దుకున్న రాష్ట్ర డీజీపీ కార్యాలయం, పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవనం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. సుమారు రూ.40 కోట్ల వ్యయంతో లక్షా పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అయిదు ఫ్లోర్లతో ఈ భవన సముదాయాన్ని నిర్మించారు. గత ఏడాది అక్టోబరులో హోమ్ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పోలీసు హెడ్‌క్వార్టర్స్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులను జరిపించి కేవలం పదే నెలల్లో భవన నిర్మాణాలను పూర్తిచేయడం విశేషం. డీజీపీ నండూరి సాంబశివరావు నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్మాణ పనులను దగ్గరుండి జరిపించారు. సుమారు 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వున్న గ్రౌండ్ ఫ్లోరు, మొదటి అంతస్తులను సీఐడీ విభాగానికి కేటాయించారు. రెండు, మూడు అంతస్తుల్లో పీ అండ్ ఎల్, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు, శిక్షణాధిపతి, శాంతి భద్రతల ఏడీజీ, టెక్నికల్ సర్వీసెస్ తదితర ప్రధాన విభాగాలకు చెందిన అధికారుల కార్యాలయాలు వుంటాయి. ఐదో అంతస్తులో డీజీపీ కార్యాలయం, పేషీతోపాటు కాన్ఫరెన్సు హాలు, ఎస్పీలతో మాట్లాడేందుకు సాంకేతికపరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భవన నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. రాష్ట్రంలో ఎక్కడ శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమైనా హెడ్‌క్వార్టర్స్ నుంచే సిబ్బందిని మానిటరింగ్ చేసే విధంగా రూపకల్పన చేశారు. ఒకవేళ డీజీపీ కార్యాలయంపై దాడి జరిగితే... ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై ఇప్పటికే పలుమార్లు మాక్‌డ్రిల్ కూడా నిర్వహించారు. అన్నింటి కన్నా పైఅంతస్తులో బుల్లెట్ ప్రూఫ్ అద్దాల గదిలో డీజీపీ కార్యాలయం ఏర్పాటు చేశారు.

ఈ భవనానికి పశ్చిమాన పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన మంగళగిరి పర్వతం దర్శనమిస్తుంది. తూర్పు వైపున హెడ్‌క్వార్టర్స్‌ను ఆనుకునే జాతీయ రహదారి వుంటుంది. డీజీపీ పేషీకి ఎదురుగా కాన్ఫరెన్స్ హాలు వుంటుంది. కారిడర్ నుంచి డీజీపీ పేషీ వరకు చక్కటి కొటేషన్లతో పలు డిస్‌ప్లే బోర్డులు అమర్చారు. అలాగే జాతీయ రహదారి నుంచి ప్రధాన ద్వారం లోపల ఎకరం స్థలంలో పార్కింగ్‌కు ఏర్పాట్లు చేశారు. బెటాలియన్ కమాండెంట్ కార్యాలయానికి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు మధ్యలో పూలమొక్కలు, గడ్డితో చక్కని పార్కును తీర్చిదిద్దారు. హెడ్‌క్వార్టర్స్‌కు వెళ్లేందుకు బీటీ రోడ్లను కూడా ఏర్పాటు చేశారు. కార్యాలయం ఆసాంతం ఎల్‌ఈడీ కాంతుల వెలుగుల్లో తళుకులీనుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా బుధవారం ఉదయం 11 గంటలకు భవన ప్రారంభోత్సవం జరుగనుంది.



పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బీటీ రోడ్డు

ఆరోగ్యనగరి.. అమరావతి

- అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక హెల్త్‌సిటీ
- రూ.వెయ్యి కోట్లతో ఇండో - యూకే హెల్త్‌సిటీ
- యర్రబాలెంలో ఏర్పాటుకు సన్నద్ధం
- నేడు సీఎం చంద్రబాబుచే శంకుస్థాపన


శంకుస్థాపన ప్రదేశంలో శరవేగంగా చేస్తున్న ఏర్పాట్లు

మంగళగిరి: రాజధాని అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక వైద్య ఆరోగ్యసంస్థ పురుడు పోసుకోనుంది. అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన ఇండో - యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సంస్థ అమరావతిలో తమ మెడిసిటీని నెలకొల్పబోతుంది. ఇందుకోసం ఇటీవలే ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. యెర్రబాలెంలో ఆ సంస్థకు మూడు దశలుగా 150 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించనుంది. తొలిదశ కింద కేటాయించిన యాభై ఎకరాల విస్తీర్ణంలో ఇండో - యూకే సంస్థ హెల్త్ సిటీ ఏర్పాటుకు సన్నద్ధమైంది. సుమారు రూ.వెయ్యి కోట్ల వ్యయంతో ఏర్పాటు కాబోతున్న ఈ హెల్త్‌సిటీకి బుధవారం శంకుస్థాపన జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రిమోట్ కంట్రోల్ సాయంతో ఉండవల్లి రెస్ట్‌హౌస్‌నుంచి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించనున్నారు.

రాజధాని అమరావతిని వివిధ రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్య, వైద్య, ఐటీ రంగాల్లో అమరావతిని ప్రపంచ ప్రఖ్యాతి నగరంగా అభివృద్ధి చేయనున్నట్టు చెబుతున్నారు. ముఖ్యమంత్రి చెబుతున్నట్టుగానే పలు ప్రసిద్ధ ఐటీ కంపెనీలను రప్పించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులున్న విద్యాసంస్థలను సైతం రప్పించి కొన్నింటిని ప్రారంభించారు. అదే ఊపుతో రాజధాని అమరావతికి పశ్చిమంగా బీఆర్ శెట్టి మెడికల్ ఫౌండేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టి.. వారం రోజులు గడువక ముందే రాజధాని తూర్పు శివారులో మరో అంతర్జాతీయ హెల్త్‌సిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. మరోవైపు మంగళగిలో రూ.1,680 కోట్ల భారీ వ్యయంతో ఎయిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటుచేస్తున్నారు. ఈ మూడు సంస్థల ఆవిర్భావంతో రాజధాని అమరావతి భవిష్యత్తులో ఓ సుప్రసిద్ధ ఆరోగ్యనగరంగా అవతరించగలదన్న విశ్వాసం ప్రజల్లో ఏర్పడినట్టయింది.

ఇండో - యూకే సంస్థ దేశంలో మొత్తం 11 రాష్ట్రాల్లో రూ.17,600 కోట్ల భారీ వ్యయంతో 11 హెల్త్‌సిటీలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది. నవ్యాంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, హరియాణా, తెలంగాణలలో ఆ సంస్థ హెల్త్‌సిటీలను ఏర్పాటు చేయబోతుంది. ప్రతిరాష్ట్రంలోనూ ఒక్కో హెల్త్‌సిటీని మూడు దశలుగా అభివృద్ధి చేస్తారు. ప్రతి హెల్త్‌సిటీలో వెయ్యి పడకల ఆసుపత్రితో పాటు నర్సింగ్, వైద్య కళాశాలలతో పాటు ఇతర అనుబంధ వైద్య సంస్థలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తారు. తాజాగా గత ఆదివారమే మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో హెల్త్‌సిటీ ఏర్పాటుకు శిలాఫలకాన్ని వేయించింది. ఇండో - యూకే 11 రాష్ట్రాల్లో ఏర్పాటు చేయనున్న ఈ హెల్త్‌సిటీల రూపేణా ఐదువేల మంది డాక్టర్లు, 25 వేల మంది నర్సులకు ఉద్యోగవకాశాలు లభించనున్నాయి. ప్రత్యక్షంగా.. పరోక్షంగా కానీ మరో మూడు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి.

విజయవాడలో శంకుస్థాపన కార్యక్రమం..

విజయవాడలోని 'ద వెన్యూ కన్వెన్షన్ సెంటర్'లో బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య 'ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెడిసిటీ'కి శంకుస్థాపన జరగనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి.నద్దా, సహాయమంత్రి అనుప్రియ పటేల్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌లతోపాటు బ్రిటిష్ హైకమిషన్‌లో అంతర్జాతీయ వాణిజ్య విభాగపు ఫస్ట్ సెక్రటరీ హెడెన్‌స్పెన్సర్, ఇంగ్లండ్ ఎంపీ ఆండ్రూ మిఛెల్, లండన్‌లోని కింగ్స్ కాలేజ్ హాస్టల్ ఛైర్మన్ లార్డ్ రాబర్ట్ కెర్స్‌లేక్ పాల్గొని, కీలకోపన్యాసాలు ఇవ్వనున్నారు. వీరితోపాటు ఏపీఈడీబీ సీఈవో జె.కృష్ణ కిషోర్, సీఆర్డీయే ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెడిసిటీ ప్రాజెక్ట్స్ ఎండీ అండ్ గ్రూప్ సీఈవో డాక్టర్ అజయ్ రాజన్‌గుప్తా, ఐయూఐహెచ్ ప్రతినిధి రాజ్‌దీప్‌సింగ్ చిన్నా, డాక్టర్ గౌతమ్ మార్వా, రుక్సానా చౌధురి, వినయ్ సింఘాల్, ప్రదీప్‌సూర్ తదితరులు పాల్గొననున్నారు.

విజయ్ డిజిటల్స్ గృహోపకరణాల షోరూం ప్రారంభం


షోరూంను ప్రారంభిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు తదితరులు

గుంటూరు (కార్పొరేషన్): గత 35 ఏళ్లుగా గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల ప్రజలకు ఉత్తమశ్రేణి ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను అందిస్తున్న అగ్రశ్రేణి సంస్థ విజయ్ డిజిటల్ వారి అతి పెద్ద మెగా షోరూంను గుంటూరు మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్డులో మంగళవారం శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ప్రారంభించారు. తొలుత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల మాట్లాడుతూ విజయ్ డిజిటల్ వారు తమ 14వ మెగా షోరూంను గుంటూరులో ప్రారంభించడం, ప్రపంచస్థాయి కంపెనీల ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను రాజధాని సమీపంలో అందించడం అభినందనీయమని అన్నారు. విజయ్ డిజిటల్ అధినేత జవ్వాది గంగాధరరావు తనకు 50 ఏళ్లుగా తెలుసునని చెప్పారు. బెనారస్ యూనివర్సిటీలో చదువుకునే రోజుల నుంచి తనకు మిత్రులన్నారు. ఉన్నత ప్రమాణాలతో విజయ్ డిజిటల్ గ్రూప్ సంస్థలను నడుపుతూ అశేష ప్రజానీకం అభిమానాన్ని పొందుతున్నారని అన్నారు. విజయ్ డిజిటల్ మేనేజ్‌మెంట్ ప్రజా సేవ కూడా చేయాలని కోరారు. విజయ్ డిజిటల్ గ్రూప్ సంస్థల అధినేత జవ్వాది గంగాధరరావు మాట్లాడుతూ తమకు లాభాలే ధ్యేయం కాదని, నాణ్యమైన గహోపకరణాలను విక్రయించి, నమ్మకమైన ఉత్తమ సర్వీసు అందించి కస్టమర్ల విశ్వాసాన్ని పొందుతున్నామన్నారు. స్పీకర్ కోరిక మేరకు తమ సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పరచనున్నామని తెలిపారు. సంస్థ మరో అధినేత జవ్వాది ఉషాకిరణ్ మాట్లాడుతూ ఎల్‌జీ, శ్యామ్‌సంగ్, సోని, గోద్రేజ్, హయిల్, పానాసోనిక్, విడియోకాన్, హిటాచి, ఓ జనరల్ తదితర కంపెనీల అన్ని రకాల గృహోపకరణాలు తమ షోరూంలో లభిస్తాయని అన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జె.రాహుల్ మాట్లాడుతూ నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా కంపెనీల వారి సహకారంతో అన్ని రకాల గృహపకరణాలపై ప్రత్యేక ఆఫర్లు అందించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాది జయశ్రీ, జవ్వాది గోకుల్, జవ్వాది శిరీషలు ప్రసంగించారు. ఈ ప్రారంభోత్సవంలో గుంటూరు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కస్టమర్లు, వ్యాపార వేత్తలు, ప్రముఖులు, అన్ని గృహోపకరణాల ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, స్వాతంత్ర్య సమరయోధులు కర్నాటి లక్ష్మీనారాయణ, విజయ్ డిజిటల్ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు జవ్వాది గంగాధరరావు, జవ్వాది ఉషాకిరణ్, జవ్వాది రాహుల్, జవ్వాది జయశ్రీ, జవ్వాది గోకుల్, జవ్వాది శిరీష పాల్గొన్నారు.

అమరేశ్వరుని సేవలో ఎంపీ గిరిధర్ గమాంగ్



అమరావతి: అమరావతిలోని అమరేశ్వరస్వామి దేవస్థానాన్ని మంగళవారం ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత బీజేపీ ఏంపీ గిరిధర్ గమాంగ్ సందర్శించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి, అర్చకులు స్వాగతం పలికి ఆయన పేరున స్వామివార్లకు పూజలు నిర్వహించి ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ధ్యానబుద్ధ ప్రాజెక్టు సందర్శించి అమరావతిలోని చారిత్రక విశేషాలను అడిగి తెలుసుకున్నారు.

రాజధానిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన సీఆర్డీయే చెన్నకేశవరావు

తుళ్లూరు: రాజధాని అమరావతి గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వెలగపూడి తాత్కాలిక సచివాలయంలో స్పీక ర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తుళ్లూరు సీఆర్డీయే కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భూవ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి రాజధాని రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు దేశభక్తి గేయాలను ఆలపించారు. కార్యక్రమంలో రాజధాని రైతు పరిరక్షణ సమితి అధ్యక్షుడు దామినేని శ్రీనివాసరావు, సీఆర్డీయే అడ్మిన్ తహసీల్దార్ కేశవనాయుడు, సోషల్ డెవలప్‌మెంటు అధికారి శ్రీనివసరావు, తుళ్లూరు తహసీల్దార్ సుధీర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల త్యాగం మరువలేనిది

ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు పి.అశోక్‌బాబు


జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్న అశోక్‌బాబు తదితరులు

ఆంధ్రజ్యోతి, అమరావతి : భారత స్వాతంత్ర్యం కోసం అనాడు త్యాగాలు చేసిన మహానుభావుల స్ఫూర్తితో నవ్యాంధ్ర నిర్మాణానికి ఉద్యోగులు పునరంకితం కావాలని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు పి.అశోక్‌బాబు పిలుపునిచ్చారు. 71 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం విజయవాడలోని రాష్ట్ర ఎన్జీవో కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్రిటీష్ పాలకుల దాస్యశృంఖలాల నుంచి ప్రజలను విముక్తులను చేసేందుకు స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు ప్రాణత్యాగాలను, ఆస్తులను తృజించారన్నారు. వారు మనస్సులో ఎటువంటి స్వలాభాపేక్ష లేకుండా కేవలం భారతదేశ ఔనత్యాన్ని, ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం సమపార్జించేందుకు అవిరళ పోరాటాలు చేశారన్నారు. అటువంటి త్యాగధనులను స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణ పట్ల అంకిత భావంతో సేవలు అందించాలన్నారు. నవ్యాంధ్ర నిర్మాణంలో అటుపోట్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రభుత్వ సంకల్పాన్ని మరింతగా ప్రజలకు అందించాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతి ఒక్కరం అందిపుచ్చుకోవాలని, రాష్ట్రాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎపీఎన్జీవో అసోసియేషన్ నాయకులు ఎం.డీ ఇక్బాల్, డి.సత్యనారాయణరెడ్డి, కోనేరు రవి. డి.,సుజాత తదితరులు పాల్గొన్నారు.



ఆటో ప్రారంభిస్తున్న మంత్రి ప్రత్తిపాటి, ఎమ్మెల్యే చింతమనేని

రుణాలు సద్వినియోగం చేసుకోండి

మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

హనుమాన్‌జంక్షన్: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం వివిధ కార్పొరేషన్‌ల ద్వారా మంజూరు చేస్తున్న రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ నుంచి ఏలూరు వెళుతూ మార్గ మధ్యలోని హనుమాన్‌జంక్షన్‌లో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు పుల్లారావుకు స్వాగతం పలికారు. అనంతరం ప్రసిద్ధి చెందిన అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. స్వామివారికి మంత్రి పుల్లారావు, ఎమ్మెల్యే ప్రభాకర్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ రుణంతో కొనుగోలు చేసిన ఆటోను మంత్రి పుల్లారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అట్లూరి రమేష్, వేమూరి శ్రీనివాసరావు, జాస్తి బసవారావు, ఎంపీపీ మోరు శ్రావణి, జడ్పీటీసీ సభ్యురాలు మార్తమ్మ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

● కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

విద్యాధరపురం : జిల్లాలో గ్రామీణ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని టెలి కాన్ఫరెన్సు ద్వారా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి టెలికాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణం, డీఆర్డీఏ, డ్వామా అధికారులతో మాట్లాడారు. గృహ నిర్మాణ పథకంలో లబ్ధిదారులను ప్రోత్సహించి పనులు వేగవంతంగా జరిగే విధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ నెల 18న గ్రామ సమైఖ్య సంఘాలతో సమావేశం నిర్వహించనున్నామన్నారు.

'నా దేశం - నా గీతం'

- ఏకేటీపీఎం విద్యార్థుల రికార్డు
- 1800 జాతీయ జెండాలను ధరించిన విద్యార్థులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ఏకేటీపీ మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థులు అరుదైన రికార్డును నమోదు చేశారు. జాతీయ జెండాల ప్రదర్శన, బ్యాడ్జీల ధారణ, జాతీయ గీతాలను చివరి నుంచి ముందుకు రాయటం వంటి పోటీల్లో మొత్తం 12 రికార్డులను నమోదు చేశారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'నా దేశం - నా జెండా' నినాదంతో స్కోర్‌మోర్ ఫౌండేషన్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) సంయుక్తంగా మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ప్రముఖ రెప్లికా కళాకారుడు డాక్టర్ దార్ల నాగేశ్వరరావు 4.5, 6.5 సైజుతో స్వయంగా రూపొందించి, పంపిణీ చేసిన 1800 జాతీయ జెండాలను ఏకేటీపీ విద్యార్థులు ధరించి ప్రదర్శించారు. దీంతో పాటు జాతీయ గీతాన్ని వెనుక నుంచి ముందుకు అతి స్వల్ప కాలంలో రాసిన ఇద్దరు విద్యార్థులు రికార్డును నమోదు చేశారు. నగర కమిషనర్ జె.నివాస్ ప్రదర్శనను ఆసాంతం వీక్షించారు.

స్థానిక కార్పొరేటర్ గండూరి మహేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్కోర్‌మోర్ సంస్థ అధ్యక్షుడు తుర్లపాటి కుటుంబరావును కమిషనర్ అభినందించారు.



జాతీయజెండా చేతబూనిన విద్యార్థులు

ఫ్రెండ్లీ పోలీసింగ్

- అంతర్జాతీయ మార్పులకు అనుగుణంగా..
- స్వాతంత్ర్య దినోత్సవంలో సీపీ గౌతమ్ సవాంగ్



పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తున్న సీపీ గౌతమ్ సవాంగ్

ఆంధ్రజ్యోతి, విజయవాడ : సమాజంలో వస్తున్న మార్పులు, సంభవిస్తున్న పరిణామాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే అంతర్జాతీయ పోలీసింగ్‌ను విజయవాడలో అమలు చేస్తున్నామని, అందుకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ముందుకు సాగుతున్నామని నగర పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్ స్పష్టం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ స్నేహపూరిత పోలీసింగ్‌ను నిర్వహిస్తున్నామన్నారు. బందరు రోడ్డులోని పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఆర్మ్‌డ్ రిజర్వ్ నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి సవాంగ్ ప్రసంగించారు. నగరంలో అన్ని వర్గాలకు సేవలందించడానికి మహిళా మిత్ర, బాల మిత్ర, వృద్ధ మిత్రలను ప్రారంభించామన్నారు. నగరంలో నేరాల నియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో సంయుక్త కమిషనర్ బీవీ రమణ కుమార్, ఉప కమిషనర్లు టి.క్రాంతి రాణా, గజరావు భూపాల్, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీ ఎంపీ చెన్నుపాటి విద్య తదితరులు పాల్గొన్నారు.

సమర్ధత, సేవకు గుర్తింపు

పోలీసుశాఖలో సమర్ధవంతంగా పనిచేసిన అధికారులు, సిబ్బందితోపాటు సమాజానికి ఉత్తమ సేవలందిస్తున్న సిటిజన్లకు పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్ పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పోలీసుశాఖలో 33 మంది అధికారులు, 24 మంది సిటిజన్లను ఎంపిక చేశారు.

మహాత్ములారా మన్నించండి


పూలదండలకు నోచని జాతి నేతల విగ్రహాలు



గాంధీజీ విగ్రహం



సుభాష్ చంద్రబోస్..



టి. ప్రకాశం పంతులు..



అమరజీవి పొట్టి శ్రీరాములు..

గన్నవరం : మహాత్ములారా మమ్ము మన్నించండి. స్వాతంత్ర్య సముపార్జన కోసం ప్రాణాలను అర్పించిన జాతి నేతలు మీరు. స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం నాడు గన్నవరం పట్టణంలో పూజ్య బాపూజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూల దండ వేసిన వారు లేరు. అదే విధంగా రెవెన్యూ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని కనీసం శుభ్రపరిచిన వారు లేరు. రెవెన్యూ కార్యాలయం ఎదుట నాలుగు రోడ్ల కూడలిలో టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానిది కూడా ఇదే పరిస్థితి. వాడవాడలా జెండా పండుగను చేసుకుంటున్నాం. ఆ పండుగకు కారణమైన స్వాతంత్ర్య సమర యోధులను, జాతి నేతల విగ్రహాలకు కనీసం పూల దండలు వేయకపోవటం శోచనీయం. నాటి తరం నేతల, త్యాగధనుల స్ఫూర్తిని నేటి తరానికి అందించాలంటే కనీసం స్వాతంత్ర్య, గణతంత్ర్య దినోత్సవాల్లో వారిని గౌరవించుకోవటం, వారి ఉన్నతిని మన తరాలకు అందించడం ఎంతైన అవసరం అని పలువురు పేర్కొంటున్నారు.

దేశాభివృద్ధికి జీఎస్టీ ఆదాయమే కీలకం

సెంట్రల్ జీఎస్టీ డీసీ రామనాథరెడ్డి



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సెంట్రల్ ట్యాక్స్ అధికారులు

పటమట: దేశాభివృద్ధికి జీఎస్టీ ఆదాయమే కీలకమని, ఉద్యోగులు శక్తిమేర కృషి చేసి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని సెంట్రల్ జీఎస్టీ డీసీ వి.రామనాథరెడ్డి అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంజీ రోడ్డులోని సెంట్రల్ జీఎస్టీ డివిజన్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీసీ పాల్గొని జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి దేశాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలన్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ప్రతి రూపాయి ప్రభుత్వ ఖజానాకు జమ చేయటమే స్వాతంత్ర్య సమరయోధులకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.

నూతన జీఎస్టీ ద్వారా పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలతో, సరికొత్త ఆశయంతో పని చేయాలని సూచించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టి పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు ఎస్ఎస్ శాస్త్రి, యుగంధర్, జానకి రామయ్య, ఇన్‌స్పెక్టర్లు చక్రవర్తి, మంగమ్మ, రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య పర్వదినం





సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న కమిషనర్ డాక్టర్ శ్రీధర్, ఏడీసీ ప్రధాన కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న సురేష్‌బాబు

ఆంధ్రజ్యోతి, అమరావతి: విజయవాడలోని సీఆర్డీయే, ఏడీసీ కార్యాలయాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన 'న్యూ ఇండియా' నినాదానికి అసలైన చిహ్నంగా అమరావతి నిలుస్తుందన్న సీఆర్డీయే కమిషనర్ శ్రీకాంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన శ్రీధర్ ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ రాజధాని రైతులు, సీఆర్డీయే అధికారులు, ఉద్యోగులు, అమరావతి నిర్మాణంలో పాలుపంచుకుంటున్న రాష్ట్ర ప్రజలు, దేశ విదేశాల్లోని తెలుగు వారందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సీఆర్డీయే అదనపు కమిషనర్ వి.రామమనోహరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం జాతిజనులందరూ గర్వించదగిన పర్వదినమన్నారు. జాతీయ నేతల వేషధారణలో వచ్చిన ఉద్యోగుల పిల్లలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సీఆర్డీయే జాయింట్ డైరెక్టర్ (ఒ.ఎం.) వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సాగిన ఈ వేడుకల్లో అన్ని విభాగాల డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అమరావతి అభివృద్ధి సంస్థలో..

ఏడీసీ ప్రధాన కార్యాలయంలో వేడుకలా నిర్వహిం చిన స్వాతంత్ర దినోత్సవంలో సంస్థ అర్బన్‌ప్రణాళికా విభాగాధిపతి పి.సురేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆయనతోపాటు పరిపాలనాధికారి వి.విద్యాసాగర్ సందేశాన్ని అందించారు. అంతకు ముందు బాపూజీ చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకుని విద్యార్థులకు మిఠాయిలు, కలాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏడీసీ అధికారులు సీహెచ్‌వెంకటేశ్వరరావు, నరసింహమూర్తి, ఇంజినీరింగ్, ప్రణాళిక, మౌలిక సదుపాయాలు, అటవీ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో వేగంగా సర్వీస్ బ్లాక్ పనులు

● **రూ.10 కోట్ల వ్యయంతో నిర్మాణం**

గుంటూరు (మెడికల్): ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో సర్వీస్ బ్లాక్ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. పాత స్టీమ్ లాండ్రీ, కమర్షియల్ క్యాంటీన్‌లను తొలగించి ఆ ప్రాంతంలో ఇన్ సర్వీస్ బ్లాక్ పనులను ప్రారంభించారు. ప్రస్తుతం ఫౌండేషన్ పనులు జరుగుతున్నాయి. రూ.10 కోట్ల వ్యయంతో ఈ భవనం నిర్మిస్తున్నారు. ప్రస్తుతం జీప్లస్ ఒన్‌గా ఈ నిర్మాణ పనులు చేపట్టినా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఐదారు అంతస్తుల నిర్మాణానికి తగిన విధంగా పునాదులు పటిష్ఠంగా ఏర్పాటు చేస్తున్నారు. నిర్మాణ పనుల కోసం భారీగా తవ్వకాలు జరపడంతో ముందస్తు జాగ్రత్తగా రెండు పక్కలా రోగులు, వారి సహాయకుల రాకపోకలను నిషేధించారు. ఏపీ ఎంఎస్‌ఐడీసీ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో ప్రస్తుతం నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఇన్ సర్వీస్ బ్లాక్‌కు సమీపంలోనే కేన్సర్ నూతన వార్డు నిర్మాణ పనులూ వేగంగా సాగుతున్నాయి. నాట్కో ట్రస్ట్ సౌజన్యంతో రూ.16.50 కోట్ల వ్యయంతో కేన్సర్ వార్డు పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ భవన నిర్మాణం కూడా పునాదుల నిర్మాణ దశలో ఉంది. ఇ క భారత వైద్య మండలి (ఎంసీఐ) నిబంధనలకు అనుగుణంగా రేడియోథెరపీ వార్డు సమీపంలో మహిళా వైద్య విద్యార్థుల (ఇంటర్నీస్) కోసం నూతన వసతి గృహ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. రూ.7.65 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ వసతి గృహం అందుబాట్లోకి వస్తే కొత్తగా 90 ఇంటర్నీలకు వసతి సౌకర్యం కల్పించవచ్చు. ఆసుపత్రిలో పలు ప్రాంతాల్లో సివిల్ పనులు జరుగుతున్న దృష్ట్యా రోగులు, వారి సహాయకులకు ఇబ్బందులు కలగ కుండా తగిన చర్యలు తీసు కుంటున్నట్లు జీజీహెచ్ అధికార వర్గాలు తెలిపాయి. కాగా రూ.65 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన మాత శిశు సంరక్షణ కేంద్రం నిర్మాణ పనులు మాత్రం అర్ధంతరంగా నిలిచి పోయా యి. రెండేళ్ల కిందటే పాత గైనకాలజీ వార్డును తొలగించినా ఏడాదిగా నిర్మాణ పనులు నిలిచిపోవడం ఇబ్బందికరంగా మారింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎంసీహెచ్ బ్లాక్ నిర్మాణ పనులు కూడా త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.



ప్రభుత్వాస్పత్రిలో కొనసాగుతున్న సర్వీస్ బ్లాక్ పనులు

తల్లిదండ్రులను స్మరించడం అభినందనీయం

గుంటూరు(సాంస్కృతికం): శ్రీకృష్ణ గీతా త్రయ విజ్ఞానాన్ని నేటి సమాజంలో యువ తకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని విజయవాడ పోలీస్ జాయింట్ కమిష నర్ బీవీ రమణకుమార్ అన్నారు. తల్లిదండ్రు లను గౌరవించడం అభినందనీయమన్నారు. స్థానిక అమరావతి రోడ్డు హిందూ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం వేమూరి హేమలత శతజయంతి వేడుకలు, కృష్ణాష్టమి వేడుకలు, ఎస్‌వీఎస్ సోమయాజులు రచిం చిన శ్రీకృష్ణ గీతాత్రయ గ్రంథావిష్కరణ సభ జరిగింది. సభకు కళాశాల చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. గ్రంథాన్ని ఆవిష్కరించిన బీవీ రమణకుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులను స్మరించడం, వారి పేరున కా ర్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సభలో వేమన విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి శ్యామ్‌సుం దర్, జీవైఎన్ బాబు, మాజేటి ముత్యాలు, డాక్టర్ మధుసూధ నరావు, జూపూడి రంగరాజు, వేమూరి ఆదినారాయణ, సోమ యాజులు తదితరులు పాల్గొని గ్రంథ రచయిత ఎస్‌వీఎస్ సోమయాజి దంపతులను ఘనంగా సత్కరించారు.



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న విజయవాడ పోలీస్ జాయింట్ కమిషనర్ రమణకుమార్

ప్రయాణికుడి వద్ద దోపిడీ

గుంటూరు: కాలేజీలో చదువుతున్న కుమారుడికి ఫీజు కట్టేందుకు వచ్చి ఆటోఎక్కిన ప్రయాణికుడి జేబులోంచి దొంగలు చాకచక్యంగా డబ్బు కొట్టేశారు. ఈ ఘటన మంగళవారం పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు జిల్లా నంద్యా లకు చెందిన లాగిశెట్టి చంద్రశేఖర్ తన కుమారుడికి ఫీజు కట్టేందుకు మంగళ వారం నగరానికి వచ్చాడు. బృందావన్ గార్డెన్స్ సెంటర్‌లో ఆటో ఎక్కి రాజధాని కళాశాల వద్దకు వెళ్లాడు. కాలేజీ వద్ద ఆటో దిగి జేబుల చూసుకోగా రూ.68,500 కనిపించలేదు. ఇంతలో డ్రైవర్ ఆటోతో ఉడాయించాడు. దీంతో బాధితుడు చంద్ర శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టాభి పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముప్పన్నెల రెపరెపలు



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని అసెంబ్లీ ప్రాంగణంలో జెండా వందనం చేస్తున్న శాసన సభాపతి డాక్టర్ కోడెల





జెండా వందనం చేస్తున్న కౌన్సిల్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం



జెండా వందనం చేస్తున్న సెక్రటేరియట్ చీఫ్ సెక్రటరీ పాణిగ్రాహి



లాంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ దామోదరనాయుడు



ప్రసంగిస్తున్న వ్యవసాయశాఖ కమిషనర్ హరిజవహర్‌లాల్


స్కౌట్, రెడ్‌క్రాస్ విద్యార్థుల కవాతు...


దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్, జడ్పీ చైర్‌పర్సన్, కలెక్టర్, ఎస్పీ


స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న మంత్రి యనమల


ఉత్సవాలను తిలకిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం సతీమణి శోభాలత, కుమారుడు భవదీప్




పరేడ్ ను తిలకిస్తున్న మంత్రి యనమల, చిత్రంలో కలెక్టర్, ఎస్పీ

ఉప్పొంగిన దేశభక్తి

● అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దిన వేడుకలు ● అలరించిన విద్యార్థుల నృత్యప్రదర్శనలు ● ప్రగతికి దర్పణం పట్టిన శకటాలు

స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ఇన్‌చార్జి మంత్రి యనమల రామకృష్ణుడు జెండా ఎగురవేసి సైనిక వందనం స్వీకరించగా, విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ శ్రీధర్, నగర కమిషనర్ నివాస్, పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సీపీ గౌతమ్ సవాంగ్, పతాకావిష్కరణలు చేసి, గౌరవవందనం స్వీకరించారు. మచిలీపట్నంలో ప్రదర్శించిన పలు శాఖల శకటాలు ఆయా శాఖల ప్రగతికి దర్పణం పట్టాయి. ఈ ప్రదర్శనలో ఉత్తమ శకటంగా డీఆర్‌డీఏ శకటం ఎంపికైంది. ద్వితీయ బహుమతిని వ్యవసాయశాఖ, వైద్య ఆరోగ్యశాఖలు దక్కించుకోగా, తృతీయ బహుమతిని ఎస్సీ కార్పొరేషన్ అందుకుంది. జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, పోలీసులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. వివిధ పాఠశాలల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు దేశభక్తిని ప్రబోధించాయి.


చిన్నారుల బంజారా నృత్యాలు


విభిన్న ప్రతిభావంతుల నృత్య ప్రదర్శన


కేర్ అండ్ షేర్ చిన్నారులు


మచిలీపట్నం రాజుపేట లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శన


పతాకావిష్కరణ చేసి వందనం చేస్తున్న మంత్రి యనమల, పక్కన మంత్రి కొల్లు రవీంద్ర, ఉపసభాపతి బుద్ధప్రసాద్, కలెక్టర్, ఎస్పీ


మొదటి బహుమతి అందుకున్న డీఆర్‌డీఏ శకటం


రెండవ బహుమతి అందుకున్న వ్యవసాయశాఖ శకటం


రెండవ బహుమతి అందుకున్న వైద్య ఆరోగ్యశాఖ శకటం



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు తొలిసారిగా వచ్చిన వీఎంసీ శకటం


మంత్రులు యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర నుంచి అవార్డు అందుకుంటున్న ముడా వీసీ, ఇన్‌చార్జి డీఆర్వో వేణుగోపాలరెడ్డి
ఎన్ వెంకట రాముడు, ఏఎస్‌వో, ఎంటీఎం
ఆనంద్‌బాబు డీసీవో
పి.జె.బెనర్జీ, డిస్ట్రిక్ట్ ఫారెస్టు ఆఫీసర్
వినయ్‌కుమార్, ఏడీ సర్వే
యుగంధర్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్
డి.వి.సత్యప్రసాద్, ఎక్సైజ్ డీసీ, విజయవాడ
మీరా ప్రసాద్, డీటీసీ, విజయవాడ
చంద్రశేఖరరాజు, పీడీ, డీఆర్‌డీఏ
ఎస్.రాజగోపాలరావు, పీడీ, డ్వామా
టి.వి.ఎస్.ఎన్. శాస్త్రి, డీఎంహెచ్‌వో
యు.నరసింహారావు, జేడీ, వ్యవసాయశాఖ
కె.శ్రీనివాసరావు, నెడ్ క్యాప్ జిల్లా మేనేజరు
కె.డి.వి.ఎం. ప్రసాద్‌బాబు, పీవోఎస్ఎస్ఏ
కె. సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏడీ, మైన్స్, విజయవాడ
విజయలక్ష్మి, సూపరింటెండెంట్, కలెక్టరేట్
వాసవి, సీఐ, మచిలీపట్నం
హబీబ్ బాషా, ఎస్సై, ఆర్‌పేట, మచిలీపట్నం
డా. ఆదినారాయణ, డీఎంవో
ఎ.రజనీకుమారి, గరల్స్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, విజయవాడ
నన్నపనేని రంగబాబు, జీఎం, కేడీసీసీ బ్యాంక్ రీజనల్‌ఆఫీస్, విజయవాడ
కె.రాంబాబు, చీఫ్ మేనేజరు, ఇండియన్‌బ్యాంక్ జోనల్ ఆఫీస్, విజయవాడ
జె.రవిచంద్రన్, ఏజీఎం, ఎస్‌బిఐ, ఎంటీఎం
పి.ఆర్.వి.రమణారెడ్డి, డివిజనల్ కో ఆపరేటివ్ ఆఫీసర్, విజయవాడ


అవార్డు అందుకుంటున్న సత్యనారాయణ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ
పి.వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్, డీఈవో ఆఫీస్
టి.సౌజన్య, డీపీవో ఆఫీస్, ఎంటీఎం
ఎస్.వి. మోహనరావు, డివిజనల్ పీఆర్వో, విజయవాడ
కె. కైలాసపతి, జిల్లా సెక్రటరీ, స్కౌట్స్
కె.గ్లోరీ, సీడీపీవో, చిల్లకల్లు
రమేష్, జూనియర్ రెడ్‌క్రాస్
దారపు శ్రీనివాస్, సూపరింటెండెంట్, జడ్పీ
కె.శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో, ఇబ్రహీంపట్నం
వెలగా జోషి, ప్రిన్సిపాల్, ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ విజయవాడ
ఎం.అర్జునరావు, కలెక్టర్ డఫేదార్
వి.శేషాచార్యులు, హోంగార్డు, కమిషనర్‌ఆఫీస్, విజయవాడ
ఐ.రామారావు, కానిస్టేబుల్
డా. వి.వి. రామకృష్ణమాచార్యులు, ప్రభుత్వ ఆయుర్వేద విభాగం, మచిలీపట్నం
కె.ఎల్.ఎన్.శెట్టి, సూపరింటెండెంట్, ఎండోమెంట్స్, విజయవాడ
కె.నగేష్, ఫైర్ ఆఫీసర్, మైలవరం
ఆర్.హేమ, హార్టికల్చర్ ఆఫీసర్
కె.ఎం.ఎన్.ఆర్.వి. ప్రసాద్, డిప్యూటీజోనల్ మేనేజరు, ఏపీఐఐసీ లి. విజయవాడ
ఎస్‌కె.నూర్జహాన్, ఎఈఈ, ఇరిగేషన్, విజయవాడ
పి.రఘు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, మచిలీపట్నం
వి.ఎస్.వి. సన్యాసిరావునాయుడు, అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్, విజయవాడ
ఆర్.శివరావు, తహసీల్దార్, విజయవాడ అర్బన్
అర్జా వీరరాఘవయ్య, సబ్ రిజిస్ట్రార్, అవనిగడ్డ
అశోక్, ఏఎస్‌వో, డీఈవో ఆఫీస్

ప్రేమవిహార్ చిల్డ్రన్స్ విలేజ్‌ను సందర్శించిన

వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ విద్యార్థులు



సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నరేంద్ర, విద్యార్థులు

విజయవాడ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మంగళవారం భవానీపురంలోని ప్రేమవిహార్ చిల్డ్రన్స్ విలేజ్‌ని సందర్శించారు. అనాథలైన పిల్లలకు నిత్యావసర సరుకులు, ఎల్ఈడీ ట్యూబ్‌లైట్లు, డస్ట్‌బిన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విద్యార్థులు వివిధ నాయకుల త్యాగాల గురించి వారికి వివరించారు. దేశభక్తిపై క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించి బహుమతులు అందజేశారు. వారితో ఆడి, పాడి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్ర మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజు విద్యార్థులు సేవా కార్యక్రమంలో పాల్గొనటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వలంటీర్లు భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.


కొండపల్లి ఖిల్లాపై జెండా ఎగరేసిన యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా-విజయవాడ చాప్టర్ ట్రెక్కర్లు

ఆంధ్రజ్యోతి ANDHRAJYOTHY డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE



☞ Govt. Regd. 100% Genuine మీ బంగారం బ్యాంకుల నుండి తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. సెల్ : **96520 89999**
AJB-385943

☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : **81421 30517**
AJB-385949

☞ **బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేట్** సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : **93999 82777**
AJB-392171

ఇల్లు అమ్మకం

☞ **విజయవాడ, పటమట, రామలింగేశ్వరనగర్,** ఈనాడు కాలని 3వ వార్డు 120 చ.గ. తూర్పు ఫేస్ GF, 1st ఫ్లోరు సింగిల్ బెడ్‌రూమ్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. సెల్ : **73373 79394**
AJB-392219

REAL ESTATE



➻ **విల్లాస్ & ఓపెన్** ప్లాట్లు CRDA గేటెడ్ కమ్యూనిటి నందు కలవు. మంగళగిరి, SRM, VIT మరియు పూలింగ్ ల్యాండ్ ఆనుకొని బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సెల్ : 9985085639
AJG-400317

WANTED



☞ ప్రముఖ కాల్ సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ / పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG. జీతం: 9000/- (P.M.) సంప్ర. Dial Institutions. సెల్ : **94939 78211**
AJB-0013

☞ **గొల్లపూడి, మహేశ్వరి ఐషర్ ట్రాక్టర్స్ కంపెనీ నందు** అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ మేనేజర్స్ 10th to Degree + Two వీలర్ వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం సెల్: **77299 93244, 77299 93255**
AJB-392240

☞ **ఇంటర్నేషనల్ కంపెనీలో పార్ట్ / ఫుల్ టైమ్** వర్క్ చేస్తూ రాయాల్టి ఇన్‌కం సంపాదించుకునే అవకాశం. వ. 21+, Q: డిగ్రీ +, రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు సెల్: **79894 84669**
AJB-1208

జ్యోతిష్యాలయం



☞ **శ్రీసాయి జ్యోతిష్యాలయం. జ్యోతిష్యం అంటే** కంప్యూటర్, పుస్తకాలు చూసి చెప్పేది కాదు. పుట్టుకతో వచ్చిన హస్త, నుదిటిరేఖలు (తలరాతలు) బట్టి చెప్పేది. జ్యోతిష్యం స్త్రీ, పురుష. సెల్: **94416 59274**
AJB-392248

ఆరోగ్యం

➻ **బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌**లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్రః 9603055647, 7995392747
AJG-214

PLOT FOR SALE

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : **93906 65999**
AJB-407

☞ **డూప్లెక్స్ విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్** CRDA **గేటెడ్** కమ్యూనిటీలో, SRM, VIT యూనివర్సిటీలకు అతి చేరువలో, సీడ్ ఏక్సిస్ రోడ్‌ని అనుకొని, 70% బ్యాంక్ లోన్ సౌకర్యం. రాజేశ్వర్ **77949 91455**
AJB-1742

➻ **నవ్యాంధ్ర రాజధాని** నిడమర్రు ల్యాండ్ పూలింగ్ ఎలక్ట్రానిక్ సిటీకి ఆనుకొని రాజధానికి వెళ్లే 164 అడుగులరోడ్‌కి ప్రక్కన CRDA అప్రూవల్‌తో SRM, VIT యూనివర్శిటీ దగ్గరలో లోన్ సౌకర్యంతో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్స్ కలవు. ఫోన్ : 9550695955
AJG-400314

నవ్య వీక్లి
చదవండి చదివించండి

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
GST 5% Extra
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 260/- ప్రతి అదనపు లైనుకు రూ॥ 40/- కలర్ 25% EXTRA
కృష్ణలంక : 99854 09587, మధురానగర్ : 99854 09089, 1 టౌన్ : 99854 09286, 2 టౌన్ : 99854 09344
పటమట, పెనమలూరు : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 09240

మాది ఖాకీ కుటుంబం

● పోలీసుల ఆటపాటలు
● డీసీపీలతో పాదం కలిపిన సీపీ


ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్: పోలీసు శాఖలో ఒక్కోస్థాయి ఉద్యోగిది ఒక్కో రకమైన పరిస్థితి. అధికారులది టేబుళ్లపై ఫైళ్లు, ఏసీపీలది పర్యవేక్షణ వంతు, సీఐ, ఎస్సైలది స్టేషన్లకు వచ్చే పంచాయితీలకు పరిష్కారం చూపడం, ఇక కానిస్టేబుళ్లు, హోంగార్డుల విషయానికొస్తే నిరంతర బందోబస్తే. ప్రతి స్థాయిలోనూ నిబంధనలు... ప్రొటోకాల్స్... అయితే ఇవన్నీ కొన్ని గంటల పాటు చెరిగిపోయాయి. అధికారులు, దిగువస్థాయి సిబ్బంది, హోంగార్డు, కానిస్టేబుల్, మినిస్టీరియల్ సిబ్బంది అన్న తేడా లేకుండా మనమంతా ఒకే కుటుంబం... అది ఖాకీ కుటుంబం అని చూపించారు పోలీసు కమిషనర్ దామోదర్ గౌతమ్ సవాంగ్. స్వాతంత్ర్య దినోత్సవం రోజున కొత్త సంస్కృతికి శ్రీకారం చుట్టారు ఆయన. కమిషనరేట్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులను 'హై టీ' పేరుతో ఒక వేదిక పైకి తీసుకొచ్చారు. బందరు రోడ్డులోని ఏఆర్ పెరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం సాయంత్రం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీసుల కుటుంబ సభ్యులందర్నీ పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసుల్లోని కళాకారులు, వారి పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలకు అధికారులు మంత్ర ముగ్ధులయ్యారు. సీపీ గౌతమ్ సవాంగ్, జాయింట్ సీపీ బీవీ రమణకుమార్, డీసీలు క్రాంతి రాణా, గజరావు భూపాల్, బ్రహ్మారెడ్డి కలిసి వేదికపై స్టెప్పులేసి మురిపించారు.


డీసీపీలతో కలిసి స్టెప్పులేస్తున్న సీపీ గౌతమ్ సవాంగ్


హైటీకి హాజరైన పోలీసుల కుటుంబ సభ్యులు

ఆర్ఎస్ఎస్ ఆణిముత్యం శేషగిరిరావు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: 'సాధారణ కుటుంబం నుంచి వచ్చిన శేషగిరిరావు ఆర్ఎస్ఎస్‌లో అడుగుపెట్టి ఆదర్శవంతుడిగా గుర్తింపు పొందారు. ఆయన జీవితం తెరచిన పుస్తకం. శేషగిరిరావు సేవలు ఆర్ఎస్ఎస్‌లో చిరస్థాయిలో నిలిచిపోతాయి' అని పలువురు వక్తలు పేర్కొన్నారు. బీజేపీ నేత ఎన్.ఇంద్రసేనారెడ్డి గురువు, ఉస్మానియా మాజీ అధ్యాపకుడు శేషగిరిరావు రచించిన "75 దశాబ్దాలు-సిద్ధాంతంతో నా ప్రయణం" ఆంగ్ల, తెలుగు పుస్తకావిష్కరణ సభ విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో మంగళవారం సాయంత్రం జరిగింది. శ్రేష్ఠ భారతీయం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో న్యాయవాది పులుసు గోపీరెడ్డి పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం ఏపీ వైద్య, ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ చైర్మన్ లక్ష్మీపతి, బీజేపీ అధికార ప్రతినిధి జూపూడి రంగారావు, సైదారెడ్డి, శ్రేష్ఠ భారతీయం సంస్థ అధ్యక్షుడు చిగురుపాటి నరేష్ తదితరులు మాట్లాడారు. ఉస్మానియాలో ఆయన చేసిన ప్రసంగాలు ఎంతో మందిని ఆర్ఎస్ఎస్‌కు ఆకర్షితులను చేశాయన్నారు. సమకాలీన రాజకీయల అంశాలపై ఆయన విశ్లేషణ ఎంతో విపులంగా ఉండేదన్నారు.



పుస్తకం ఆవిష్కరిస్తున్న లక్ష్మీపతి తదితరులు

స్వాతంత్ర్య దినోత్సవ అవార్డులు ప్రదానం


జ్యోతిష్యుడు వంశీకృష్ణను సత్కరిస్తున్న తుర్లపాటి తదితరులు

విజయవాడ కల్చరల్: కళాంజలి సాంస్కృతిక సమైక్య వారి ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో వివిధ రంగాల్లో సేవలందించి నిష్ణాతులైన వారికి మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ పురస్కార అవార్డులను అందజేశారు. కార్యక్రమానికి తుర్లపాటి కుటుంబరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ పిలుపు మేరకు లక్షలాది మంది ఆ రోజు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను త్యాగం చేశారన్నారు. జ్యోతిష్య శాస్త్ర రంగంలో నిష్ణాతులైన కోనాల వంశీకృష్ణారెడ్డి, కోనాల సాయిలక్ష్మిప్రియ, కుప్పాల శ్రీనివాసరావు, ఘంటా నారాయణరావులను కళాంజలి సంస్థ తుర్లపాటి సన్మానించారు. సంగీత విభావరి అమ్మ ఆర్కెస్ట్రా ఆర్గనైజర్స్ వీరు బృందం గీతాలను ఆలపించారు. కార్యక్రమానికి గౌరవ అధ్యక్షుడిగా టి.కె.ఆనంద్, ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా మట్టా ప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వెంకట్ ఉన్నారు.





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంత మంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN CAME CAN CAR AND ARE TOO WHAT

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

రంగులు వేయండి




చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గరుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు

సమష్టి కృషితో అభివృద్ధి

కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మేయర్, నగర కమిషనర్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ / వన్‌టౌన్)

అమరావతి రాజధాని ప్రాంతంలో విజయవాడ నగరాన్ని సమష్టి కృషితో ద్విగుణీకృతంగా అభివృద్ధి చేయనున్నట్టు నగర మేయర్ కోనేరు శ్రీధర్, నగర కమిషనర్ జే.నివాస్‌లు అన్నారు. డెబ్బై ఒకటవ స్వాతంత్ర్య దినోత్సవం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం అత్యంత ఘనంగా జరిగింది. జాతీయ పతాకాన్ని మేయర్ కోనేరు శ్రీధర్ ఆవిష్కరించారు. డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు, కమిషనర్ నివాస్, కార్పొరేటర్లు, అధికారులతో కలిసి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

వెయ్యి కోట్లతో నగరాభివృద్ధి : మేయర్

ఏడాది కాలంలో వెయ్యి కోట్ల రూపాయల వ్యయంతో నగరాభివృద్ధిని చేపట్టామని నగర మేయర్ తెలిపారు. రూ. 186 కోట్లతో కృష్ణా పుష్కరాలు, రూ. 460 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లు, ఆరువేల ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం, వంద కోట్ల వ్యయంతో రోడ్లు, విద్యాపర అభివృద్ధి, అవార్డులు - రివార్డులతో స్వాతంత్ర్య దినోత్సవ లక్ష్యాలాను సాధించామన్నారు. వచ్చే ఏడాదికి ఇదే స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు.

ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్‌లు పావురాలను గాల్లోకి ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఎంకేబేగ్ మునిసిపల్ కార్పొరేషన్ హౌస్కూల్ ఎన్‌సీసీ విద్యార్థులు(ఆర్మీవింగ్), కృష్ణలంక ఏపీఎస్‌ఆర్‌ఎంసీ హై స్కూల్ విద్యార్థుల నేవీ వింగ్, పటమట వీఎంసీ హైస్కూల్ విద్యార్థుల (ఎయిర్‌వింగ్) త్రివిధ దళాల ఎన్‌సీసీ క్యాడెట్స్ నుంచి మేయర్, కమిషనర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నగరపాలక సంస్థ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను అధికారులు, కార్పొరేటర్లతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, నగరపాలక సంస్థకు అవసరమైన నిధులను ప్రతి ఒక్కరి నుంచి సమకూర్చుకోవటం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ సహకారం ద్వారా జిల్లా పర్యాటక నిధుల నుంచి బందరు కాల్వ నిర్వహణ కోసం రూ. 2 కోట్లను సమకూర్చుకున్నట్లు తెలిపారు. పుష్కరాల ఘాట్లను నిర్వహించటానికి మరో రూ. 80 లక్షలను కూడా సమకూర్చుకున్నామన్నారు. హడ్కో రుణంతో కేఎల్ రావు పార్కు, రాజీవ్‌గాంధీ పార్కులను అభివృద్ధి పరచటంతో పాటుగా రాఘవయ్యపార్కు, పాతబస్టాండ్ దగ్గర ఉన్న కేఎల్‌రావు విగ్రహం దగ్గర గ్రీనరీని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం తీసుకు వస్తున్నట్టు చెప్పారు. నగరంలో 10 వేల మొక్కలను నాటి వాటికి ట్రీ గార్డులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగర పాలక సంస్థ పాఠశాలల్లో చదువుకునే పేద పిల్లల కోసం విద్యావాణి కార్యక్రమం ద్వారా స్మార్ట్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా నగరంలో హ్యాపీ సండేలు నిర్వహించినట్టు చెప్పారు. అనంతరం 30 మందికి కారుణ్య నియామకపు ఉత్తర్వులను అందించారు.



త్రివిధ దళాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మేయర్ , కమిషనర్‌లు

మున్సిపల్ ఉద్యోగులకు ప్రగతి పురస్కారాలు

విజయవాడ: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ ఉద్యోగులకు వివిధ విభాగాల్లో ప్రగతి పురస్కారాలు అందజేశారు. నగర కమిషనర్ జె.నివాస్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో ఉద్యోగులకు అందజేశారు. వైద్య విభాగానికి గాను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, ఎ.నూకరాజు బయోలాజిస్ట్, ఎస్టేట్ విభాగం సీహెచ్ కృష్ణమూర్తి ఎస్టేట్ ఆఫీసర్, వి.రేంద్రబాబు, ఉద్యానశాఖ విభాగంలో ఎఫ్‌ఓ ఎస్.కె.సైదులు, జి.ప్రసన్న, జి.రమణ, ఎం.విక్టర్‌బాబు, రెవెన్యూ విభాగం పీవీఎస్ రాఘవేంద్రరావు, ఎన్.సుబ్బారావు, ఆర్.వెంకటేశ్వరరావు, ఎండి.జక్రియ్య, టి.నాగేశ్వరారవు, వై.సుధీర్, పరిపాలనా విభాగంలో ఎన్.శేఖర్‌బాబు, ఎస్, వెంకయ్య, ఎం.నీలమ్మ, టౌన్ ప్లానింగ్ విభాగంలో జి.హెలన్, పీఆర్‌ఓ విభాగంలో జి.వి మూర్తిశర్మ, ఎం.రమాదేవి, ఎస్.శ్రీనివాస్‌రావు, పి.రమేష్‌కుమార్, యూఎస్‌డి విభాగంలో జీఎస్‌ఎస్.సూసన్, బి.సుబ్రమణ్యం, ఎన్ఎన్‌వి.కనకదుర్గా, బి.స్వాతి, జి.జగదీశ్వరి, సీహెచ్ నాగమణి ఇలా పలు విభాగాల్లో మొత్తం 178 మంది ఉద్యోగులకు ఉత్తమ సేవలు అందించిన వారిగా గుర్తించి ప్రగతి పురస్కారాలతో గౌరవించారు. లింకేజీ రుణాల మంజూరులో ఉత్తమ సేవలు అందించిన వివిధ బ్యాంకుల అధికారులకు కూడా ప్రగతి పురస్కారాలతో సత్కరించారు.

పైడమ్మకు స్వర్ణకిరీటాలంకరణ 18న

పెడన: భక్తులు విరాళంగా అందజేసిన రూ.25 లక్షలతో తయారు చేయించిన స్వర్ణకిరీటాన్ని ఈనెల 18న ఉదయం 10.55 గంటలకు మహిమాన్వితురాలైన పైడమ్మకు అలంకరిస్తామని దేవస్థానం ట్రస్టుబోర్డు, అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం స్థానిక దేవాంగ కల్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, అదే రోజు ఉదయం స్థానిక కాపుల వీధిలోని ట్రస్టుబోర్డు చైర్మన్ తోట నాగేశ్వరరావు ఇంటి వద్ద నుంచి అమ్మవారి స్వర్ణకిరీటం ఊరేగింపుగా బయలు దేరుతుందన్నారు. అక్కడ నుంచి పురవీధుల మీదుగా ఊరేగింపు కొత్తపేటలోని పైడమ్మ దేవస్థానానికి చేరుకుంటుందన్నారు. అనంతరం 10.55 గంటలకు స్వర్ణకిరీటాన్ని అలంకరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బందరు ఎంపీ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్యే కాగిత వెంకట్రావులు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని చెప్పారు. సమావేశంలో ఆలయ ట్రస్టుబోర్డు, అభివృద్ధి కమిటీ సభ్యులుబొడ్డు వేణుగోపాలరావు, జగన్మోహనరావు, పైడేశ్వరరావు, వూటుకూరి ప్రకాశరావు, తోట పైడేశ్వరరావు, సుబ్బారావు, శ్రీగిరి, ప్రసాద్ పాల్గొన్నారు.





కేశినేని భవన్‌లో మువ్వన్నెల జెండాను ఎగుర వేస్తున్న టీడీపీ అర్బన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుద్దా వెంకన్న, కొమ్మారెడ్డి పట్టాభి, జిల్లా కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దుర్గగుడి చైర్మన్ గౌరంగబాబు , గన్నే నారాయణ

స్వాతంత్రోద్యమ లక్ష్యాలను సాధిద్దాం

కేశినేని భవన్‌లో జెండా ఎగురవేసిన వెంకన్న, పట్టాభి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేసేందుకు అహోరాత్రులు కృషి చేస్తున్నారని టీడీపీ నగర అధ్యక్షుడు బుద్దా వెంకన్న, ప్రధాన కార్యదర్శి కొమ్మారెడ్డి పట్టాభిలు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేశినేని భవన్‌లో మంగళవారం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది వీరులు ప్రాణాలు అర్పించారని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దీర్ఘకాలిక లక్ష్యాలతో పనిచేస్తున్నారని చెప్పారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేయటంలో రాష్ట్రం ముందుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తూమాటి ప్రేమ నాథ్, తాడి శకుంతల, జీవీ నరసింహారావు, ఉషారాణి పాల్గొన్నారు.

జిల్లా టీడీపీ కార్యాలయంలో ...

స్వాతంత్ర్యం కోసం అనేక మంది తమ ప్రాణాలను ఫణంగా పెట్టారని వారి ఆశయాలతో ముందుకు సాగుదామని దుర్గగుడి చైర్మన్ యలమంచిలి గౌరంగబాబు అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. అర్బన్ మాజీ కార్యదర్శి గన్నే వెంకట నారాయణ ప్రసాద్‌తో కలిసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాల వేశారు. అనంతరం మాట్లాడుతూ పార్టీలకతీతంగా అంతా చంద్రబాబుకు మద్దతు పలికి రాష్ట్రాభివృద్ధి దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, ఎర్నేని వేదవ్యాస్, సొంగా సంజయ్ వర్మ, బోయిన సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 38-00, వంకాయ (గులాబీ) 25-00,వంకాయ(గుండ్రం) 22-00, బెండ కాయలు16-00, పచ్చిమిర్చి-సన్నం 16-00, కాకరకాయలు 13-00, బీర నాటు 12-00, క్యాబేజీ 18-00, క్యారెట్ 50-00, దొండకాయలు 14-00, బంగాళా దుంపలు 13-00/10-00, ఉల్లిపాయలు 22-00, గోరుచిక్కుళ్ళు 18-00, దోస 12-00, సొరపెద్ద/చిన్న 6-00/5-00, పొట్ల 10-00 /8-00, అరటి1కి 8-00/7-00, చిక్కుళ్లు నాటు 34-00, చిక్కుళ్లు హైబ్రిడ్ 22-00, చామదుంప 25-00, మునగ పెద్దది/ చిన్నది 6-00/5-00, ఆకుకూరలు 2-00, కంద కేజీ 24-00, బీట్‌రూట్ 24-00, కాప్సికం 46-00, కీర దోస 22-00, ఫ్రెంచ్ బీన్స్ 56-00, ఆ కాకర-100, పెండలం- 20, నిమ్మకాయలు డజను 14-00/12-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 10-00/5-00, పొదీన 3-00/ 7-00, ముల్లంగిదుంప (ఒకటికి)8-00

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	16	17	18	19
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	00	42	28	45
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	04	37	42	47
3567	ఉ.06.30	(మియాపూర్,గ+)	05	38	39	46
3581	ఉ.07.30	(బీహెచ్‌ఈఎల్,గ)	01	43	42	45
3657	ఉ.10.30	(మియాపూర్,గ)	08	32	42	45
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	01	27	33	36
3559	మ.13.00	(ఏఎస్‌రావు,గ)	28	38	38	39
3571	మ.13.30	(బీహెచ్‌ఈఎల్)	10	31	46	44
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	11	32	37	33
3583	మ.14.30	(మియాపూర్,గ+)	12	28	43	43
3886	మ.15.00	(ఆర్‌జీఐఎపి,గ)	12	10	34	32
3573	మ.15.30	(మియాపూర్,గ+)	16	36	47	45
3585	సా.4.30	(మియాపూర్,గ)	24	30	39	44
35133	సా.5.00	(మియాపూర్,గ)	40	41	45	45
35135	సా.05.30	(మియాపూర్,గ)	32	41	46	42
35085	సా.06.30	(మియాపూర్,గ)	33	40	42	47
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	24	05	27	35
35155	రా.10.00	(మియాపూర్,గ)	16	21	20	22
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	00	00	15	11
3938	రా.10.00	(మధురవాడ,గ)	21	32	37	38
9377	రా.11.15	(మియాపూర్,గ)	12	37	36	39
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	09	31	39	44
3599	రా.10.45	(మియాపూర్,గ)	15	42	37	46
3633	రా.10.30	(మియాపూర్,గ+)	12	41	45	46
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	21	32	39	37
3838	రా.11.00	(మియాపూర్,గ+)	16	44	46	46
3569	రా.11.15	(మియాపూర్,గ)	18	35	36	35
3545	రా.11.30	(బీహెచ్‌ఈఎల్)	08	36	44	47
3872	సా.5.00	(బెంగళూర్, గ)	02	12	31	25
3874	సా.6.00	(బెంగళూర్, గ)	02	08	36	27
35115	రా.8.30	(వీజేఏ-సీఎన్ఐ,గ)	00	22	36	32
3918	రా.9.30	(వీజేఏ-సీఎన్ఐ, గ)	00	27	37	31
3876	రా.8.00	(కుప్పం, గ)	03	18	28	30
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	18	41	46	46
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	15	36	46	31
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	28	38	37	37
6058	రా.9.45	(కడప ఇంద్ర)	25	26	37	37
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	19	27	35	30

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.


Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	-4	-1	+1	-2	+1	-3	+1	-4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: ---------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: $11^2 + 11 = 121 + 11 = 132$ అలాగే $14^2 + 14 = 196 + 14 = 210$

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: ---------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం $5^3 - 5 = 125 - 5 = 120$ అలాగే $8^3 - 8 = 512 - 8 = 504$

5. **3:27 :: 5: ---------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే
L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే
4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - **స్పోర్ట్స్ ట్రైనీల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయుల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడిబిఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?


ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్
3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు
4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్
5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో బ్రిటిష్ రిపబ్లిక్ కన్నకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు
7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్
8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949
11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65
12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని
13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్
14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్
15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం
16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8
18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం
19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం



కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం
21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)
23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ
25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)
26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ
28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ
30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24
32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002
33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ
35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ
36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)
37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)
38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ
39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)
40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ
41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ
42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)
43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియొరరీ
44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ
45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ
46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ
47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు పరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్
49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్
50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌చార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబీబీఎస్/ ఎండీ/ ఎమ్మెస్/ డీఎం/ ఎంసీహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ఉజ్వల భవిత

- వ్యవసాయానికి మరింత ప్రాధాన్యం
- ఉపాధి అవకాశాలు పెంపు
- స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి యనమల సందేశం



స్వాతంత్ర్య దినోత్సవ సందేశం ఇస్తున్న మంత్రి యనమల రామకృష్ణుడు

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం) జిల్లాకు ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన జాతీయపతాకా విష్కరణ చేశారు. అనంతరం జిల్లా ప్రగతిపై సందేశమిచ్చారు. అభివృద్ధిలో విశాఖ మొదటి స్థానంలో ఉండగా, జిల్లా రెండోస్థానంలో ఉందనీ, మరింత అభివృద్ధి చేయడానికి సమష్టి కృషి అవసరమన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దోహదపడతాయన్నారు. పోర్టు నిర్మాణంతో మచిలీ పట్నంతో పాటు జిల్లాలో పారిశ్రామికీకరణ జరుగుతోందని, తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. మహనీయుల స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ నడుం కట్టాలన్నారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి ఆ దిశగా అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. . 70 ఏళ్ళు పూర్తి చేసుకుని 71వ స్వాతంత్ర్య భారతంలోకి అడుగుపెట్టిన మనమంతా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మహనీయుల త్యాగాలను మననం చేసుకుంటూ పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య తదితరులను ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

రూ.65 వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

లక్షా 50 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 65 వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నామని యనమల తెలియజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ అభివృద్ధిలో వెనుకడుగు వేయడం లేదన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్థికాభివృద్ధి బాగానే మెరుగుపడ తోందని తెలిపారు. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసి గత ఏడాది పట్టిసీమ ద్వారా వచ్చిన నీటితో డెల్టాను సస్యశ్యామలం చేశామన్నారు. కృష్ణా డెల్టాకు 49 టీఎంసీల గోదావరి నీరు అందించి 10 లక్షల ఎకరాలకు సాగునీరు పంపిణీ చేశామన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కృషి జరగాల్సి ఉందన్నారు. ఆ దిశగా జిల్లా యంత్రాంగం సమష్టిగా పనిచేయాలని మంత్రి కోరారు.

ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, న్యాయశాఖ, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, బందరు ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, కలెక్టర్ బి లక్ష్మీకాంతం, ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లాజడ్జి వై లక్ష్మణరావు, ఇన్‌చార్జి డీఆర్వో ఎం వేణుగోపాలరెడ్డి, అధికారులు స్వాతంత్ర్య సమరయోధులు పాల్గొన్నారు.

పోర్టుతో పారిశ్రామీకరణ

బందరు పోర్టు నిర్మాణంతో జిల్లాలో పారిశ్రామికీకరణకు అవకాశం ఉందని మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. బందరు పోర్టు నవ్యాంధ్రప్రదేశ్‌కు తలమానికం కానున్నదని, సింగపూర్, దుబాయ్ వంటి చిన్నచిన్న దేశాలు పోర్టు నిర్మాణాల వల్ల అత్యధిక తలసరి ఆదాయంతో ముందంజలో ఉన్నాయన్నారు. మచిలీపట్నం పోర్టు రాజధాని అమరావతికి సమీపంలో ఉండటంతో ప్రపంచ గుర్తింపు పొందుతుందన్నారు. ఆ ఉద్దేశంతోనే పోర్టు నిర్మాణం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. పోర్టు, పరిశ్రమల పేరుతో వేలు, లక్షలాది ఎకరాలు తీసుకుంటారనే అసత్య ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. బందరుతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి మచిలీపట్నంఅర్బన్ డెవలప్‌మెంట్ ఏరియా (ఎంయేడీఏ)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోర్టు నిర్మాణంతో పాటు తీర ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. పోర్టు నిర్మాణం ద్వారానే ప్రాచీన చరిత్ర గల బందరుకు పూర్వ వైభవం వస్తుందన్నారు.

సేవకు ప్రశంస

260 మందికి పత్రాలు అందజేత

మచిలీపట్నం-టౌన్ : స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, పోలీసులకు 260 మందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. స్థానిక పోలీస్‌పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం ఇన్‌చార్జ్ మంత్రి యనమల రామకృష్ణుడు, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అవార్డులు అందజేశారు.

జిల్లా అధికారులు 18 మందికి, రెవెన్యూ అధికారులు 21 మందికి, పోలీస్ కమిషనరేట్ పరిధిలో 30 మందికి, ఎస్పీ పరిధిలో 30 మందికి, వ్యవసాయశాఖలో నలుగురికి, పశుసంవర్థకశాఖకు చెందిన నలుగురు, ఆడిట్ శాఖకు చెందిన ఒకరు, ఆయుష్‌కు చెందిన ఇద్దరు, బీసీ సొసైటీకి చెందిన ఇద్దరు, బీసీ వెల్ఫేర్‌కు చెందిన ముగ్గురు, నలుగురు బ్యాంక్ అధికారులు, ముగ్గురు సహకార సంఘ అధికారులు, నలుగురు పౌరసంబంధాల శాఖ ఉద్యోగులు, ఆరుగురు డీఆర్‌డీఏ, డ్రగ్ కంట్రోల్‌లో ఒకరు, డ్వామాలో ఆరుగురు, విద్యాశాఖలో నలుగురు, దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఒకరు, ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లో ఒకరు, అగ్నిమాపక దళానికి చెందిన ముగ్గురికి అందజేశారు. ఉద్యాన శాఖలో ఒకరు, ఆసుపత్రుల సర్వీసులో ముగ్గురు, పరిశ్రమల శాఖలో ఒకరు, ఇంటర్ విద్యలో ఒకరు, ఇరిగేషన్‌లో ఐదుగురు, జైళ్ళ శాఖలో ఇద్దరు, జ్యుడీషియల్ ఇద్దరు, వైద్య ఆరోగ్యశాఖలో ఎనిమిది మంది, మైనార్టీలో ఒకరు, మునిసిపల్ శాఖలో 14 మంది, ఎన్‌సీసీలో ఒకరికి ప్రశంసాపత్రాలు ఇచ్చారు. ఎన్ఆర్ఈడీ సీపీవీలో ఒకరు, పంచాయతీ రాజ్‌లో 8 మంది, ప్రొహిబిషన్ ఎక్సైజ్‌లో నలుగురు, పబ్లిక్ రిలేషన్‌లో ఒకరికి అవార్డులు ప్రదానం చేశారు. ఆర్అండ్‌బీలో ఇద్దరు, రిజిస్ట్రేషన్ శాఖలో నలుగురు, రెడ్‌క్రాస్‌లో ఇద్దరు, ఆర్టీసీలో ముగ్గురు, ఎస్సీ సొసైటీలో ఇద్దరు, సెరీ కల్చర్‌లో ఒకరు, సాంఘిక సంక్షేమ శాఖలో ముగ్గురు, ఎస్సీ డీసీఎల్‌లో ముగ్గురు, స్టేట్ టాక్స్‌లో 8 మంది, సెప్ కృషిలో ఒకరు, సర్వేశాఖలో ముగ్గురు, స్పోర్ట్స్‌లో ఇద్దరు, ఎస్ఎస్ఏలో ఇద్దరు, రవాణా శాఖలో ముగ్గురు, ట్రైబల్ వెల్ఫేర్‌లో ఇద్దరు, ట్రైనింగ్‌లో టీమ్‌లో ఒకరు, ట్రెజరీశాఖలో ఇద్దరు, విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్‌లో ఇద్దరు, విజిలెన్స్ ఏపీటీఎస్‌పీఎస్ ఇద్దరు, మహిళా శిశు సంక్షేమంలో నలుగురు, జిల్లా పరిషత్‌లో ఏడుగురు అవార్డులు అందుకున్నారు.

ఆకట్టుకున్న మత్స్యశాఖ స్టాల్

పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో వివిధ శాఖల స్టాల్స్



మత్స్యశాఖ స్టాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, డిప్యూటీ స్పీకర్ , ఎస్పీ

మచిలీపట్నం-టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం వివిధ శాఖల అధికారులు తమ శాఖల స్టాల్స్ ఏర్పాటు చేశారు. మత్స్యశాఖ స్టాల్ అందర్నీ ఆకట్టుకుంది. వ్యవసాయశాఖ స్టాల్‌లో సేంద్రియ ఎరువుల వాడకం, పంట సంజీవని ప్రదర్శించారు. ఉద్యాన శాఖ ఏర్పాటు చేసిన శిబిరంలో అధిక ఫలసాయం ఇచ్చిన జామకాయలు, బొప్పా యి, నిమ్మ, సొరకాయలు ప్రదర్శించారు. పశుసంవర్ధక శాఖ స్టాల్‌లో అజోలాను లైవ్ షో చేశారు. వీటిని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ త్రిపాఠి తిలకించారు. డ్వామా స్టాల్‌లో వ్యర్థ పదా ర్థాలను ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించారు. డీఆర్‌డీఏ స్టాల్‌లో చిలకలపూడి, కోన మహిళలు తమ యూనిట్లను ప్రదర్శించారు. కలంకారీ వస్త్రాలు ఇక్కడ ప్రదర్శించారు. వైద్య ఆరోగ్యశాఖ స్టాల్‌లో మహిళలు చేస్తున్న తాము చేస్తున్న సేవలను ప్రదర్శించారు. గిరిజన సంక్షేమం, బీసీ సంక్షేమం, బ్రాహ్మణ కార్పొరేషన్, గృహ నిర్మాణ శాఖ, ఇంధన వనరుల శాఖ, బ్యాంకింగ్ స్టాల్స్, గ్రామీణ నీటి సరఫరా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2 కోట్ల 50 లక్షల విలువ గల మూడు ట్రాక్టర్లను, నాలుగు ఆటోలను, నాలుగు ఇన్నోవాలను లబ్ధిదారులకు అందజేశారు.



జాతీయ జెండాను ఎగురవేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్‌వేర్ హౌసింగ్ చైర్మన్ ప్రసాద్

స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

విద్యాధరపురం : కానూరులోని ఆంధ్రప్రదేశ్ స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్ కేంద్ర కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. చైర్మన్ ప్రసాద్ మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం స్టేట్‌వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ప్రసాద్ మాట్లాడుతూ నీటి పారుదల ప్రాజెక్టులు ఎక్కువగా వుం టే రైతులకు గిడ్డంగుల అవసరం అంతగా వుంటుందన్నారు.

బుద్ధ ప్రాజెక్టుకు నిధులు మంజూరు

ఘంటసాలలో ఏర్పాటు

ఘంటసాల : ఘంటసాల జడ్పీ హైస్కూల్ పక్కనే గొర్రెపాటి రంగనాథ బాబు వ్యవసాయ క్షేత్రంలో బుద్ధ ప్రాజెక్టును నిర్మించనున్నారు. దీని నిర్మాణానికి రూ. 1.50 కోట్ల నిధులు మంజూ రయ్యాయి. ఈ మేరకు ఉత్తర్వులను పర్యాటక శాఖ డీడీ రేగుల్ల మల్లికార్జునరావు ఉప సభా పతి మండలి బుద్ధప్రసాద్, ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగ నాథ బాబులకు మంగళ వారం అందజేశారు. బుద్ధ ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని మంగళవారం ఎన్ఆర్ఐ రంగనాథబాబుతో కలసి ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పరిశీలించారు. త్వరలో కలెక్టర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు డీడీ మల్లికార్జునరావు చెప్పారు. గొర్రెపాటి విద్యా ట్రస్ట్ నిర్వాహకులు గొర్రెపాటి చంద్రశేఖర్,



స్థలాన్ని పరిశీలిస్తున్న ఉప సభాపతి బుద్ధ ప్రసాద్, రంగనాథబాబు

గొర్రెపాటి లీలాకృష్ణయ్య, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, చల్లపల్లి ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, బొడ్డపిల్లుపు బంతేజీ, కొండపల్లి రామకృష్ణ, వేమూరి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అదృష్టం లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్టు23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్నేహితులే పన్ను లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల అంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	నేనేరాజు నేనేమంత్రి
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	బొబ్బిలిసింహం
జయరామ్	జయ జానకి నాయక
కళ్యాణచక్రవర్తి	యోగి
కపర్ధి	ఫిదా
నవరంగ్	లై
నీలిమ	నేనే రాజు నేనే మంత్రి
రాజ్	జయ జానకి నాయక/నేనేరాజు నేనేమంత్రి/లై
రామ్‌గోపాల్	నేనేరాజు నేనేమంత్రి
రాజకుమారి	లై
రాఘవేంద్ర	లై
స్వర్ణప్యాలెస్	ఫిదా
శకుంతల	లై
శైలజ	లై
శ్రీనివాసమహల్	నేనేరాజు నేనేమంత్రి
స్వాతి	లై
సౌమ్య	జయ జానకి నాయక
వెంకటేశ్వరప్యాలెస్	గౌతమ్‌నంద
వెంకటస్వర్ణప్యాలెస్	నేనేరాజు నేనేమంత్రి
యువరాజ్	జయ జానకి నాయక/ నేనేరాజు నేనే మంత్రి/లై
పాయకాపురం	
రవీంద్ర సినిమాస్	జయ జానకి నాయక/నేనేరాజు నేనేమంత్రి/లై
స్వర్ణలక్ష్మి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	జయ జానకి నాయక
పటమట	
దుర్గామహల్	నేనేరాజు నేనేమంత్రి
రామకృష్ణ	ఫిదా
వినాయక్	లై
విజయలక్ష్మి (కానూరు)	లై
పోరంకి	
బాలాజీ సినీవిల్లా	లై
వెంకటకృష్ణ	నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస	జయ జానకి నాయక
కంకిపాడు	
శ్రీవిజయలక్ష్మి	లై
శ్రీచంద్ర	జయ జానకి నాయక
శ్రీరామచంద్ర	నేనేరాజు నేనేమంత్రి
గన్నవరం	
శాంతి	లై
శ్రీవెంకటేశ్వర	నేనేరాజు నేనేమంత్రి
ఇబ్రహీంపట్నం	
బాలాజీ	లై
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నేనేరాజు నేనేమంత్రి
శివకృష్ణ(కొండపల్లి)	జయ జానకి నాయక

ఊర్వశి ఐనాక్స్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్

మిరజ్ సినిమాస్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై

వైస్ర్కీన్స్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై

పీవీఆర్ సినిమాస్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా

క్యాపిటల్ సినిమాస్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా, ఎమోజీమూవీ

ఎల్ఈపీఎల్ఐనాక్స్: జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, టాయ్‌లెట్, ఫిదా

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	79, 86, 96	ఫాం ధర	74
చికెన్ విత్ స్కిన్	154	రిటైల్ ధర	88
చికెన్ స్కిన్‌లెస్	164	చికెన్ విత్ స్కిన్	123
		చికెన్ స్కిన్‌లెస్	145

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.57

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,00,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,900
వెండి (కిలో)	రూ.40,300
వెండి (10 గ్రా)	రూ.403

'కట్టుబాటు'పై కలెక్టర్ సీరియస్

● విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకోండి ● తహసీల్దార్‌కు ఆదేశం

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

మండవల్లి(కొవ్వాడలంక): కట్టుబాటుల ముసుగులో మండవల్లి మండలం కొవ్వాడలంక గ్రామంలో పెద్దల పెత్తనం అనే శీర్షికతో మంగళవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై కలెక్టర్ లక్ష్మీకాంతం స్పందించారు. ఆయన ఉదయాన్నే రెవెన్యూ అధికారులకు క్లాస్ తీసుకున్నారు. తక్షణం విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందులో భాగంగా మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మధుసూదనరావు, మండవల్లి ఎస్సై మణికుమార్‌తో సమావేశమయ్యారు. కొల్లేటిలంకలో జరిగిన సంఘటనపై ఆరా తీశారు. బాధితులు ఒక్కసారిగా 'ఆంధ్రజ్యోతి - ఏబీఎన్'ల ఎదుట మంగళవారం తమగోడును చెప్పుకున్నారు. మండవల్లి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు, కొవ్వాడలంక మాజీ ఎంపీటీసీ సభ్యుడు, కొల్లేటి సంక్షేమ సంఘంనాయకుడు, ప్రస్తుతం ఎంపీటీసీ భర్త ఘంటసాల వెంకటేశ్వరరావు ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనం తనకు సంబంధించినదేనని ముందుకువచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. తహసీల్దార్ మధుసూదనరావుకు మంగళవారం ఫిర్యాదు చేశారు. తహసీల్దార్, ఎస్సైతో చర్చించారు. ఘంటసాల వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదును తీసుకుని కేసునమోదు చేయాలని ఎస్సైని ఆదేశించారు. అనంతరం కొవ్వాడలంకలో ఎస్సై మణికుమార్, తహసీల్దార్ మధుసూదనరావు పెద్దలతో మంగళవారం మధ్యాహ్నం సమావేశమయ్యారు. అదే సమయంలో మరో బాధితుడు భూమి వివాదంలో మాజీప్రజాప్రతినిధి లింకు డ్యాంకుమెంట్స్ పేరుతో వేధింపులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదు చేశాడు. కొవ్వాడలంక మాజీ సర్పంచ్ ముంగర రాంబాబు అధికారులకు వివరించారు. గ్రామ పెద్దలపై తహసీల్దార్, ఎస్సై ఆగ్రహం వ్యక్తంచేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చర్యలు తప్పవంటూ హెచ్చరించారు.

సిటీ డైరీ

ప్రారంభోత్సవం
విషయం: మెడ్‌సిటీ ప్రారంభోత్సవం
సమయం : ఉదయం 10 గంటలకు
వేదిక : వెన్యూ ఫంక్షన్ హాల్

అవగాహన
విషయం: స్వచ్ఛ భారత్‌పై అవగాహన
సమయం: ఉదయం10.00 గంటలకు
వేదిక : విజయవాడ రైల్వేస్టేషన్

ర్యాలీ
విషయం: విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల భారీ ర్యాలీ
సమయం: ఉదయం10.00 గంటలకు
వేదిక : రైల్వేస్టేషన్ నుంచి అలంకార్ సెంటర్ వరకు

ప్రతిష్ఠ
విషయం: విగ్రహ ప్రతిష్ఠ
సమయం : ఉదయం 8.58 నిముషాలకు
వేదిక : గంగానమ్మ గుడి, ప్రియదర్శిని కాలనీ, 28వ డివిజన్



అనాథ పిల్లలతో వై స్ర్కీన్స్ అధినేత యార్లగడ్డ రత్నకుమార్

'ధరిణి హోం' బాధ్యత వైస్ర్కీన్స్‌దే

అధినేత రత్నకుమార్

విజయవాడ: ప్రముఖ వ్యాపారసంస్థ వై స్ర్కీన్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సరికొత్త రీతిలో జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తాడేపల్లిలో ధరిణి చిల్డ్రన్స్ హోంలో ఉంటున్న పిల్లల బాధ్యతలను వై స్ర్కీన్స్ స్వీకరించింది. ఈ మేరకు ధరిణి సంస్థతో వైస్ర్కీన్స్ అధినేత రత్నకుమార్ మాట్లాడారు. 70వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడ వైస్ర్కీన్స్ కార్యాలయంలో ఈ మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనాథ బాలలందరినీ వై స్ర్కీన్స్ కార్యాలయానికి తీసుకుని వచ్చి వారి బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం పిల్లలతో వై స్ర్కీన్స్ అధినేత రత్నకుమార్ మాట్లాడారు. నిరుద్యోగ యువతకు ఉపాధి, కొత్త వ్యాపార వేత్తలకు అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్రారంభించిన వైస్ర్కీన్స్ మాతృసంస్థ ఏపీ ఐఎంఎస్ మొదటి నుంచి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటుందని రత్నకుమార్ తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు అనాథ బాలలను అక్కున చేర్చుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ప్రకటించారు. వై స్ర్కీన్స్ సంస్థ ఉద్యోగులు కూడా తమ వంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నారని తెలిపారు. వారందరికీ రత్నకుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరిణి చిల్డ్రన్స్ హోం ప్రెసిడెంట్ ధరిణి రాజశేఖర్ రెడ్డి, అనాథ బాలలు, ఉద్యోగులు, పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముంజులూరి కృష్ణకుమారి

స్వాతంత్ర్య స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి

ముంజులూరి కృష్ణకుమారి

విజయవాడ కల్చరల్: స్వాతంత్ర్య పోరాటంలో లక్షలాది మంది పాల్గొని ప్రాణత్యాగాలు చేశారని, వారు అందించిన స్వాతంత్ర్య స్ఫూర్తిని నేటి తరం యువత అందిపుచ్చుకోవాలని ఆకాశవాణి పూర్వ సంచాలకులు ముంజులూరి కృష్ణకుమారి అన్నారు. మొగల్రాజపురంలోని మధుమాలక్ష్మి చాంబర్స్‌లోని విజయవాడ కల్చరల్ సెంటర్‌లో విజయవాడ బుద్ధవిహార్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'స్వాతంత్ర్యానికి ముందు రోజు' అన్న డాక్యుమెంటరీ వీడియో ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. 1947 ఆగస్టు 14న జరిగిన నాటకీయ, ఉత్కంఠ భరిత, చారిత్రాత్మక సంఘటనలను ఈ ప్రదర్శన అద్దం పట్టిందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ళ నారాయణరావు, కల్చరల్ సెంటర్ సీఈవో ఈమని శివనాగిరెడ్డి, బుద్ధ విహార్ కార్యదర్శి శుభాకర్ మేడసాని, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ వెన్నా వల్లభరావు, మీనాక్షి క్రాఫ్ట్ చైర్‌పర్సన్ కె.మీనాక్షి పాల్గొన్నారు. ఆట్లూరి లవకుమార్ పర్యవేక్షణలో గాయకులు షానావాస్, రియాజ్, తస్లీన్, ప్రజ్ఞల సంగీత విభావరి ప్రేక్షకులు రంజింపజేసింది.



గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఆర్‌ఎం ధనుంజయ్, దివ్యాంగుల ప్రదర్శన

అంకిత భావంతో కృషి

రైల్వే మినీ స్టేడియంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

రైల్వేస్టేషన్: స్వాతంత్ర్య ఉద్యమంలో భారతీయ రైల్వే చిరస్మరణీయమైన పాత్రను పోషించిందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. విజయవాడ రైల్వే డివిజన్ ఆధ్వర్యంలో 70వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని రైల్వే మినీ స్టేడియంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ ఆర్.ధనుంజయ్, జీఎం వినోద్‌కుమార్ యాదవ్ సందేశాన్ని చదివి వినిపించారు. ప్రయాణికుల ఆకాంక్షలు నెరవేర్చటానికి రైల్వేశాఖ అంకిత భావంతో కృషి చేస్తోందని తెలిపారు. సౌకర్యాల కల్పనకు రూ. 67.77 కోట్లను కేటాయించామని ఇప్పటి వరకు 21.79 కోట్లను ఖర్చు చేసి, రైల్వే స్టేషన్‌లలో సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జోన్ స్థూల ఆదాయం రూ. 4,320 కోట్లకు చేరి, గత ఏడాది కంటే 11.9 వృద్ధి సాధించిందని తెలిపారు. రైల్వే రక్షక దళం కవాతు, రైల్వే పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



రైల్వే పాఠశాల విద్యార్థుల ఆటా, పాటా

ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం వేణుగోపాల్, సీనియర్ డీఎస్‌సి గాంధీ, సీనియర్ డీసీఎం షఫాలీ, సీనియర్ డీపీవో నెహెమియా, రైల్వే మహిళా సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ మోహనరావు

ప్రయాణికుల భద్రతే లక్ష్యం

రైల్వే ఎస్పీ కె.వి.మోహనరావు

రైల్వేస్టేషన్: ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా పని చేయాలని... విజయవాడ రైల్వే ఎస్పీ కె.వి.మోహనరావు పోలీసు సిబ్బందికి సూచించారు. 70వ స్వాతంత్ర్య దినోత్సవం ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగింది. సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ మోహనరావు విధి నిర్వహణ పట్ల ఎంత జాగ్రత్తగా ఉండాలో సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్తిబాబు, సీఐలు రత్నరాజు, శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న రైల్వే అధికారులు

డీఆర్‌ఎం కప్

వాలీబాల్ విజేత ఇంజనీరింగ్ జట్టు

లబ్బీపేట స్పోర్ట్స్: విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరుగుతున్న డీఆర్‌ఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్‌లో ఇంజనీరింగ్ జట్టు విజయం సాధించి ట్రోఫీని గెలుచుకుంది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో మంగళవారం ఫైనల్స్ జరిగాయి. ఈ ఫైనల్స్‌లో ఇంజనీరింగ్ జట్టు 19-25, 25-21, 15-12 తేడాతో మెకానికల్ (సిఅండ్‌డబ్ల్యూ) పై విజయం సాధించింది. ఇంజనీరింగ్ జట్టులో ఎం.గురుమూర్తి, కె.రాజేష్‌లు అద్భుతమైన ఆట తీరు ప్రదర్శించగా మెకానికల్ జట్టులో రామారావు ప్రతిభ కనబరిచారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డివిజనల్ రైల్వే మేనేజర్ ఆర్.ధనుంజయ్, అడిషనల్ డివిజనల్ రైల్వేమేనేజర్ ఎస్.వేణుగోపాలరావు, సీనియర్ డివిజనల్ సెక్యూరిటి కమిషనర్ (ఆర్‌పిఎఫ్) ఎస్.ఆర్.గాంధీ, చీఫ్ స్టాఫ్ అండ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ ఎన్.అర్జునరావులు విజేత ఇంజనీరింగ్ జట్టుకు, రన్నర్‌గా నిలిచిన మెకానికల్ జట్టుకు మూడో స్థానంలో నిలిచిన డిఎల్‌ఎస్ జట్టుకు బహుమతులు అందజేశారు.




రాజీవ్ పార్కులో మ్యూజికల్ ఫౌంటెయిన్ ట్రయల్ సక్సెస్


(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

రాజీవ్‌గాంధీ పార్కులో కార్పొరేషన్ ఏర్పాటుచేసిన మ్యూజికల్ ఫౌంటెయిన్ ట్రయల్ రన్ విజయవంతమైంది. కోట్లాది రూపాయల వ్యయంతో ఉద్యానశాఖ నేతృత్వంలో కొద్ది రోజులుగా జరుగుతున్న ఫౌంటెయిన్ పనులు ఓ కొలిక్కి వచ్చాయి. దీనిని ప్రారంభించే ముందుగా మంగళవారం మధ్యాహ్నం ఒకసారి, రాత్రి మరోసారి ట్రయల్ వేశారు.





















స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరుపతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ప్రోత్సాహక అవార్డు స్వీకరిస్తున్న జిల్లా ఏసీబీ డీఎస్పి ఎస్.వి.వి.ప్రసాదరావు

● పతకాలు అందుకుంటున్న అధికారులు, సిబ్బంది



సీపీ గౌతమ్ సవాంగ్ నుంచి పతకాలు అందుకుంటున్న జె.రవిబాబు (పీసీ, ట్రాన్స్‌కో విజిలెన్స్), ఎ.ఎలియా (ఏఆర్‌హెచ్‌సీ, కార్), ఎ.వి.వి.మాధరావు (ఏఆర్‌ఎస్‌ఐ, కార్), ఎన్.తిరుమలరావు (సీసీఎస్ పీసీ), ఎం.విజయ లక్ష్మి (హెచ్‌సీ, ఎస్.ఎన్.పురం), జి.ఎస్ బాబాజీ (హెచ్‌సీ, ఎస్.ఎన్.పురం), ఆర్.కృష్ణకుమారి (ఏఎస్సై, పెనమలూరు),ఎం.వీరయ్య (ఏఆర్‌ఎస్సై, ట్రాఫిక్),ఆయూబ్ ఖాన్ (ఏఎస్సై) (ఎడమ నుంచి కుడికి)





(ఎడమ నుంచి కుడికి) ఎస్.రామారావు (ఏఆర్ ఎస్సై), బి.గుణరాము (సీఐ స్పెషల్‌బ్రాంచ్), ఎం.డి.అజ్మతుల్లా (ఆర్ఐ ఏఆర్),పి.సత్యానందం (సీఐ సైబర్‌సెల్), బి.లక్ష్మణరావు (ఏఆర్ హెచ్‌సీ), వి.శ్రీనివాస్ (ట్రాఫిక్ పీసీ), డి.శ్రావణ్‌కుమార్ (ఏసీపీ), వి.విజయ్ భాస్కర్ (ఏసీపీ)

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

● ఆకట్టుకున్న 'బాలల వెట్టిచాకిరి'

ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్ : సమాజంలో ఎన్నో పరిణామాలు... ఇంకెన్నో మార్పులు... అన్నింటినీ తమ ప్రతిభలో చూపించారు చిన్నారులు. పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో దేశభక్తిని ఉప్పొంగించారు. త్రివర్ణ పతాకాలను పట్టుకుని 'విశ్వ తిరంగా ప్యారా' అంటూ పాటలు పాడారు. నృత్యాలకు విన్యాసాలు జోడించి జయహో అనిపించుకున్నారు. గన్నవరం కేర్ అండ్ షేర్ చిన్నారులు హిందుస్థానీ దేశభక్తి నృత్యప్రదర్శన చేశారు. భవానీపురం నృత్య కళా నిలయం చిన్నారులు చేసిన బంజారా నృత్యప్రదర్శన అబ్బుర పరచింది. గుంటూరు జిల్లా కాజాకు చెందిన కేవీసీ ఆమోదిని హోం ఫర్ గర్ల్స్ బాలికలు ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది.

ఇబ్రహీపట్నం అన్నమ్మ ఎడ్యుకేషన్ సొసైటీ బధిర చిన్నారులు జయహో... జయహో... నృత్యప్రదర్శన అలరించింది. సమాజంలో బాలలపై జరుగుతున్న దారుణాలు, వేధింపులు, వెట్టిచాకిరిపై ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ చిన్నారుల ప్రదర్శన ప్రస్తుత పరిణామాలను కళ్లకు కట్టింది. సిద్ధార్థ మహిళా విద్యార్థులు చేసిన జానపద నృత్యం ప్రేక్షకులను కదిలించింది.



విభిన్న ప్రతిభావంతుల నృత్యప్రదర్శన

○ రైల్వేలో..





○ వీఎంసీలో...







ప్రశంసా పత్రాలు అందుకుంటున్న అధికారులు, సిబ్బంది



(ఎడమ నుంచి కుడికి) సీపీ గౌతమ్ సవాంగ్ నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న ఎస్సైలు వరప్రసాద్, జె.ఆర్.కె.హనీష్‌బాబు, జి.గురుప్రకాశ్, ఎం.వెంకటరమణ, ట్రాఫిక్ సీఐ జి.సురేష్‌బాబు, ఆర్ఐ ఆర్.రాజేంద్ర, ఎస్సైలు వి.మహేష్, నరసింహరావు, ఎన్.మురళీకృష్ణ, నాగశ్రీనివాస్, మోహన్ కుమార్, జె.వెంకటరమణ, కె.వి.డి.మల్లేశ్వరి, సీఐలు గుణరాము, ఎ.ప్రసాద కుమార్,



సీఐలు పవన్‌కుమార్‌రెడ్డి, సహేరున్నీసా, కె.శ్రీధర్‌కుమార్ ఎస్సైలు ఎం.డి.షరీఫ్, రవీంద్రబాబు, మోహన్‌కుమార్, టి.రామకృష్ణ , సహాయ కమిషనర్లు జి.రామకృష్ణ, రమేష్‌బాబు, ప్రకాష్‌బాబు, వి.వి.నాయుడు, శ్రావణ్‌కుమార్, వి.ఎస్.ఎన్.వర్మ, శ్రావణి

ఉత్తమ పౌరులు



ఎంసీ దాసు, డాక్టర్ రామకృష్ణ, బి.రామకోటేశ్వరరావు, డాక్టర్ కీర్తి,సుభాష్‌చంద్రబోస్, ఎస్.నాగరాజు, సజ్జన్ కుమార్ మాన్, పి.మహేష్ కుమార్, హరిలీలా ప్రసాద్, అబ్దుల్ మతీన్, సతీష్‌బాబు, సత్యనారాయణ, సునీల , శివరామప్రసాద్

టీడీపీ ఉంగుటూరు మండల సమావేశం నేడు

ఉంగుటూరు: టీడీపీ మండల సమావేశం బుధవారం ఉంగుటూరులో నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు గుండె రవికుమార్ తెలిపారు. స్థానిక విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటలకు ఎమ్మెల్యే వంశీ స్వగృహం నందు సమావేశం జరుగుతుందన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అనుబంధ సంస్థల అధ్యక్షులు తప్పక హాజరు కావాలని కోరారు. పార్టీ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నట్లు రవికుమార్ తెలిపారు.


గన్నవరం టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వంశీ


గన్నవరం నర్సింగ్ కళాశాలలో


గన్నవరం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ కవిత


ఉంగుటూరులో ఎంపీపీ ఇందిర

అందరికీ స్వాతంత్ర్య ఫలాలు

● స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్


విజయవాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో..

గన్నవరం: అందరికీ స్వాతంత్ర్య ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మాజీ జడ్పీ ఛైర్మన్ కడియాల రాఘవరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవటం గర్వించదగ్గ విషయమన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు పి. సురేష్, ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు, పాలడుగు నాని మన్నే సుందరరావు, కలాం, కృష్ణ, జ్ఞానేంద్ర, నర్రా మాలతి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీధర్‌కుమార్ జెండా ఎగురవేశారు. జడ్పీ బాలుర హైస్కూల్‌లో జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పట్రా కవిత జెండా ఎగురవేశారు. ఎంపీడీవో వై.ఇందిర ప్రియదర్శినీ పాల్గొన్నారు. గ్రంథాలయంలో అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నర్రా సీతారామరావు జెండా ఎగురవేశారు. అధికారి నాగరాజు పాల్గొన్నారు. స్పందన దివ్యాంగుల, స్రవంతి, మల్లిఖార్జున, రవీంద్ర భారతి హైస్కూల్స్‌లో వేడుకలు జరిపారు.

చిన అవుటపల్లిలో...

చిన అవుటపల్లి శోభనాద్రి సిద్ధార్థ నర్సింగ్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిధిగా కళాశాల కన్వీనర్ వీరపనేని శశికళ పాల్గొన్నారు. ఎంతో మంది ప్రాణత్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అని వివరించారు. ప్రిన్సిపాల్స్ మమత, మేరీ, పాల్గొన్నారు. పుణ్య చారిటీస్ స్వాతంత్ర్య సమరయోధుడు జాలాది వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. చారిటీస్ కార్యదర్శి జెవిబి కుమార్, కాట్రగడ్డ రవీందర్, గన్నె వెంకట్రావు పాల్గొన్నారు. ముస్తాబాద నవభారత్ హైస్కూల్‌లో వేడుకలు నిర్వహించారు. పీఎసీఎస్ అధ్యక్షుడు మేచినేని బాబు, ప్రిన్సిపాల్ జాకీరా, షేక్ ఇమాం పాల్గొన్నారు. అలాగే అన్ని ప్రభుత్వం, ప్రయివేటు కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

హనుమాన్‌జంక్షన్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను హనుమాన్‌జంక్షన్‌లో ప్రజలు ఘనం గా జరుపుకున్నారు. బాపులపాడు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కాకాని అరుణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఇక్కడ జరిగిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు సుంకర సుభాష్‌చంద్రబోస్, కార్యదర్శి కలపాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్‌పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పి.విజయ్ కుమార్ జెండా ఎగురవేయగా బాపులపాడు హైస్కూల్లో జడ్పీటీసీ సభ్యురాలు కైలే జ్ఞానమణి జెండా ఎగురవేశారు.

భారతి విద్యాభవన్ విద్యా సంస్థలో కరస్పాం డెంట్ కేతినీడి జైనేంద్రకుమార్, చైతన్య టెక్నో స్కూల్లో లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వీరమాచి నేని రామబ్రహ్మం, లయన్స్‌క్లబ్‌లో మూల్పూరి సురేంద్రకుమార్, ఆదిత్య బధిరుల పాఠశాలలో మానవతాసంస్థ ఛైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు, సీతామహాలక్ష్మి ప్రజావైద్యశాల డాక్టర్ దుట్టా రామచంద్రరావు, జడ్పీటీసీ సభ్యురాలు కైలే జ్ఞానమణి, ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎస్సై విజయ్‌కుమార్, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

బాపులపాడు మండలంలో

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పంచాయతీ కార్యాలయాల్లోనూ, కో-ఆపరేటివ్ సొసైటీల్లోనూ తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లో మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. రంగన్నగూడెం గ్రామంలో ఎఫెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ళ వెంకటగోపాలకృష్ణ, పంచాయతీ కార్యాలయంలో కో-ఆపరేటివ్ సొసైటీ భవనంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వీరవల్లిలోని సొసైటీ భవనంలో, పోలీస్ స్టేషన్‌లోనూ జాతీయ జెండాను సొసైటీ అధ్యక్షుడు లంకా సురేంద్ర మోహనబెనర్జీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులతో పాటు విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

విజయవాడ రూరల్ మండలంలో..

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండల వ్యాప్తంగా స్వాత్రంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో, పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.మధనమోహనరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీడీవో ఆఫీసులో ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు పతాకాన్ని ఎగురవేశారు. నున్నలో సర్పంచ్ కర్రి విజయ్‌కుమార్ ఎగురవేయగా, వైస్ ఎంపీపీ జీతం శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు తాడంకి రాజారావు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు. పాతపాడు, నైనవరం, అంబాపురం గ్రామాల్లో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. హైస్కూల్లో లయన్స్ క్లబ్ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రవీంద్ర భారతి, చైతన్య, కెనడీ పాఠశాలల్లో కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నకుమారి, కరస్పాండెంట్ సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కె.తాడేపల్లి, జక్కంపూడిల్లో

కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. కె.తాడేపల్లి హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఇ.జ్యోతి, ఉపసర్పంచ్ దొంతగాని వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు కె.రవికుమార్, ఎస్ఎంసీ ఛైర్మన్ పామర్తి శివ పాల్గొన్నారు.

జక్కంపూడి కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్ర మానికి ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ పాఠశాలకు నిర్మలా హైస్కూ ల్ పూర్వ విద్యార్థులు రూ. 30 వేలు విలువ చేసే 20 కుర్చీలు, మైక్, సౌండ్ బాక్సులు అందజేశారు.హెచ్ఎం కృష్ణయ్య, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.


బాపులపాడు పంచాయతీ కార్యాలయంలో..

మహనీయుల ఆశయాలు మార్గదర్శకం

ఉంగుటూరు: మహనీయుల ఆశయాలు నేటి తరం యువతకు మార్గదర్శకం కావాలని ఎంపీపీ గుదె ఇందిర అన్నారు. ఉంగుటూరు మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జెండా వందనం కార్యక్రమంలో ఎంపీపీ ఇందిర పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సుబ్రమణ్యం, ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పంచాయతీ, పాఠశాలల్లో, అంగన్‌వాడీల్లో జాతీయ జెండా ఎగరవేశారు.


రూరల్ రవీంద్ర భారతి పాఠశాలలో


కె.తాడేపల్లి హైస్కూల్‌లో ..


మొక్కలు నాటుతున్న నున్న కెనడీ విద్యార్థులు


జంక్షన్ సీతామహాలక్ష్మి ప్రజా వైద్యశాలలో


జంక్షన్ ఆదిత్య బధిరుల పాఠశాలలో..

పురవీధుల్లో మరియమాత గ్రామోత్సవం

నున్న (విజయవాడ రూరల్): నున్న శివారు బోడపాడులో మరియమాత మోక్షారోహణ పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామపురవీధుల్లో మరియమాతను ఊరేగించారు. నున్న,బోడపాడు ఆర్‌సీఎం చర్చిల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. సర్పంచ్ కర్రె విజయకుమార్, ఎంపీటీసీ సభ్యుడు రాజారావు పాల్గొన్నారు.


గ్రామోత్సవంలో మరియమాత

ఉత్తమ సేవలకు పురస్కారం

హనుమాన్‌జంక్షన్: హనుమాన్‌జంక్షన్‌కు చెందిన న్యాయవాది అరిగెల రాజాకు ఉత్తమ పౌరుడి ప్రశంసాపత్రాన్ని విజయవాడ సీపీ గౌతమ్‌సవాంగ్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అందజేశారు. గత రెండేళ్లుగా విజయవాడ నగరంలో కాల్‌మనీ కేసులు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన కేసుల్లో పోలీస్‌శాఖకు అరిగెలరాజా సేవలు అందించారు. కేసుల పరిష్కారంలో సహకరించారు.

బాధ్యత కలిగిన పౌరుడిగా సేవలందించినందుకుగాను రాజాకు గౌతమ్‌సవాంగ్ ప్రశంసాపత్రం అందించారు. ఈ సందర్భంగా అరిగెల రాజాను జంక్షన్ ప్రముఖుడు సుంకర సుభాష్ చంద్రబోస్ అభినందించారు.

ఎంపీడీవో శివప్రసాద్‌కు..

ఉంగుటూరు: స్థానిక ఎంపీడీవో శివప్రసాద్ ఉత్తమ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అవార్డును అందుకున్నారు. మంగళవారం మచిలీపట్నంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ లక్ష్మీకాంతం సమక్షంలో మంత్రులు కొల్లు రవీంద్ర, యనమల రామకృష్ణుడు, డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, ఎంపీ కొనకళ్ల నారాయణ, జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, చేతులు మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో ముందుకు తీసుకువెళ్లినందుకు తనకు ఈ అరుదైన పురస్కారం లభించిందని ఎంపీడీవో తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఈవోపీఆర్డీ ఐఎస్ జాన్సన్‌కు..

గన్నవరం: మండల ఈవోపీఆర్డీ ఐఎస్ జాన్సన్‌కు ఉత్తమ పురస్కారాన్ని మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదు గా బుధవారం అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం అందజేసే ఉత్తమ అవార్డును జాన్సన్ అందుకున్నారు. ఎంపీపీ ప ట్రా కవిత, ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని, వైస్ ఎంపీపీ గొంది పరందామయ్య, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు అభినందనలు తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు టి.విజయసారధి, ఆర్ శ్రీనివాసరావు, జిఎస్ సాయిబాబు, మౌనిక, ఉమామహేశ్వరరావు, కొడాలి శ్రీనివాసరావులు ప్రత్యేకంగా అభినందించారు.

ఏసీపీ విజయ భాస్కర్‌కు..

ఏసీపీ విజయ భాస్కర్‌కు ప్రతిష్ఠాత్మకమైన ఇండి యన్ పోలీస్ మెడల్, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవ పురస్కారాలకు ఎంపికయ్యారు. మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పోలీస్ కమిషనర్ గౌతమ్‌సవాంగ్ చేతుల మీదుగా పురస్కారాలను అందుకున్నారు.

గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌చార్జి సీఐగా పని చేస్తున్న కె. శ్రీధర్‌కుమార్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఎస్సైలు సత్య శ్రీనివాస్, రవిచంద్ర, సుబ్రమణ్యం, హెడ్ కానిస్టేబుల్ ఇక్బాల్, రైటర్ శంకర్‌రెడ్డి సిబ్బంది అభినందనలు తెలిపారు.


పురస్కారం అందుకుంటున్న అడ్వకేట్ రాజా


పురస్కారం అందుకుంటున్న ఎంపీడీవో ప్రసాద్


మంత్రి రవీంద్ర నుంచి పురస్కారం అందుకుంటున్న జాన్సన్

రైతు శిక్షణ కేంద్రం శంకుస్థాపన నేడు

నున్న (విజయవాడ రూరల్) : రైతులకు సౌకర్యంగా ఉండేందుకు నున్నలో రూ. 1.05 కోట్ల వ్యయంతో గోదాము, రైతు శిక్షణ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు నున్న సహకార సొసైటీ అధ్యక్షుడు పోలారెడ్డి సాంబిరెడ్డి తెలిపారు. నిర్మాణ పనులకు ఈ నెల 16న శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రూ. 55 లక్షలు సంఘ బిల్డింగ్ నిధులు, మరో రూ. 50 లక్షలు జిల్లా సహకార సంఘం రుణంగా అందిస్తోందన్నారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ నిర్వహిస్తుండగా, ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఆయన వివరించారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షుడు డిల్లీ వెంకటేశ్వరరావు, డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

సీఎం బాబుకు కాపు నేతల కృతజ్ఞతలు

హనుమాన్‌జంక్షన్: కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలవారికి విద్య, ఉద్యోగపరంగా రిజర్వేషన్లు కల్పించటానికి సంసిద్ధత వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు అఖిల భారత కాపు సమాఖ్య గన్నవరం నియోజకవర్గ అధ్యక్షుడు అల్లంశెట్టి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ మంజునాథ కమిషన్ రిపోర్టు వెంటనే ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరినందుకు గాను ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే కాపుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేశారని, అలాగే విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం చేసే పేదకాపు విద్యార్థులకు ఆర్థికసాయం అందించేందుకు ముఖ్యమంత్రి తీసుకున్న చర్యలు కాపుకులానికి ఎంతో మేలుచేస్తున్నాయని పేర్కొన్నారు. రిజర్వేషన్ కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉపముఖ్యమంత్రి చినరాజప్ప, కళావెంకట్రావు, పి.నారాయణ, ఘంటాశ్రీనివాసరావు, చలమలశెట్టి రామానుజయలకు కూడా ధన్యవాదాలు తెలిపారు.


ఆర్థికసాయం అందిస్తున్న మోహన్ దంపతులు

ఆశాజ్యోతి, ఆదిత్య పాఠశాలలకు వితరణ

హనుమాన్‌జంక్షన్ రూరల్: హనుమాన్‌జంక్షన్‌లోని ఆశాజ్యోతి వికలాంగుల ఆశ్రమం ఆదిత్య బధిరుల పాఠశాలకు బాపులపాడు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బొబ్బా బాలరత్న రామ్మోహన్, పార్వతి దంపతులు ఆర్థిక సాయాన్ని అందించారు. మంగళవారం రెండు సంస్థల్లోనూ నగదును నిర్వాహకులకు అందించారు. ఎన్‌ఆర్‌ఐలు సత్య, సిరి పేరిట వారి తల్లిదండ్రులు రామ్మోహన్, పార్వతులు ఆర్థికసాయాన్ని అందించారు. ఆశాజ్యోతి వికలాంగుల ఆశ్రమానికి రూ.పదివేలు, ఆదిత్య బధిరుల పాఠశాలకు రూ.ఐదువేలు ఆర్థిక సాయాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు, నూకల వీరరాఘవరావు, సత్యనారాయణ, ఆదిత్యబధిరుల పాఠశాల నిర్వాహకులు ఆకుల వెంకటరమణ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.


పోలీసుల అదుపులో మద్యం విక్రేతలు

అనధికార మద్యం విక్రేతల పట్టివేత

గన్నవరం : మండలంలోని పలు గ్రామాల్లో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నవారి పై దాడులు జరిపి పలువురిని ఎక్సైజ్ సీఐ జి.పాండురంగారావు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 45 మద్యం సీసాలను స్వాధీన పరచుకున్నారు. మంగళవారం బుద్ధవరం, చిక్కవరం గ్రామాల్లో మద్యం అమ్మకాలు సాగిస్తున్న సురేష్, ఆంజనేయులు, రామయ్యపై ఫిర్యాదు రావటంతో సిబ్బంది దాడి చేసి పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. వీరపనేనిగూడెం మద్యం షాపు పక్కనే ఉన్న రూమ్‌లో నాలుగు కేసుల మద్యాన్ని స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. ఎస్సైలు సత్యవాణి, హనీఫ్ బాబు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దోహదపడాలి

ఉప్పులూరు (కంకిపాడు): విద్యాభివృద్ధికి ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని టీడీపీ జిల్లా నాయకుడు అన్నే ధనరామకోటేశ్వరరావు అన్నారు. ఉప్పులూరు పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఆయన డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

సూరంపల్లి(గన్నవరం) : మండల పరిధిలోని సూరంపల్లిలో ఎన్ఆర్ ఈజీఎస్, పంచాయతీ సంయుక్త నిధులు రూ.మూడు లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డు పనులను సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. గ్రామాన్ని ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పరుస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వంతో పాటు దాతలు కూడా సహకరిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి నామేశ్వరరావు, వార్డు సభ్యులు రామెళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.


పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ కోటేశ్వరరావు

ఘనంగా మరియమాత మోక్షా రోహణ

కొండపావులూరు(గన్నవరం) : మండల పరిధిలోని కొండపావులూరు ఆర్సీఎం చర్చిలో మంగళవారం మరియమాత మోక్షా రోహణ పండుగను ఘనంగా నిర్వహించారు. విచారణ గురువులు పోలిమెట్ల థామస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పండుగలో సమిష్టి దివ్యబలి పూజను ముస్తాబాద విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ గంగోలు భాస్కర్ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి భాస్కర్ సందేశమిస్తూ మరియమాతను ఆరాధించిన వారికి సకల సౌభాగ్యాలు చేకూరతాయన్నారు. మరియదళం సభ్యులు గీతాలు ఆలపించారు. రాత్రి తేరు ఊరేగింపు నిర్వహించారు. విచారణ భక్తులు తుమ్మల రాయప్ప, ఆనందయ్య, జోసఫ్, డేవిడ్ రాజ్ పాల్గొన్నారు.


సమిష్టి బలిపూజ చేస్తున్న గురువులు

రైతు ఆత్మహత్యలు అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

కంకిపాడు: రైతుల ఆత్మహత్యలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం య్యాయని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాగంటి హరిబాబు అన్నారు. స్థానిక మండేపూడి నాగభూషణ్‌రెడ్డి భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పామర్రులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మినుము కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. నిబంధనల పేరుతో కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపడం ద్వారా కాలయాపన చేయకుండా మిర్చికి ప్రకటించిన విధంగానే మినుముకు కూడా రూ.2 వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని కోరారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పంచకర్ల రంగారావు, నాయకులు వి.శివశంకర్, వేమూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో టమాటా, ఉల్లి విక్రయాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఉయ్యూరు: రైతు బజార్‌లో టమాటా, ఉల్లిపాయల విక్రయాన్ని మంగళవారం తిరిగి ప్రారంభించారు. ధరలు పెరిగిన నేపథ్యంలో రైతు బజార్‌లో నిర్ణయించిన ధరకు అమ్మి నష్టపోతున్నామని స్టాల్స్ నిర్వాహకులు వీటి విక్రయాలు నిలిపి వేశారు. రైతుబజార్‌లో టమాటాలు, ఉల్లి కొరత శీర్షికన ఆంధ్రజ్యోతిలో మంగళవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రైతు బజార్‌లో నిర్ణయించిన ధరకు తగినట్లుగా టమాటాలు, ఉల్లిపాయలను విక్రయించేలా చర్యలు తీసుకున్నారు.


పెనమలూరు మండల కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కనకదుర్గ


కానూరులో జరిగిన వేడుకల్లో పాల్గొన్న అన్నే శివనాగేశ్వరరావు


కంకిపాడులో గౌరవ వందనం చేస్తున్న ఎంపీపీ రాజా, జడ్పీటీసీ సభ్యుడు ప్రసాద్

త్రివర్ణ పతాక రెపరెపలు

పెనమలూరు: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పోరంకి జడ్పీ హైస్కూల్‌లో మంచినేని ట్రస్ట్ చైర్మన్ మంచినేని పరమేష్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో మహనీయులు చూపిన బాటలో ప్రజలు నడవాలన్నారు. 15 మంది తొమ్మిదో తరగతి విద్యార్థినులకు ట్రస్ట్ తరపున సైకిళ్లు పంపిణీ చేశారు. గంగూరు ఈఎస్ఐ స్కూల్‌లో 50 మంది పిల్లలకు బ్యాగ్స్, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయం, పీహెచ్‌సీ, పోలీస్ స్టేషన్, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు జెండా వందనం చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో చిన్నారులు నృత్యాలతో అలరించారు.

కమ్మవారి సేవా సమితి - గ్రేటర్ విజయవాడ వారి ఆధ్వర్యంలో పెనమలూరులోని విద్యాలయ ఉచిత బాలికల వసతి గృహంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని సీనియర్ సిటీజన్ సూరపనేని సురేంద్ర ప్రసాద్ ఆవిష్కరించి, జెండాలో మూడు రంగులు, అశోక చక్రం విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో కమ్మవారి సేవా సమితి కార్యవర్గ సభ్యులు తాతినేని విద్యాసాగర్, కిలారు ఫణిప్రసాద్, దాసరి హరికృష్ణ, ముత్తవరపు శివరామకృష్ణ, లింగమనేని శివరామప్రసాద్, సూరపనేని కృష్ణారావు, కోనేరు రామారావు, గుమ్మడి రామకృష్ణ పాల్గొన్నారు.

కానూరు (పెనమలూరు రూరల్): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. కృష్ణా నగర్ ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు దోనేపూడి రవికిరణ్ జెండా ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ లతీఫ్, హెచ్‌ఎం నజీర్ బాషా, ఎంపీటీసీ సభ్యుడు కణజం వెంకటేశ్వరరావు, నాయకులు వేగే పూర్ణచంద్రరావు, బన్ని తదితరులు పాల్గొన్నారు. కానూరు ప్రధాన రహదారి పక్కన బాడీలైన్ జిమ్ వద్ద అన్నే రామ తులసీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అన్నే శివనాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. బాడీలైన్ జిమ్ సభ్యులు పాల్గొన్నారు. నవతా ట్రాన్స్‌పోర్టు రోడ్డులోని కేసీపీ సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ పాఠశాలలో మా జీ సర్పంచ్ అన్నే వేణుగోపాలకృష్ణ మూర్తి జెండా ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ కె.భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఉయ్యూరు పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన

కంకిపాడు: మండలంలోని వివిధ గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గొడవర్రు ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్య క్రమంలో ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ హాజరై జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ కోనేరు భాను ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షుడు యలమంచిలి మధుర మోహనబాబు, ఎంఈవో కనకమహాలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు యార్లగడ్డ బోసు, టీడీపీ నాయకుడు నాగరాజు పాల్గొన్నారు. టీడీపీ మండల కార్యాలయంలో జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ దేవినేని రాజా, వైస్ ఎంపీపీ కొండవీటి శ్రీనివాసరావు, సీహెచ్‌సీ చైర్మన్ యలమంచిలి కిషోర్‌బాబు, పార్టీ నాయకులు అన్నే రామారావు, చిలకపూడి సత్యనారాయణ, చలవాది రాజా, బాయినేని కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దేవినేని రాజా జాతీయ జెండాను ఆవిష్కరించారు. జడ్పీటీసీ సభ్యుడు గొంది, వైస్ ఎంపీపీ కొండవీటి, ఎంపీటీసీ సభ్యుడు కొండా నాగేశ్వరరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో వేమూరి వెంకట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పెనమలూరు మార్కెట్ యార్డ్‌లో ఏఎంసీ చైర్మన్ కొణతం సుబ్రహ్మణ్యం జెండా ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ కంచర్ల వీరాంజనేయులు, డైరెక్టర్లు నాని, మారం అయోధ్య రామారావు, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు. రైతు బజారులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి కరుణాకర్, సిబ్బంది సికిందర్, సుబ్ర హ్మణ్యం పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మూడు సింహాల బొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ చాట్ల విలాసరావు, రాష్ట్ర కార్యదర్శి షేక్ చిన్నా, పార్టీ మండల అధ్యక్షుడు శనగల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పునాదిపాడు ఎస్సీ కాలనీలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎస్సై హనీష్ బాబు జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ జంపని వెంకటేశ్వరరావు, జంపాన వినోద్‌కుమార్, తంగిరాల భాను, మట్టా రవి, కృష్ణ రాజ్, బొడ్డు శ్రీను పాల్గొన్నారు. కంకిపాడు లాకు రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంపీటీసీ సభ్యుడు కొండా నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. పునాదిపాడు, కుందేరు, మద్దూరు జడ్పీ హైస్కూళ్లలో జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామకృష్ణ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు బొమ్మా రెడ్డి ఉదయకుమార్, జంపని వెంకటేశ్వరరావు, వల్లె నరసింహారావు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉయ్యూరు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు కార్యాలయాలు, కూడళ్లు, పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. వివిధ సంఘాలు, యూనియన్‌ల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ పతాకావిష్కరణ చేశారు. నగర పంచాయతీ కార్యాలయం, ఉయ్యూరు ఏరియా కార్పెంటర్స్ అసోసియేషన్, గ్రంథాలయం, ఉర్దూ స్కూల్ వద్ద చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు జాతీయ పతకాన్ని ఎగురవేశారు. వ్యవసాయ మార్కె ట్ కమిటీ కార్యాలయం, రైతు బజార్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ పతాకావిష్కరణ చేశారు. టీడీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు వేమూరి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు గోరా, వల్లభనేని సత్యనారాయణ, కాకాని శ్రీనివాసరావు, పి.రాము, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. దళితవాడ అంగన్‌వాడీ - 3 కేంద్రంలో కౌన్సిలర్ పెనుమూడి వాణి జాతీయ జెండా ఆవిష్క రించారు. కార్యకర్త ఎం.సౌధారాణి పాల్గొన్నారు. కాటూరు గ్రంథాలయంలో సర్పంచ్ కె.మెర్సీబాయమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రంథాలయాధికారి రామాంజనేయులు పాల్గొన్నారు. పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్ వద్ద పార్టీ అధ్య క్షుడు డాక్టర్ చిన్మయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ సమైక్యతకు అందరూ కలసి ఉద్యమించాలన్నారు. కళ్లం శేషిరెడ్డి, సర్వేశ్వరరావు, శ్రీనివాసరావు, దావులూరి తదితరులు పాల్గొన్నారు. వైసీపీ కార్యాలయం వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు జంపాన కొండలరావు జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. వి.శ్రీనివాసప్రసాద్, సురేష్ పాల్గొన్నారు. రోటర్లీ కబ్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో క్లబ్ అధ్యక్షుడు సంపత్‌కుమార్, కార్యదర్శి అనీస్, డాక్టర్ తిరుమలరావు, అల్‌రియాజ్ పాల్గొన్నారు. కేసీపీ కర్మాగారంలో పంచాయతీ రాజ్ ఏఈఈ ఎస్.అనూరాధ, కేసీపీ సీవోవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.


జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సీనియర్ సిటిజన్ సూరపనేని సురేంద్ర ప్రసాద్


పునాదిపాడులో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎస్సై హనీష్ బాబు


ఉయ్యూరులో గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్


ఉర్దూ స్కూల్ వద్ద మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్ పూర్ణచంద్రరావు



ఉయ్యూరు రైతు బజార్ ధరలు

టమాటా 39, వంకాయలు 24/20, బెండకాయలు 16, మిర్చి 26, కాకరకాయలు 13, బీరకాయలు 12, క్యాబేజి 18, క్యారెట్ 51, దొండకాయలు 14, బంగాళదుంపలు 14, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 18, దోసకాయలు 12, సొరకాయ 6/5, పొట్లకాయ 10/8, అరటికాయ 8/7, చామదుంపలు 25, ములగకాయ ఒకటి 6/5, కంద 24, ఆకుకూరలు కట్ట 2, బీట్‌రూట్ 23, కీరదోస 19, బీన్స్ 57, క్యాప్సికమ్ 47, చిలగడ దుంప 25, కొత్తిమీర కట్ట 10/5, పుదీనా 3/7, ముల్లంగి 8, బజ్జీమిర్చి 20, నిమ్మకాయలు డజను 14/12, కోడిగుడ్డు ఒకటి 3-75 (నిన్నటివి)

ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి

గొడవర్రు (కంకిపాడు): ప్రభుత్వం అమలు చేస్తున్న అన్న అమృత హస్తం వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ అన్నారు. గొడవర్రు ప్రాథమిక పాఠశాలలో దాతలు సూర్యదేవర రామకృష్ణ జ్ఞాపకార్థం ఆయన కుమార్తె సూర్యదేవర విజయశ్రీ రూ.70 వేలతో మరమ్మ తులు చేయించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం ఆయన పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పుష్కలంగా నిధులు విడుదల చేస్తున్నారన్నారు. ఆయా గ్రామాల ఎన్‌ఆర్‌ఐలు కూడా ముందుకొచ్చి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎన్‌ఆర్‌ఐ విజయశ్రీ తరపున ఇక్కడ పనులు పర్యవేక్షించిన శ్రావణ్‌కుమార్‌ను ఈ సందర్భంగా సత్కరించారు. సర్పంచ్ కోనేరు భాను ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షుడు యలమంచిలి మధురమోహన్‌బాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు యార్లగడ్డ బోసు, టీడీపీ నాయకుడు నాగరాజు, హెచ్‌ఎం ధనలక్ష్మి, ఉపాధ్యాయుడు అవనిగడ్డ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

వాతావరణ సమతుల్యతకు మొక్కలు పెంచాలి

గండిగుంట (ఉయ్యూరు): పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతకు మొక్కలు నాటి సంరక్షించడం అందరు బాధ్యతగా గుర్తెరగాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్లను విచక్షణా రహితంగా నరికి వేయడం వల్ల వాతావరణంలో మార్పు లు గమనిస్తున్నామని, పట్టణాల్లో భవనాల నిర్మాణం వల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయన్నారు. ప్రతి ఇంటా ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటి పెంచడం వల్ల పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడుతుందన్నారు. ప్రభు త్వం ప్రారంభించిన వనం - మనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యదర్శి వి.భాస్కరరావు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ

అనురాధకు ఉత్తమ ఏఈఈ పురస్కారం

ఉయ్యూరు: మండల పంచాయతీరాజ్ ఏఈఈ ఎస్.అనురాధకు ఉత్తమ పురస్కారం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మచిలీపట్నంలో మంగళవారం జరిగిన వేడుకల్లో క్రీడలు, న్యాయశాఖ మంత్రి కొల్లు రవీంద్ర నుంచి ఉత్తమ ఏఈఈగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఎంపీ కొనకళ్ల నారాయణ, కలెక్టర్ లక్ష్మీకాంతం సమక్షంలో పురస్కారం అందుకోవడం పట్ల మండలానికి చెందిన పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రి కొల్లు రవీంద్ర నుంచి పురస్కారం అందుకుంటున్న ఏఈఈ అనురాధ

రైతుల ఆత్మహత్యలను అరికట్టడంలో విఫలం

కంకిపాడు: రైతుల ఆత్మహత్యలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాగంటి హరిబాబు అన్నారు. స్థానిక మండేపూడి నాగభూషణ్ రెడ్డి భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పామర్రులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మినుము కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. నిబంధనల పేరుతో కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపడం ద్వారా కాలయాపన చేయకుండా మిర్చికి ప్రకటించిన విధంగానే మినుముకు కూడా రూ.2 వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని కోరారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పంచకర్ల రంగారావు, నాయకులు వి.శివశంకర్, వేమూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.హరిబాబు



విద్యార్థులకు డిక్షనరీలు అందజేస్తున్న అన్నే ధనరామకోటేశ్వరరావు

విద్యాభివృద్ధికి దోహదపడాలి

ఉప్పులూరు (కంకిపాడు): విద్యాభివృద్ధికి ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని టీడీపీ జిల్లా నాయకుడు అన్నే ధనరామకోటేశ్వరరావు అన్నారు. ఉప్పులూరులో పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఆయన డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ, అనుబంధ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన పథకం, ఉచిత యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీడీపీ నాయకులు పడవల మధుసూదనరావు, లాం చంద్రరావు, కలపాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నాడి శోధనతో సంపూర్ణ ఆరోగ్యం



కానూరు (పెనమలూరు రూరల్): నాడి శోధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఇండియన్ ఓం వ్యవస్థాపకుడు మాకాల సత్యనారాయణ అన్నారు. అశోక్ నగర్‌లోని ఇండియన్ ఓం కళాశాలలో నాడి శోధన అంశంపై గత రెండు రోజులుగా జరుగుతున్న శిక్షణ మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణతో ఎవరికి వారే వేడి, చలువ తత్వాలను నిర్ధారించుకొని ఆహార జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. శక్తి చానల్స్‌లో ఉన్న మెరిడియన్ పాయింట్స్‌ను ఉపయోగించుకుని రుగ్మతలను నివారించుకోవచ్చన్నారు. నాడి శోధనపై 20 మంది శిక్షణ పొందినట్లు తెలిపారు.

నిర్మలా శిశు భవన్ బాలలకు చేయూత



బాలలతో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు

కానూరు (పెనమలూరు రూరల్): కృష్ణలంకలోని నిర్మలా శిశు భవన్ బాలలకు కానూరు వీఆర్ సిద్ధార్థ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు మంగళవారం చేయూత నందించారు. శిశు భవన్‌ను సందర్శించిన వాలంటీర్లు బాలలకు 25 కిలోల బియ్యం, సబ్బులు, డైపర్లు, సెరిలాక్ అందించారు. అనంతరం బాలలతో ఆడిపాడి సంతోషంగా గడిపారు. ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ కొల్లా నరేంద్ర, వాలంటీర్లు పాల్గొన్నారు.



స్కాలర్‌షిప్పులు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు మోహనరాజు

విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందజేత

కాటూరు (ఉయ్యూరు): విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలో ప్రతిభను మరింత మెరుగుపర్చవచ్చని జడ్పీటీసీ సభ్యుడు కె.మోహన్‌రాజు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కాటూరు జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు మంగళవారం స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. రిమ్మనపూడి అరుంధతీ దేవీ మెమోరియల్ ట్రస్టు సభ్యుడు డి.సుబ్రహ్మణ్యం రూ.17,500, జొన్నలగడ్డ పార్థసారథి రూ.33,000, తుమ్మల నాగేశ్వరరావు రూ.7,000, పూర్వ విద్యార్థుల సంఘం డిపాజిట్ చేసిన మొత్తంపై వచ్చిన వడ్డీ రూ.9,000 కలిపి రూ.66,600 మెరిట్ విద్యార్థులు, గత ఏడాది పదిలో అత్యధిక మార్కులు, ఇంటర్, పాలిటెక్నిలో అధిక మార్కులు సాధించిన 40 మందికి అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి వేమూరు బాబూరావు, సర్పంచ్ మెర్సీబాయమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు చిలకా విమలాబాయమ్మ, హెచ్‌ఎం పి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నగదు బహుమతి అందిస్తున్న రవీంద్రనాథ్ ఠాగూర్

నగదు బహుమతులు

పెనమలూరు: స్థానిక జడ్పీ హైస్కూల్‌లో 10/10 పాయింట్లు సాధించిన పదో తరగతి విద్యార్థినులకు ప్రముఖ పారిశ్రామికవేత్త ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్ నగదు బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన హాజరై ప్రసంగించారు. మెరిట్ విద్యార్థినులు తోకల కీర్తన, కన్నా జాహ్నవిలకు రూ.7,500 చొప్పున 15 వేలు అందించారు. సర్పంచ్ బాలాజీ నాయక్, ఎంపీపీ బి.కనకదుర్గ, వైస్ ఎంపీపీ కోయా ఆనందప్రసాద్, ఉప సర్పంచ్ అర్వ పల్లి చంటి, పాఠశాల హెచ్‌ఎం జాస్తి ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని ఒకరికి గాయాలు

కానూరు (పెనమలూరు): కానూరులో రెండు బైక్‌లు ఢీకొని ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. యనమలకుదురుకు చెందిన జంగం రామలింగేశ్వరరావు గంగూరులో జానకి రామయ్య గోడౌన్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి బైక్‌పై గంగూరు నుంచి ఇంటికి వెళ్తుండగా కానూరు వద్ద ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొని రామలింగేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.





ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ బుధవారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ వెంకన్న బుధవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు..

వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు

వన్‌టౌన్ : విద్యాధరపురం, భవానీపురంలో వాడవాడలా స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రైవేట్ కార్యాలయాల్లో, ముఖ్య కూడళ్లలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పశ్చిమ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ గాంధీ పార్క్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గాంధీమహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలుప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో ఆయన జెండాలను ఎగురవేశారు. పలుచోట్ల జరిగిన వేడుకల్లో వైసీపీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు జెండా విష్కరణలు చేశారు. బీఆర్పీ రోడ్డులోని వీఎంసీ పాఠశాలలో కార్పొరేటర్ షేక్ ఆసిఫ్ జెండాను ఎగరవేశారు. రామ్‌గోపాల్ వీధిలోని రజకపేట మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్లో మిలీనియం కళాభారతి వ్యవస్థాపక అధ్యక్షుడు కుంచం మోహనరావు ఆధ్వర్యాన వేడుకలు జరిగాయి. మల్లికార్జునపేటలోని అడపా రాములు ప్రాథమిక పాఠశాలతో పాటు పలుచోట్ల 25వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జనసేన రాష్ట్ర కార్యకర్త పోతిన వెంకటమహేష్ పలు చోట్ల జెండాలు ఎగురవేశారు. కొరగంజి శేఖర్‌బాబు మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ కొరగంజి జగన్నాథరావు పలుచోట్ల జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. భావనారాయణ వీధిలో జైన్ సమాజ్ సంఘం ప్రతినిధి, వైసీపీ నగర అధికారి ప్రతినిధి మనోజ్ కొఠారి ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కేబీఎన్ కళాశాలలో, గాంధీజీ నగరపాలక సంస్థ హైస్కూల్, పొట్టి శ్రీరాములు, చలువాది మల్లికార్జున ఇంజనీరింగ్ కళాశాల, మద్ది సుబ్బారావు, ఇంగ్లిష్ మీడియం స్కూల్ తదితర పాఠశాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. 26వ డివిజన్ కార్పొరేటర్ గుండారపు హరిబాబు విద్యాధరపురంలోని నగరపాలక సంస్థ స్కూళ్లలో జరిగిన కార్యక్రమాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. 27, 28వ డివిజన్ల కార్పొరేటర్లు భవానీపురంలో పలుప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. విద్యాధరపురం, భవానీపురంలో ప్రైవేట్ , ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. ఐఎన్‌టీయూసీ జిల్లా మాజీ అధ్యక్షుడు పణుకు శేషగిరిరావు ఆధ్వర్యాన పలు ప్రాంతాల్లో వేడుకలు జరిగాయి.



పాతబస్తీలో జెండా ఎగరవేస్తున్న ఎమ్మెల్యే జలీల్‌ఖాన్



విద్యాధరపురంలో..



రజకపేట పాఠశాలలో జాతినేతల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న కుంచం మోహనరావు



వన్‌టౌన్‌లో వెలంపల్లి శ్రీనివాసరావు



పాతబస్తీలో జెండా ఆవిష్కరిస్తున్న జనసేన కార్యకర్త మహేష్



కార్పొరేషన్ స్కూల్లో కార్పొరేటర్ ఆసిఫ్

ఘనంగా పలుచోట్ల జెండా పండుగ



నాలుగు స్తంభాల సెంటర్‌లో..

కబేళా : జోజినగర్ యండూరి రామలింగేశ్వరరావు హైస్కూల్లో జరిగిన వేడుకల్లో పాఠశాల అధ్యక్షుడు వంకదార వాసుదేవరావు పతాకాన్ని ఆవిష్కరించారు. అమరావతి రౌండ్‌టేబుల్ ఛైర్మన్ మనీష్ దోషి విద్యార్థులకు ప్రాథమిక, మధ్యమిక పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ యండూరి కృష్ణకిషోర్, ప్రిన్సిపాల్ ఎం.కృష్ణమనోహర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

● భవానీపురం బైపాస్‌రోడ్డులో భాష్యం స్కూల్లో జరిగిన వేడుకల్లో పాఠశాల జోనల్ ఇన్ చార్జ్ ఎ.జె.నరసింహారావు, ప్రధానోపాధ్యాయులు వై.చంద్రయ్య, యస్.రత్నకుమారి ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

● బ్రహ్మయ్య కాలనీ విశ్వపతి విద్యాలయం కరస్పాండెంట్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, రవిచంద్ర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

● రాము క్వారీ సెంటర్‌లో టీడీపీ డివిజన్ అధ్యక్షుడు మైలవరపు కృష్ణ జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే జలీల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. నేతలు చక్రవర్తి, వీర్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. నాలుగు స్తంభాల సెంటర్‌లో వీరంకి రామచంద్రరావు ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో భవానీపురం ఎస్‌ఐ. శ్రీనివాసరావు సీనియర్ సిటిజన్లను సన్మానించారు.

కార్యక్రమంలో జడ కొండ, ఎంకన్న, ఎద్దు సురేష్ తదితరులు పాల్గొన్నారు. చర్చి సెంటరు వద్ద జనసేన కార్యకర్త మద్దిరాల రామకృష్ణ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో పోతిన మహేష్, విజయ్, కాజా, వి.చాణిక్య తదితరులు పాల్గొన్నారు. ఉప్పలపాటి రామచంద్రరావు స్కూల్లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

● హెచ్‌బీకాలనీ మున్సిపాల్ స్కూల్లో జరిగిన వేడుకల్లో 28వ డివిజన్ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య పాల్గొన్నారు. రాము క్వారీ అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు డి.రాము, టి.నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు. ఊర్మిళానగర్‌లో వైసీపీ డివిజన్ అధ్యక్షుడు కోటిరెడ్డి ఆధ్వర్యాన వేడుకలు జరిగాయి.

వాడవాడలా ఉప్పొంగిన దేశభక్తి



'పుచ్చలపల్లి' స్కూల్లో జెండా ఎగరవేస్తున్న కార్పొరేటర్ నాగమణి

చిట్టినగర్ : పాతబస్తీలో వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. 31వ డివిజన్ పుచ్చలపల్లి లీలా సుందరయ్య నగరపాలక సంస్థ పాఠశాలలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ నాగోతి నాగమణి మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేతలు మురికిపూడి కోటేశ్వరరావు, ఆనంద్, విజయ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వంగవీటి మోహనరంగా వీఎంసీ స్కూల్లో..

పాలఫ్యాక్టరీ వద్ద వంగవీటి మెహనరంగా నగరపాలక సంస్థ స్కూల్లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ గుర్రం కనకదుర్గ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఫ్యాక్టరీ గేటు ఎదురుగా ఉన్న పింగళి వెంకయ్య స్వచ్ఛంద సేవాసంస్థ వద్ద గాంధీ చిత్రపటానికి, పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంగడాల అనిత, టీడీపీ నగర ఉపాధ్యక్షుడు గుర్రం కొండా, పోతినేడి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

● 30వ డివిజన్ జనసేన కార్యకర్త అశోక్ ఆధ్వర్యాన ఎస్ఏఎస్ కళాశాల ఎదురుగా, 36వ డివిజన్ జనసేన కార్యకర్త స్వామి గోవింద్ ఆధ్వర్యంలో వించిపేటలో, 37వ డివిజన్ కామరాజ్ హరీశ్‌కుమార్ ఆధ్వర్యాన గొల్లపాలెంగట్టు ప్రాంతంలో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ రాష్ట్ర కార్యకర్త పోతిన వెంకటమహేష్, కె.హరీశ్‌కుమార్, పొట్నూరి రజనీకాంత్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

● కొత్తపేట తేలప్రోలు రాజా హైస్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ తేలప్రోలు వీరయ్యగుప్తా జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ రూపేశ్వర గుప్తా, ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● 34వ డివిజన్ పితాని అప్పలస్వామి వీధిలో కాంగ్రెస్ కార్యాలయం ఎదుట నాగోతి సింహాచలం ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో మరుపిళ్ల చిట్టి కాంగ్రెస్ కార్యాలయం అధ్యక్షుడు పోతిన బేసి కంఠేశ్వరుడు, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

● వించిపేట ఉర్దూ, ఫైజర్‌పేట మోటూరు హనుమంతరావు పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ బీజాన్‌బి, గౌస్ మొహియుద్దీన్ పాల్గొన్నారు.

నైజాంగేటు ప్రాంతంలో వైసీపీ నేత గౌస్‌మొహియుద్దీన్ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● లంబాడీపేట జారుడుబండ వద్ద జరిగిన వేడుకల్లో వైసీపీ నేత రాయన నరేంద్ర, పితాల హరి, పాల్వాయి దాసు, మురళి తదితరులు పాల్గొన్నారు.



కేపల్‌రావు పార్కు ఎదురుగా జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ కనకదుర్గ

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు : ఆసిఫ్

వన్‌టౌన్ : నంద్యాల ఉపఎన్నికలో ఎలాగైనా గెలవాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఆసిఫ్ విమర్శించారు. నంద్యాల ఎన్నికలో ముఖ్యమంత్రి విధానాలను నిరసిస్తూ మంగళవారం బీఆర్పీ రోడ్డులోని జెండాచెట్టు సెంటర్ సమీపంలో గాంధీజీ విగ్రహం వద్ద ఆసిఫ్ ఆధ్వర్యాన ఆ పార్టీ శ్రేణులు నోటికి నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. ముఖ్యమంత్రికి మంచిబుద్ధిని ప్రసాదించాలని కోరుతూ గాంధీజీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఉప ఎన్నికలో గెలుపునకు ఆయన కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. ఎన్నియత్నాలు చేసినా నంద్యాల ప్రజలు మాత్రం వైసీపీ అభ్యర్థికే పట్టం కట్టడం తథ్యమన్నారు. కార్యక్రమంలో నేతలు ఎం.శ్రీనుగౌరి, ఎస్.కె.ఖాజా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



యాదవ మండపంలో మహిళల కోలాటం

చిట్టినగర్ : యశోదానందన సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం చిట్టినగర్ వీరాంజనేయ మార్కెట్ ఎదురుగా టీపీరోడ్డులో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం కృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం తీన్‌మార్ వాయిద్యాలతో ఉట్టి కొట్టుడు కార్యక్రమం నిర్వహించారు. కోలాటాలు, డప్పువాయిద్యాలతో యువకులు చిందులు తొక్కుతూ రంగునీళ్ళు చల్లుకొని సందడి చేశారు. కార్యక్రమంలో సమితి ఆర్గనైజర్ నమ్మిభానుప్రకాష్, పట్నాల అప్పన్న, కిలాని కామేష్ తదిరులు పాల్గొన్నారు.

యాదవ సేవా సంఘం ఆధ్వర్యాన

కొత్తపేట యాదవ సేవాసంఘం ఆధ్వర్యాన



శ్రీకృష్ణుడి ఊరేగింపు

మంగళవారం కొత్తపేట యాదవ కల్యాణ మండపంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, గోమాత పూజలు చేశారు. డిప్యూటీ మేయర్ గోగుల రమణరావు, కార్పొరేటర్ సుకాశి సరిత, సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రత్యేక పూజలు చేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ, మహిళల కోలాటాలతో సాయంత్రం స్వామివారిని ఊరేగించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నమ్మి అప్పారావు, కార్యదర్శి



ఊర్మిళానగర్‌లో..



యశోదానందన సేవాసమితి ఆధ్వర్యాన కృష్ణాష్టమి వేడుకలు

సారిపల్లి రాధాకృష్ణ, సభ్యులు కె.ప్రసాద్, బూర కనకరావు తదితరులు పాల్గొన్నారు.

● **కబేళా :** కుల మతాలకు అతీతంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరుపుకుంటున్నారని అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు తెలిపారు. ఊర్మిళానగర్ వద్ద శ్రీకృష్ణ సేవాసమితి గౌరవ అధ్యక్షుడు మల్లెబోయినకొండ ఆధ్వర్యాన కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. మధ్యాహ్నం మూడు వేల మందికి అన్నదానం చేశారు. కార్యకమ్రంలో కమిటీ సభ్యులు బి.వెంకటేశ్వరావు, ఆర్.గురవయ్య, చెన్నుబోయిన ప్రసాద్, దూది బ్రహ్మయ్య, బి.శివ యాదవ్, కార్పొరేటర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్యనగర్‌లో

ఏకలవ్యనగర్‌లో టీడీపీ అర్బన్ కార్యదర్శి కొనికి కొండయ్య ఆధ్వర్యాన కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో లాకా వెంగళరావు, బ్రహ్మయ్య, మైలవరపు కృష్ణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెలంపల్లి జన్మదిన వేడుకలు



కేక్ కోస్తున్న వెలంపల్లి శ్రీనివాసరావు

చిట్టినగర్ : పాలఫ్యాక్టరీ సమీపంలోని నాగమ్మ సత్రం వద్ద మంగళవారం 30వ డివిజన్ వైసీపీ అధ్యక్షుడు వెన్నం రజనీకుమార్ ఆధ్వర్యాన మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వెలంపల్లి కేక్ కోశారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవంతో పాటు తన జన్మదిన వేడుకను కార్యకర్తల నడుమ జరుపు కోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాయన నరేంద్ర, పాల్వాయి దాసు, పరాల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

● నైజాంగేటు ప్రాంతంలో గౌస్‌మొహియుద్దీన్ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ షేక్‌బీజాన్‌బి తదితరులు పాల్గొన్నారు.

● **వన్‌టౌన్ :** మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగాయి. పూలబావి వీధిలోని ఆయన కార్యాలయంలో శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. పలువురు నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు షేక్ ఆసిఫ్, బి.పుణ్యశీల తదితరులు పాల్గొన్నారు.

స్పృహ తప్పిన విద్యార్థిని

● పట్టించుకోని నిర్వాహకులు



విద్యాధరపురం : స్వాతంత్ర్య వేడుకలకు వచ్చిన ఓ ప్రయివేట్ స్కూల్ విద్యార్థిని స్పృహ తప్పినా నిర్వాహకులు పట్టించుకోలేదు. ఈ ఘటన భవానీపురం చర్చి సెంటర్ వద్ద జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని భవానీపురం పోలీసు కాలనీలోని నేతాజీ హైస్కూల్ నిర్వాహకులు చర్చి సెంటర్ వద్ద జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థినీవిద్యార్థులు అక్కడకు చేరుకున్నారు. ఎండ ఎక్కువగా ఉంది. అతిథులు రావడం కొంత ఆలస్యమైంది.

ఉదయం 11.30 గంటల సమయంలో టెన్త్ విద్యార్థిని ఊర్మిళానగర్‌కు చెందిన విద్యార్థిని షహెనా స్పృహ తప్పింది. దీంతో స్కూల్ నిర్వాహకులు సమీపంలో ఉన్న చెట్ల కింద కూర్చోపెట్టి కార్యక్రమానికి వెళ్లారు. కొద్దిసేపటికి ఆ విద్యార్థినికి సీరియస్ కావడంతో తోటి విద్యార్థినులు ఆందోళన చెందారు. స్థానికుల సాయంతో తోటి విద్యార్థులు ఆటోలో స్వాతి సెంటర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ముఖ్య అతిథి కార్యక్రమం నిర్వాహకులను ఆ విద్యార్థిని వివరాలు అడిగినా చెప్పకపోవడంతో స్థానికులతో ఊర్మిళానగర్ వెళ్లి ఆమె ఆచూకీ కోసం ప్రయత్నించారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్)
కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
99854 11733, 99854 09344
99854 09089, 99854 09587

ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు
ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
✆ 99854 11627, 99854 11505



వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

నేడు గంగానమ్మ విగ్రహ ప్రతిష్ఠ

కబేళా : ప్రియదర్శిని కాలనీలో బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సం జరుగుతుందని గంగానమ్మ దేవస్థానం కమిటీ అధ్యక్షుడు వాండ్రాసి కనకరావు తెలిపారు. ఆయన మంగళవారం ఆలయ ప్రాంగణంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వైభవంగా దత్త అనఘాదేవి వ్రతం

వన్‌టౌన్ : శ్రావణశుద్ధ అష్టమి పురస్కరించుకొని వసంత మల్లికార్జునస్వామి ఆలయం (బుద్దువారి శివాలయం) లో మంగళవారం దత్త అనఘాదేవి వ్రతం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో ఎ.సూర్యకుమారి దంపతులు వ్రతం చేశారు

కృష్ణ జన్మాష్టమి వేడుకలు



కళాకారుల కోలాటం

దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ రాజగోపురం ప్రాంగణంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. నాట్యాచార్య వైఎస్.వి.యస్. అనురాధ ఆధ్వర్యాన కనకదుర్గా నృత్యమందిర్ విద్యార్థులు శ్రీకృష్ణుని లీలాకృష్ణ విన్యాసాలను కూచిపూడి నృత్యరూపకంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



జెండా పండుగలో ఈవో సూర్యకుమారి, కమిటీ చైర్మన్ గౌరంగబాబు

వన్‌టౌన్ : బ్రాహ్మణ వీధిలోని దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం పరిపాలనా కార్యాలయ ప్రాంగణంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.సూర్యకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ యలమంచిలి గౌరంగబాబు, సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు బుధవారం నగరంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థికి ప్రచారం నిమిత్తం వెళ్లారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుధవారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

మహనీయుల స్ఫూర్తితో..

- వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు
- దేశాభివృద్ధికి పాటుపడదామని వక్తల పిలుపు
- త్రివర్ణ పతాక రెపరెపలు



పెన్నులు అందజేస్తున్న కార్పొరేటర్ జగదాంబ

పాయకాపురం : ఎందరో మహనీయుల త్యాగఫలం.. స్వాతంత్ర్యమని, వారి స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేద్దామని వక్తలు పిలునిచ్చారు. పాయకాపురం, సింగ్‌నగర్ ప్రాంతాల్లో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో పతాక ఆవిష్కరణలు జరిగాయి . 55వ డివిజన్‌లోని శాంతినగర్ మున్సిపల్ స్కూల్లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ జగదాంబ పతాకావిష్కరణ చేశారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యాన విద్యార్థులకు పెన్నులు పంచారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం కృష్ణ కుమారి, నేతలు పిరియా సోమేశ్వరరావు, అమరనాథ్, దాసు పాల్గొన్నారు.

భారీ పతాకంతో ప్రదర్శన

వైసీపీ నేతలు శాంతినగర్ నుంచి పైపులరోడ్డు వరకు 60 అడుగుల జాతీయ పతాకంతో ప్రదర్శన నిర్వహించారు. పాయకాపురం ఎస్సైలు శివప్రసాద్, నాగేశ్వరరావు హాజరై జెండా ఆవిష్కరించారు. నేతలు తోట లక్ష్మీనారాయణ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో బల్లం కిషోర్, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.



శాంతినగర్‌లో 60 అడుగుల జెండా

న్యూఆర్ఆర్‌పేటలో..

న్యూ ఆర్ఆర్‌పేటలో అరుణా మహిళామండలి ఆధ్వర్యాన స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. పలువురు వృద్ధులు, పిల్లలకు దుప్పట్లు, పుస్తకాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎరుబోతు శ్రావణి, మహిళా మండలి గౌరవ అధ్యక్షుడు పి.అప్పలరాజు, అధ్యక్షురాలు ఎం.సీతారత్నం, కార్యదర్శి జి.సాయి సాగరిక తదితరులు పాల్గొన్నారు.

గంగానమ్మ గుడి వద్ద

54వ డివిజన్ గంగానమ్మ గుడి వద్ద వైసీపీ నేతల ఆధ్వర్యాన మంగళవారం జరిగిన వేడుకల్లో ఆ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేతలు ఉమ్మడి వెంకట్రావు, సురేష్, అఫ్రోజ్, ఎస్.కె. నాగుల్‌మీరా, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

పాయకాపురం స్టేషన్‌లో

పాయకాపురం పోలీస్‌స్టేషన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీఐ సహేరాబేగం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ శివప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



జెండా ఎగరవేస్తున్న మల్లాది విష్ణు



న్యూ ఆర్ఆర్‌పేటలో దుప్పట్లు, పుస్తకాల పంపిణీ

గవర్నర్‌పేట, సూర్యారావు పేట పరిధిలో..



బీసెంట్‌రోడ్డులో జెండా ఎగరవేస్తున్న కార్పొరేటర్ బాలస్వామి

విజయవాడ సెంట్రల్ : స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింలు కీలకపాత్ర పోషించారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సయ్యద్ అన్సారీ అన్నారు. గవర్నర్‌పేట మున్సిపల్ ట్యాంకు వీధిలోని ది యంగ్ మెన్స్ ముస్లిం అసోసియేషన్ ఆవరణలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు, అల్పాహారం అందజేశారు. కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పించి, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం 60 మంది పేద, మెరిట్ ముస్లిం విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ. 2 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లను అందజేశారు. కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ కె. శైలజ, ది యంగ్ మెన్స్ ముస్లిం అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.డి. షఫీ, సభ్యులు అయూబ్‌ఖాన్, రఫీ, సలీమ్, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర గోల్డ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యాన

బీసెంట్ రోడ్డు దున్నావారి వీధిలోని రవీంద్ర గోల్డ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో వ్యాపారులు, హాకర్లు కార్యక్రమానికి హాజరయ్యారు. బీసెంట్‌రోడ్డులో వినియోగదారులకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీవీఆర్ కార్పొరేషన్ పాఠశాల ఆవరణలో..

గవర్నర్‌పేట గోపాలరెడ్డి రోడ్డులోని సీవీఆర్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సి.సన్యాసిరావు, ఐటీ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ సింహాద్రి మస్తాన్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.



ఆంధ్రరత్నభవన్‌లో



ది యంగ్ మెన్స్ ముస్లిం అసోసియేషన్ ఆధ్వర్యాన స్కాలర్‌షిప్‌ల పంపిణీ

క్రమశిక్షణతో ఉన్నతస్థానాలకు ..



న్యూ ఆర్ఆర్‌పేటలో పావురాలు ఎగురవేస్తున్న పోలీస్ జాయింట్ కమిషనర్ రమణకుమార్, డీసీపీలు

- పోలీస్ జాయింట్ కమిషనర్ బి.వి. రమణకుమార్
- సింగ్‌నగర్ పీఎస్‌లో జెండా పండుగ

పాయకాపురం : క్రమశిక్షణే మనిషిని ఉన్నతస్థానాలకు చేరుస్తుందని పోలీస్ జాయింట్ కమిషనర్ బి.వి.రమణ కుమార్ అన్నారు. న్యూ రాజరాజేశ్వరి పేటలోని అజిత్‌సింగ్‌నగర్ పీఎస్ ఆవరణలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. జాతీయ జెండాను ఆవిష్కరించి శాంతి కపోతాలను ఎగుర వేశారు. అనంతరం ఆర్ట్‌ఆఫ్ లివింగ్ సభ్యులతో స్థానికులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ కొందరు యువత మద్యానికి బానిసై నేరాలు చేస్తున్నారన్నారు. భార్యభర్తలు అవగాహనతో మెలగాలని లేకపోతే పిల్లల భవిష్యత్తు పాడవుతుందని సూచించారు. అనంతరం స్వామి వివేకానంద సెంటీనరీ స్కూల్ తెలుగు పండిట్ నాగరాజు పర్యవేక్షణలో పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు, స్థానిక యువతీ, యువకులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీసీపీలు కాంతి రాణా టాటా, బ్రహ్మారెడ్డి, భూపాల్, ఏసీపీ శ్రావణి, సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జ్ సీఐ ఎం సత్యనారాయణ, ఎస్ఐలు టీవీ నరేష్‌కుమార్ జీ ఫణి దాసు, టి.రామకృష్ణ, సోమేశ్వరరావు పాల్గొన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

దేశ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు

గాంధీనగర్ : దేశ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నట్లు మాజీ మంత్రి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ పుష్పరాజ్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గాంధీనగర్ కందుకూరి కళ్యాణ మండపంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అగ్ని మినిస్ట్రీస్ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో బిషప్ థామస్, క్రిస్టఫర్, నతానియేలు పాల్గొన్నారు.

కళాకారుడు అగురు త్రినాథ్‌కు సన్మానం

పాయకాపురం : ఆర్యన్ పౌరాణిక రంగస్థల కళాకారుల సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా రంగస్థల కళాకారుడు అగురు త్రినాథ్ నియమితులైన సందర్భంగా మంగళవారం పాయకాపురంలో సన్మానం జరిగింది. నీలంపాటి అమ్మవారి ఆలయంలో కళాకారులు, అభిమానులు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు రావి వెంకట్, దేవస్థానం వ్యవస్థాపకుడు కుప్పం బాలాజీ, పెద్దలు చిలుమూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఏ వీధి చూసినా మురికికూపమే..!

- నగరమా... ఏజెన్సీ ప్రాంతమా...?
- మేమూ మనుషులమే అంటున్న న్యూ ఆర్ఆర్‌పేట జీప్లస్‌త్రీ వాసులు

ఒకటి కాదు.. రెండు కాదు.. ఇక్కడ అన్నీ సమస్యలే... ఏటు చూసినా చెత్తా, చెదారమే... ఏ వీధి లోకి వెళ్లాలన్నా మురికి కూపమే.. ఇళ్ల నుంచి బయటకు వస్తే ముక్కుమూసుకోవాల్సిందే... పగలు, రాత్రి తేడాలేకుండా ఒకటే దోమలు... ఇదేదో ఏజెన్సీ ప్రాంతం అనుకుంటే పొరపాటే. నగరంలో భాగమైన న్యూ రాజరాజేశ్వరిపేటలో జీప్లస్‌త్రీ గృహాల వద్ద పరిస్థితి. ఇక్కడ తాము ఎదుర్కొనని సమస్య అంటూ ఏదిలేదని, తమని అధికారులు మనుషులుగా గుర్తించడంలేదని స్థానిక ప్రజలు కంటతడి పెట్టుకుంటున్నారు. -పాయకాపురం



న్యూఆర్ఆర్‌పేట రోడ్లపై మురుగు

పేటలో సుమారు ఐదు వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఇళ్ల నిర్మాణ సమయంలో పక్కా ప్రణాళికతో డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అధికారుల నిర్వహణ లోపంతో ఇక్కడ మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా మారింది. పేరుకే ఇక్కడ యాజీడీ కానీ అది పనిచేసిన దాఖలాలు లేవు. సైడ్ డ్రెయిన్ల ఊసేలేదు. ఇదే వారికి శాపమైంది.

పగిలిపోయిన పైపులైన్లు

మూడు అంతస్తుల భవనాలు ఉండటంతో పైనుంచి కిందికి ఏర్పాటుచేసిన డ్రెయినేజీ పైపులు అనేక చోట్ల పగిలిపోయాయి. వీటి నుంచి మురుగునీరు కారి కింద ఉన్న ఇళ్లలోకి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్లపై మురుగునీరు

జీప్లస్‌త్రీ ఇళ్ల వద్ద సైడ్‌డ్రెయిన్లు లేకపోవడం, యాజీడీ వ్యవస్థ విఫలం కావడంతో వాడుకనీరు పైపులైన్ల నుంచి రోడ్లపైకి చేరుతోంది. దీంతో వీధులు మురికి కూపాలయ్యాయి. మురుగునీరు పోయే దారిలేక ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో వీధుల్లోకి అడుగుపెడితే దుర్వాసనే. అన్ని బ్లాకుల్లో ఇదే పరిస్థితి. అపార్టుమెంట్లలో బ్లాకుకు బ్లాకుకు మధ్య ఉన్న ఖాళీ స్థలాలు చెత్తా, చెదారం, మురుగుతో నిండటం.. ఈ ప్రాంతంలో ఉండలేకపోవడానికి కారణమవుతోంది.



బ్లాకుల మధ్య మురుగు

చర్యలు శూన్యం

సమస్య తీవ్రస్థాయిలో ఉన్నా అధికారులు చర్యలు చేపట్టకపోవడం దారుణం. వేల కుటుంబాలు నివసిస్తున్న ప్రాంతాన్ని గాలికి వదిలేయడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వ్యాధులు ప్రబలక ముందే చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు.

ఉండలేక చస్తున్నాం



ఎటు చూసినా మురుగు కనిపిస్తోంది. ఒక్కోసారి మురుగుదొడ్లలో నీరు రోడ్లపైకి వస్తుంది. ఇళ్లలో ఉండలేక చస్తున్నాం. చాలాకాలంగా సమస్యలతో బాధపడుతున్నాం. మా ఇబ్బంది ఎవరికి చెప్పాలో తెలియడంలేదు. -గుల్జార్

చూసి వెళ్లడమే



ఇక్కడికి వచ్చిన ప్రజా ప్రతినిధులు, అధికారులు చూసి వెళ్లడమే కానీ మా బాధలు ఎవరూ తీర్చడంలేదు. ఎన్ని సార్లు మా సమస్యలు చెప్పినా విని వెళ్లిపోతున్నారే కానీ వాటిని పరిష్కరించడంలేదు. -గంగ

పట్టపగలే దోమలు



ఇక్కడి ప్రజలను వేధిస్తున్న ప్రధాన సమస్య దోమలే. పట్టపగలే కుడుతున్నాయ్. ఇక రాత్రుళ్లు దోమల బాధ పడలేకపోతున్నాం. ఆర్థికంగా వెనుకబడిన వాళ్లం. జ్వరాలు విజృంభిస్తాయోనని భయపడుతున్నాం. -విజయ

సమస్యల సుడిలో మధురానగర్

- అధికారులు స్పందించాలని సీపీఎం ధర్నా

మధురానగర్ : సమస్యల సుడిలో మధురానగర్ చిక్కుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఎం నేతలు విమర్శించారు. రమాదేవి స్కూల్ సెంటర్లో మంగళవారం సీపీఎం డివిజన్ నేతలు ధర్నా నిర్వహించారు. నేతలు మాట్లాడుతూ దోమల సమస్య, మంచినీటి సరఫరా సమయం కుదింపు, సైడు కాల్వల నిర్వహణ అధ్వానంగా ఉన్నాయన్నారు. ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడం విమర్శించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కృష్ణ, విజయ, స్వామి పాల్గొన్నారు.

హక్కులు కాలరాస్తున్న 'సంఘపరివార్'

గాంధీనగర్ : బీజేపీ సంఘ్ పరివార్ శక్తులు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నాయని ఆర్గనైజేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ డెమోక్రటిక్ రైట్స్ (ఓపీడీఆర్) అధ్యక్షుడు సి.భాస్కరరావు ఆరోపించారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఓపీడీఆర్ అఖిలభారత కార్యవర్గ సమావేశం జరిగింది. దేశంలో అత్యంత ఆందోళనకర, సామాజిక ఆర్థిక పరిస్థితికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే కారణమని విమర్శించారు. గోసంరక్షణ, సాంస్కృతిక దేశభక్తి ముసుగులో ముస్లిం, దళితులను హింసించి చంపడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘ నేతలు జోసఫ్, ఎస్.మనోహర్, సాంబశివరావు, నరసింహం, రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీకగా ఉండాలి

గాంధీనగర్ : మత సామరస్యానికి భారతదేశం ప్రతీకగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ముస్లిం ఐక్యవేదిక అంజుమన్ ఇస్లామిక్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె.జలీల్ అన్నారు. గాంధీనగర్‌లోని సంఘ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

జనసేన సేవాదళ్ ఆధ్వర్యాన పండ్ల పంపిణీ



పండ్లను పంపిణీ చేస్తున్న ప్రభూజ

గాంధీనగర్ : జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. యంపాటి ప్రభూజ ఆధ్వర్యాన రాజగోపాలాచారి మార్కెట్ సెంటర్‌లో జనసేన కార్యకర్తలు పండ్లను పంచారు. కార్యక్రమంలో బి.వంశీకృష్ణ, ఎస్.సుధీర్, కె.వినోద్ పాల్గొన్నారు.

అందరి మదిలో గోపాలకృష్ణుడు



శ్రీనివాసయాదవ్ ఆధ్వర్యాన ఊరేగింపు



వి.వి.నరసరాజు రోడ్డులో..

మధురానగర్ : కృష్ణాష్టమి వేడుకలను మధురానగర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. రత్నాగార్డెన్స్‌లో ఎస్.పి.శ్రీనివాస యాదవ్ భక్త బృందం ఆధ్వర్యాన 10 వసంతాల కృష్ణామి వేడుకలు ఘనంగా జరిగాయి. వీటిని కార్పొరేటర్ ఆత్కూరి రవికుమార్ ప్రారంభించారు. ఉదయం గో పూజతో ప్రారంభమైన వేడుకల్లో పలువురు దంపతులు శ్రీకృష్ణ, తులసీ పూజ చేశారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మధ్యాహ్నం రెండువేల మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు. యువత కేరింతల మధ్య ఉట్టి కొట్టారు. సాయంత్రం చెక్కభజన, కోలాటం, మ్యూజికల్ నైట్, కొండా మహాలక్ష్మయ్య బృందం కర్రసాధన, శాస్త్రీయ నృత్యం, చివరలో లడ్డు వేలం నిర్వహించారు. భక్త బృందం సభ్యులు పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, రాంబాబు, బచ్చా మేస్త్రీ, మలిపెద్ది పాపయ్య చౌదరి, అన్వర్, సింగం వెంకన్న, తదితరులు పర్యవేక్షించారు.

● వి.వి నర స రాజు రోడ్డులో పడవల రేవు వద్ద ఆర్ఎంపీ ఉదయ భాస్కర్ ఆధ్వర్యాన కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. మధ్యాహ్నం అన్నదానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆత్కూరి రవికుమార్, అంగిరేకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

● విజయవాడ సెంట్రల్ : శ్రీ కృష్ణుడు మానవ మనుగడకు కావల్సిన మార్గదర్శకాలు భగవద్గీత ద్వారా అందించారని రాష్ట్ర యాదవ నేత పట్టెబోయిన శివరామకృష్ణ యాదవ్ అన్నారు. మంగళవారం సీతారామపురంలోని నెహ్రూ నగర్‌లో బంకా వెంకటేశ్వర్లు యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు భారతీయ సంస్కృతికి, సాంప్రదాయాలకు అద్దం పట్టేలా నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ యాదవ్ 5 కిలోల లడ్డూను నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో డీపీ యాదవ్, మానం నవీన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
99854 11733, 99854 09344
99854 09089, 99854 09587

ఆంధ్రజ్యోతి దినపత్రిక మరియు నవ్య వీక్లీ కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
✆ 99854 11627, 99854 11505



ఎమ్మెల్యే డైరీ

గద్దె రామ్మోహన్ బుధవారం గుంటూరు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశంలో పాల్గొంటారు. కార్యాలయంలో అందుబాటులో ఉండరు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుధవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు

స్వాతంత్ర్య దినం ..వీరుల త్యాగ ఫలం

వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు



జడ్పీ స్కూల్లో మేయర్ స్వాతంత్ర్య సందేశం

పటమట : పోస్టల్ కాలనీ జిమ్ బిల్డింగ్, హైస్కూల్ రోడ్డులో, పీఅండ్‌టీ కాలనీలో, పటమట జడ్పీ పాఠశాలలో జరిగిన వేడుకల్లో మేయర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కోనేరు బాబ్జి, పాలెపు దుర్గారావు, దండమూడి ఆజాద్, పీఅండ్‌టీ కాలనీ, పోస్టల్ కాలనీ అధ్యక్షులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

● నిర్మలా కాన్వెంట్ పక్కనున్న సెయింట్ పాల్ కథెడ్రల్‌లో కతోలిక పీఠాధిపతి బిషప్ తెలగతోటి రాజారావు జాతీయ జెండా ఆవిష్కరించారు. విచారణ కర్త బాసాని పాపి రెడ్డి, సహాయ గురువు ప్లీవరాజు, పి. జోజియ్య, తదితరులు పాల్గొన్నరు.

● పటమట పరిధిలోని పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులకు మిఠాయిలను



ఏపీఐఐసీ లిమిటెడ్ హెడ్ ఆఫీసులో జండా ఆవిష్కరణ లో బదిలీ అయిన కలెక్టర్ బాబు

అందజేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల జీవిత చరిత్రలను, బ్రిటీషు వారి పాలనలో దేశ ప్రజలు అనుభవించిన కష్టాలను, స్వాతంత్ర్య సాధన కోసం మహనీయులు పోరాడిన వైనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. గాయత్రినగర్‌లోని బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో చిన్నారులు పలు దేశభక్తి గీతాలను ఆలపించారు. పలు నాటికలను, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.



సెయింట్ పాల్ కథెడ్రల్ వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న బిషప్ తెలగతోటి రాజారావు



బీఆర్‌టీఎస్ రోడ్డులో జాతీయ పతకాలతో స్కేటింగ్ చేస్తున్న క్రీడాకారులు

● గురునానక్ కాలనీలోని సిటిజన్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ లక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. పోస్టల్ కాలనీలోని ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో మహనీయులకు నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. లక్ష్మణ్ జాతీయ జెండా ఎగురవేశారు.

బెంజ్‌సర్కిల్ : ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లారీ ఓనర్స్ డ్రైవింగ్



జెండా పట్టుకుని సందడి చేస్తున్న చిన్నారి

స్కూల్ వద్ద జరిగిన వేడుకల్లో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుంకర రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చెన్నుపాటి పజీరు, నాదెళ్ళ సుబ్బారావు, వీర వెంకయ్య, యలమంచిలి ధనకోటేశ్వరరావు, కొల్లి కృష్ణ ప్రసాద్, యెర్నేని రాజా, అడుసుమిల్లి సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

● **కృష్ణలంక :** కృష్ణలంకలో పలు నగరపాలక సంస్థ స్కూళ్లల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాత్రంత్ర్య వేడుకలు నిర్వహించారు. బర్మా సీతా రామయ్య నగర పాలక సంస్థ ఎలిమెంటరీ పాఠశాల లో, వీఎం రంగా ఎలిమెంటరీ, ప్రత్యేక బాలికోన్నత పాఠశాలలో, పొట్టి శ్రీరాములు నగర పాలక సంస్థ హైస్కూల్‌లో, కృష్ణలంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక కార్పొరేటర్ గొరిపర్తి నర్సింహారావు జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. వీఎం రంగా బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గ్రేసమ్మ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.రవికుమార్, వీఎం రంగా ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం సక్కుభాయి, టీడీపీ నాయకులు వేముపల్లి రంగారావు, వెన్నా శంకరరావు, వల్లూరు మధు, కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

● **ఆటోనగర్** ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నిషియన్ అసోసియేషన్ కార్యాలయంలో ఐలా మాజీ చైర్మన్ యడమ వీరయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏటీఏ అధ్యక్షురాలు రాజనాల వెంకటరమణ, ఉపాధ్యక్షుడు సాధిక్, వడ్లాని రాఘవరావు కోశాధికారి హుస్సేని బాబా తదితరులు పాల్గొన్నారు.

● ది ఆటో మొబైల్ ఇంజనీరింగ్ వర్క్‌షాప్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా సంఘం ఉపాధ్యక్షుడు బి. రామారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు తోట సాంబశివరావు, కార్యదర్శి వీరంకి శోభనాద్రి, కోశాధికారి నడకుదిటి బ్రహ్మేశ్వర వర్మ ఉపాధ్యక్షుడు ఉసా రమేష్, పంచకర్ల బ్రహ్మాజీ జాయింట్ సెక్రటరి ఎం.వి .శ్రీనివాస్‌లు బాపూజి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెయింటర్స్ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



ఐలా కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ దుర్గాప్రసాద్



ఏటీపీలో జెండా ఆవిష్కరిస్తున్న యడమ వీరయ్య



ఇంజనీరింగ్ వర్క్‌షాప్స్ అసోసియేషన్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న రామారావు



సిటిజన్స్ హైస్కూల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఐలా కార్యాలయంలో

ఐలా కార్యాలయంలో చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ పంచుమర్తి ప్రసాదరావు, కార్యదర్శి అన్నే. శివనాగేశ్వరరావు, కోశాధికారి బాయన బాబ్జి, పీఆర్వో శ్రీనివాసరావు కమిషనర్ విజయకుమారి, మాజీ సభ్యులు నాయబ్ రసూల్, ఎస్.వి.త్రినాథ్ తదితరులు పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



దేశభక్తి గీతాలను ఆలపిస్తున్న బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు



గుణదల దాసరి వెంకట గిరిధర కుమార్ అవంతి నగరపాలక సంస్థ పాఠశాలలో



13వ డివిజన్‌లో జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న కార్పొరేటర్ గాంధీ



వివేకానంద కాలనీలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న యువజన చైతన్య వేదిక నాయకులు



ప్రభుత్వ ఆస్పతి డాక్టర్ శేషయ్యకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రోగులకు ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు మొమెంటో ఇచ్చి సత్కరిస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ చక్రధర్

మెకానిక్ సంఘం ఆధ్వర్యంలో

ఆటోనగర్ మెకానిక్ సంఘం అధ్యక్షుడు కమ్మిలి సత్యన్నారాయణ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పింఆరు. సంఘం సీనియర్ సభ్యులు వేమూరి పార్థసారథి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘం కార్యదర్శి గల్లా సదశివరావు (రవి) , కోశాధికారి .శ్రీనివాసరావు, ఏటీఏ మాజీ అధ్యక్షుడు గొల్లపూడి నాగేశ్వరరావు, సభ్యులు పొలాసి.వెంకటనాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

కల్కి సేవకుల ర్యాలీ

బెంజ్‌సర్కిల్ : కల్కి సేవా సమితి దేశ సంపద- మన బాధ్యత అనే నినాదంతో మంగళవారం బెంజ్‌సర్కిల్‌లో ర్యాలీ నిర్వహించారు. 150 మంది సేవకులు మొక్కలు నాటడం, ప్రభుత్వ ఆస్తులైన కార్యాలయాలు, బస్సుల పట్ల బాధ్యతగా వుండాలని ప్లకార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సేవకులు ప్రతిజ్ఞ చేశారు.

మొగల్రాజపురం రావిచెట్టు సెంటర్‌లో మంగళవారం జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, డివిజన్ కార్పొరేటర్ జ్యోతి,



దేశం కోసం పాటు పడాలి

స్వాతంత్ర్య వేడుకల్లో గద్దె రామ్మోహన్

పటమట: ప్రతి ఒక్కరూ దేశం కోసం పాటు పడాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అశోక్‌నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం జెండా ఆవిష్కరించారు. తొలుత కనకదుర్గమ్మ గుడి పాలక మండలి చైర్మన్ యలమంచిలి గౌరంగ బాబు మెవ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.



దంత కళాశాలలో జెండాకు వందనం చేస్తున్న దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీమోహన్

అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లడుతూ స్వాతంత్ర్య సాధనలో ఎంతో మహనీయులు అమరులయ్యారన్నారు. ఈ సందర్భంగా వారందరినీ స్మరించుకోవాలని తెలిపారు. గౌరంగ బాబు మాట్లాడుతూ 1858కు పూర్వం ఉన్న పూర్వీకులు బ్రిటీషు పరిపాలనను వ్యతిరేకించి స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో తూమాటి ప్రేమ్‌నాద్, తాడి శకుంతల, ముప్పనేని ప్రసాద్, ఫజురుల్ రబ్, శాయిన సత్యనారాయణ, చలసాని రోజా, చల్లగుళ్ళ వనజ తదితరులు పాల్గొన్నారు.

● ప్రభుత్వాసుపత్రి : ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ జి.చక్రధర్ ప్రభుత్వాసుపత్రిలో జాతీయ జెండా ఎగురవేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.శేషయ్య (మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్) రోగులకు ఉత్తమ సేవలను అందిస్తున్నందుకు మెమోంటోను డాక్టర్ చక్రధర్, మత్తు విభాగాధిపతి డాక్టర్ భీమేశ్వర్ అందజేశారు.

● దంత వైద్య కళాశాలలో

దంతవైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీమోహన్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులతో పాటు వైద్య సిబ్బంది పాల్గొని జాతీయ జెండా వందనం చేశారు.

టీడీపీ ఆధ్వర్యంలో

పటమట : పటమటలోని పలు డివిజన్లలో టీడీపీ నేతలు స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. 13వ డివిజన్‌లోని బాబూ జగ్జీవన్‌రాం పాఠశాలలో, పేటింగల్ పేటలోని ఎమ్మార్పీఎస్ సంఘం ఆధ్వర్యంలో, బెంజిసర్కిల్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ జాతీయ జెండా ఆవిష్కరించారు. జంతిక నారాయణ, బండి కిశోర్, ఆనందరావు, మల్లెల రమేష్, అమోస్ ఏసురత్నం, నాగేంద్రమ్మ, మెరకనపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న దుర్గ గుడి చైర్మన్ యలమంచిలి గౌరంగ బాబు, పక్కన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

9,11 డివిజన్లలో

పటమట హైస్కూల్ రోడ్డులో తొమ్మిదో డివిజన్ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో కార్యదర్శి సంజయ్ దత్ జెండా ఆవిష్కరించారు. డివిజన్ అధ్యక్షుడు కోనేరు రాజేష్, సభ్యులు బంగార్రాజు నూకరాజు, దాసరి రాఘవేంద్ర, చిలుకూరి రామకృష్ణ, గరిమెళ్ళ వెంకట రామయ్య, సూరపనేని పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

● 11వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గద్దె ప్రసాద్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

● భారతీనగర్ : రెండో డివిజన్‌లోని కరెన్సీనగర్ కాలనీలో కమ్యూనిటీహాల్‌లో, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీలో గ్రంథాలయంలో, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీలో కెనరా బ్యాంక్ సర్కిల్ ఆఫీస్‌లో, శ్రీ రామచంద్రనగర్‌కాలనీ, ఏపీ ఐఐసీ కాలనీలోని వీఎంసి స్కూల్, గుణదలలోని ఈఎస్ఐ రోడ్డులోని వీఎంసి స్కూల్‌లో, వెటర్నరీ కాలనీలో 71వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.

● కరెన్సీనగర్‌లోని కమ్యూనిటీ హాలులో కార్పొరేటర్ దేవినేని అపర్ణ జెండా ఆవిష్కరించారు. చలపతి రావు, బాయిన బాబ్జి, నాంచారయ్య, రత్నరావు, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



కరెన్సీనగర్ కమ్యూనిటీహాల్‌లో ఎగురవేస్తున్న కార్పొరేటర్ దేవినేని అపర్ణ

● శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ 2వ రోడ్డులో గ్రంథాలయం వద్ద సీనియర్ సిటిజన్ రాజ్యలక్ష్మి జెండా ఆవిష్కరించారు. కొడాలి వెంకటరత్నం, జి.నాగేశ్వర రావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. కెనరా బ్యాంక్ సర్కిల్ ఆఫీస్‌లో జీఎమ్ పి.సుశీల జెండా ఆవిష్కరించారు. బ్యాంక్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● శ్రీరామచంద్రనగర్ కాలనీలో సీనియర్ సిటిజన్ పిన్నమనేని రంగరావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

కృష్ణ తత్వం సమాజానికి అవసరం

యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు రామకృష్ణ

మొగల్రాజపురం: కృష్ణ తత్వం నేటి సమాజానికి చాలా అవసరమని యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు పట్టెబోయిన శివ రామకృష్ణ యాదవ్ అన్నారు. మొగల్రాజపురం రావిచెట్టు సెంటర్‌లో మంగళవారం మొగల్రాజపురం యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల్లో ఆయన మాట్లాడుతూ మహాభారతం, భగవద్గీత గ్రంథాలలో శ్రీకృష్ణుడు ఆచరించినది, చెప్పినది నేటి జీవన విధానికి అన్వయించుకుంటే మనుష్య లంతా సుఖసంతోషాలతో ఉంటారని, చెడును ఎలా తరమి కొట్టాలో శ్రీకృష్ణుడు అవతారంలో చెప్పా డన్నారు. అనంతరం స్వామి వారికి 10 కిలోల లడ్డూను సమర్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. డీపీ యాదవ్, వెంకటేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



లడ్డూని దేవుడికి సమర్పిస్తున్న రాష్ట్ర యాదవ సంఘ నాయకులు పట్టెబోయిన శివరామకృష్ణ యాదవ్ తదితరులు

పటమటలో

పటమట : పటమట యాదవ యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. దానయ్య వీధిలో నివాసం ఉండే చుక్కల సత్య, నాగ కల్పన దంపతుల ఇంటి నుంచి స్వామి వారిని ఊరేగింపుగా పందిట్లోకి తీసుకొచ్చారు. అక్కడ స్వామి వారికి పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, చక్రవర్తి, గంపా వెంకట్రావు, గంపా కృష్ణా, చెన్ను శివ, అంగిరేకుల రాంబాబు, పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు



పటమట యాదవుల బజారులో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు

22 నుంచి నవరత్నాల శిక్షణ

పటమట : ఈ నెల 22వ తేదీ నుండి నియోజకవర్గంలోని మూడు వేల మందికి నవరత్నాల శిక్షణ ప్రారంభమవుతున్నట్లు తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి బొప్పన భవకుమార్ తెలిపారు. స్థానిక ఒక హోటల్‌లో వైసీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయ కమిటీ మంగళవారం సమావేశం జరిగింది. తొలుత "అన్న వస్తున్నాడు నవరత్నాలు తెస్తున్నాడు" అనే శీర్షికన ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ నెల 22 నుంచి నవరత్నాల శిక్షణ తదుపరి 60 వేల మందిని సభ్యులుగా సభ్యులుగా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. మూడవ దశలో భాగంగా విజయ శంఖారావం నిర్వహి ంచనున్నట్లు తెలిపారు.

క్రీడల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలి

శాప్ ఎండీ ఎన్.బంగార్రాజు

లబ్బీపేట : క్రీడల్లో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపాలని, క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని శాప్ ఎండీ ఎన్.బంగార్రాజు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకా విష్కరణ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ముఖ్యమంత్రి, క్రీడల మంత్రి ఆదేశాలతో ఈ సంవత్సరం నుంచి పలు అభివృద్ధి పథకాలు అమలు చేయడానికి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. శాప్ ఓఎస్‌డీ పి.రామకృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ అధికారి వి.సుబ్బారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

● సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో సెక్రటరి టు చీఫ్ కమిషనర్ స్టేట్ ట్యాక్స్ సి.నాగరాణి జెండా ఎగురవేశారు. సిద్ధార్థ అకాడమి అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి లలిత ప్రసాద్, ఎన్. శశికళ, ప్రిన్సిపాల్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బెజవాడ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

బెజవాడ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఆర్‌టీఎస్ రోడ్డులో స్కేటింగ్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అసోసియేషన్ జనరల్ సెక్రటరి బచ్చు మురళీకృష్ణ ప్రారంభించారు. చిన్నారులు భారతదేశ పతాకాన్ని చేతిలో పట్టుకుని స్కేటింగ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బచ్చు మాధవి కృష్ణ, చంటి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

● భారతీనగర్ ఏపీ ఐఐసీ కాలనీలోని వీఎమ్‌సీ స్కూల్‌లో విద్యా కమిటీ చైర్మన్ డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ జెండా ఆవిష్కరించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

● గుణదల ఈఎస్ఐ రోడ్డులో వీఎమ్‌సీ స్కూల్‌లోని హెచ్‌ఎమ్ సిహెచ్.ప్రశాంతి జెండా ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

